


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

మంగళవారం 06 జనవరి 2026

వైఎస్ఆర్ కడప మరియు అన్నమయ్యజిల్లా

పేజీలు - 08


## విద్యుత్ చార్జీలు తగ్గించడం
# చారిత్రాత్మక నిర్ణయం

- రూ.4,498 కోట్లు ట్రూఅప్ ఛార్జీలు కూటమి ప్రభుత్వం భరిస్తుంది
- సోలార్ పవర్ ను ప్రొత్సాహించేందుకు కూటమి చర్యలు
- జగన్ రూ. 3వేల కోట్ల విద్యుత్ భారం ప్రజలపై మోపారు
- కమీషన్లకు కోసం విద్యుత్ కొనుగోలు చేసి జేబులు నింపుకున్నారు
- అక్కా రైతులను మోసం చేసిన జగన్ రెడ్డి
- టిడిపి రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** దేశంలో తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యుత్ చార్జీలు తగ్గించి రాష్ట్ర ప్రజలకు మేలు చేశారని రాజంపేట పార్లమెంటు టిడిపి అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు పేర్కొన్నారు. సోమవారం నాడు గాలివీడు మార్గంలోని టిడిపి కార్యాలయంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సుపరిపాలన అందిస్తూ ప్రజల మన్ననలను పొందుతుందన్నారు. ఆర్థికంగా రాష్ట్రం ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ప్రజల సంక్షమాన్ని దృష్టిలో ఉంచుకుని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి అమలు చేస్తూ, ఇంకా ఇవ్వని హామీలను కూడా అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. ఇకపోతే 2019లో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారం నుంచి దిగిపోయే నాటికి మిగులు విద్యుత్ ఉందన్నారు. గత 5 ఏళ్ల జగన్ పాలనలో ప్రజలు అనేక కష్టాలు పడ్డారని గుర్తు చేశారు. జగన్ పాలనలో విద్యుత్ రంగాన్ని అప్పుల పాలు చేశారన్నారు. జగన్ మోహన్ రెడ్డి సిఎంగా ప్రమాణ స్వీకారం నాడు విద్యుత్ ఛార్జీలను పూర్తిగా తగ్గిస్తానని హామీ ఇచ్చారని, తన పాలనలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి దాదాపు రూ.3 వేల కోట్లు భారాన్ని ప్రజలపై మోపాడన్నారు. అంతే కాకుండా విద్యుత్ కోతలతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యారని గుర్తు చేశారు. ఫలితంగా రూ.1.29 కోట్లు రాష్ట్ర ప్రజలపై పడిందన్నారు. అనంతరం 2024లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం నిర్వీర్యం అయిన విద్యుత్ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు చర్యలు చేపట్టిందన్నరు. ఎన్నికల సమయంలో నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచేది లేదని హామీ ఇచ్చారని, హామీ మేరకు రూ.4,498 కోట్ల ట్రూ ఆఫ్ చార్జీలు కూటమి ప్రభుత్వం భరిస్తుందని చా రిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారన్నారు. 1999లో ఏపీఈఆర్సీ ఏర్పాటైన నాటి నుంచి తొలిసారి ట్రూ డౌన్ ఛార్జీలు నమోదు కావడం ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపడుతున్న విద్యుత్ సంస్కరణలే ముఖ్య కారణం అన్నారు. అంతే కాకుండా ట్రూ డౌన్ అమలు ద్వారా విద్యుత్ ఛార్జీల్లో యూనిట్‌కు 13 పైసలు కూటమి ప్రభుత్వం తగ్గించిందన్నారు. ఇకపోతే జగన్ రెడ్డి పాలనలో ..మిగతా 2పేజీలో

## ఎవరి ఆస్తికి వారే ..
# యజమాని

- రాజముద్రతోనే పట్టాదారు పాస్ పుస్తకాలు
- రైతు సంక్షమమే ప్రభుత్వ ధ్యేయం
- తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు



**వీరబల్లె, మేజర్‌న్యూస్:** రైతులకు భూ హక్కుల విషయంలో ఎదురవుతున్న సమస్యలను తొలగిస్తూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నూతన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తుందని, ఇకపై ఎవరి ఆస్తికి వారే యజమాని అని, ప్రజల ఆస్తుల పత్రాల పై ఎవరి బొమ్మ ఉండదని, రాజముద్రే ఆమోద ముద్ర అని రాజంపేట టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. సోమవారం నాడు వీరబల్లె మండలం,ఓదివీడు గ్రామ సచివాలయం నందు మండల తాహసిల్దార్ తో కలిసి మరియు పార్టీ ముఖ్య నాయకులతో నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని చమర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం హయాంలో రీ - సర్వే పేరుతో జరిగిన గందరగోళానికి స్వస్తి పలుకుతూ,రైతులకు భరోసా నిచ్చేలా ఈకార్యక్రమం ..మిగతా 2పేజీలో

## ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక
# దృష్టి పెట్టండి



**కడప క్రైమ్ మేజర్ న్యూస్:** కడప జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ పాల్గొని, జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి వివిధ సమస్యలపై ఫిర్యాదులు స్వీకరించారు. ఫిర్యాదు దారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలు సుకున్నారు. ఈ కార్యక్రమానికి మొత్తం 81 ఫిర్యాదులు వచ్చాయి. ఈ సందర్భంగా ఎస్పీ ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి, వాటిని పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యక్షంగా ఫోన్‌లో మాట్లాడారు. చట్టపరమైన పరిమితులలో నిర్ణీత గడువులోపు త్వరితగతిన వాటిని పరిష్కరించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ. ప్రకాష్ బాబు, మహిళా పి.ఎస్ డి.ఎస్.పి బాలస్వామి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి ఆత్మహత్య



**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని చిన్న రంగాపురం గ్రామానికి చెందిన రఘు 43 అనే వ్యక్తి సోమవారం ఉదయం ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఫ్యానుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. రఘుకు భార్య దేవి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. రఘు గత కొన్ని సంవత్సరాలుగా బేల్దారి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఖర్చులు అధిక కావడంతో అప్పులు చేశాడు. అప్పులు బాధ ఎక్కువై ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు బంధువులు తెలిపారు. ఇంటి పెద్దదిక్కు కోల్పోవడంతో భార్యాపిల్లలు బోరుణ వినిపిస్తున్నారు

## భూ సమస్యల పరిష్కారానికే
# రెవిన్యూ క్లినిక్‌లు

**శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్**



**మైదుకూరు మేజర్‌న్యూస్:** భూ సమస్యల పరిష్కారానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రెవిన్యూ క్లినిక్ కార్యక్రమానికి మైదుకూరు రెవిన్యూ ఆఫీస్ నందు ముఖ్య ..మిగతా 2పేజీలో

సూర్య www.suryaa.com
KADAPA కడప జిల్లా ANNAMAIAH అన్నమయ్య జిల్లా
మంగళవారం 06 జనవరి 2026

# విద్యుత్ చార్జీలు తగ్గించడం చారిత్రాత్మక నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

రూ.5.19లకు విద్యుత్ కొనుగోలు చేశారని కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రూ.4.70లకు కొనుగోలు చేస్తుందన్నారు. రోజు రోజుకు మారుతున్న కాలానికి అనుగుణంగా కూటమి ప్రభుత్వం తక్కువ ధరకే విద్యుత్ను కొనుగోలు చేస్తుందన్నారు. జగన్ రెడ్డి పాలనలో అక్వా రైతులకు యూనిట్ రూ.3.50 వసూళ్లు చేస్తే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత యూనిట్ రూ.1.50లకు తగ్గిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారన్నారు. అంతే కాకుండా రాష్ట్రంలో రెన్యూవబుల్ ఎనర్జీకి అధిక ప్రాధాన్యతనిస్తూ సోలార్, పవన విద్యుత్ ఏర్పాటే లక్ష్యంగా ముందుకు సాగుతున్నార న్నారు. సోలార్ పవర్ ను ప్రోత్సాహించేం దుకు ఎస్సీ, ఎస్టీలకు ఉచిత సోలార్ రూఫ్ టాప్లు, బీసీ వర్గాలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీకి ఇంకో రూ. 20 వేలు అధిక సబ్సిడీతో కూటమి ప్రభుత్వం ఇస్తుందన్నారు. 18 నెలల్లో కూటమి ప్రభుత్వం రైతులకు, ప్రజలకు, పరిశ్రమలకు నాణ్యమైన విద్యుత్ ను సరఫరా చేస్తుంటే వైసిపి నాయకులు గత ప్రభుత్వంలో చేసిన తప్పులను కప్పి పుచ్చుకుంటూ కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రజలు ప్రతి ఒక్కటి గమనిస్తున్నారని గుర్తు చేశారు. 2019లో రాష్ట్ర ప్రజలు అధికారాన్ని కట్ట పెట్టినా అది నిరూపించుకోలేక 2024 ఎన్నికల్లో ప్రజలు చిత్తు చిత్తుగా ఓడిచించార న్నారు. అంతే కాకుండా ప్రతిపక్ష హెరీదా లేక ఫెయిల్యూర్ అయ్యారని తెలిపారు. అంతే కాకుండా కూటమి ప్రభుత్వంపై వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రజల అవసరాల అనుగునంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.

# ఎవరి ఆస్తికి వారే యజమాని

(మొదటి పేజీ తరువాయి)



సాగుతుందని ఆయన తెలియజేశారు. అంతేకాకుండా ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న నూతన పాస్ పుస్తకాలను అధునాతన సాంకేతి కతతో రూపొందించామన్నారు. ఇందులో భూమి విస్తీర్ణంతోపాటు, భూమికి సం బంధించిన మ్యాప్,భద్రత కోసం క్యూ-ఆర్ కోడ్ వంటి ప్రత్యేకతలు ఉన్నాయని ఆయన తెలియజేశారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో జగన్ రెడ్డి పిచ్చి పరాకాష్టకు చేరి జగన్ ఫోటోలతో కూడిన పాస్ పుస్తకాలు పంపిణీ చేసి రైతులను మోసం చేశారని ఆయన విమర్శించారు. అదేవిధంగా భూ సమస్యలు పరిష్కారమై,పక్కాగా ఉన్న పాస్ పుస్తకాలు చేతికి అందడం పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని,రైతుకు భూమిపై పూర్తి హక్కు కల్పించడమే కాకుండా,ఏటువంటి వివాదాలకు తావు లేకుండా,పారదర్శకమైన రికార్డులను అందించడమే రాజముద్రతో కూడిన నూతన పాస్ పుస్తకాల లక్ష్యమని చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు.అనంతరం రైతులను ఆర్థిక ఇబ్బందుల నుంచి కాపాడటమే,లక్ష్యంగా నేరుగా గ్రామస్థాయిలోనే నూతన పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తాహసిల్దార్ ,మండల ఎంపీడీవో,మండల స్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి పాలనలో అన్ని వర్గాల ప్రజలు సుభిక్ష

## ఎమ్మెల్యే సుజనా చౌదరితో కలయిక



**వేంపల్లె మేజర్న్యూస్:** రాష్ట్రంలోని టిడిపి కూటమి పాలనలో అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉన్నారని టిడిపి నాయకులు వేణుగోపాల్ రెడ్డి, గంగాధర్ రెడ్డి లు వెల్లడించారు. సోమవారం విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే సుజనా చౌదరితో మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. అలాగే పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. సూపర్ సిక్స్ హామీల అమలుతో పేద ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని ఆయన దృష్టికి తీస్కుళ్లారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షమ, అభివృద్ధిపై ప్రజల్లోకి విస్తృతమైన అవగాహన కల్పించాలని, పార్టీ అధిష్టానం ఎల్లవేళలా అండగా ఉంటుందని సుజనా చౌదరి భరోసానిచ్చారు.

# రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ

లింగాల మేజర్ న్యూస్:- లింగాల మండలంలోని సోమవారం రామనూతల పల్లె గ్రామంలో రైతులకు ప్రభుత్వ రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అమర్నాథ్ యాదవ్, లింగాల మండల కన్వీనర్ దేవిరెడ్డి సంజీవరెడ్డి, మండల నాయకులు సార్ రెడ్డి గంగాధర్ రెడ్డి పాల్గొని రైతులకు పాస్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో రైతులకు ఇచ్చిన పట్టాదారు పాస్ పుస్తకాలపై రాజకీయ నాయకుల ఫోటోలు ముద్రించడం ద్వారా రైతుల ఆత్మగౌరవాన్ని కించపరిచారని విమర్శించారు. అంతేకాకుండా ప్రజా ధనాన్ని వృథ చేయడమే కాకుండా, రైతుల ఆస్తి పత్రాలపై రాజకీయ ముద్ర వేయడం శోచనీయమని అన్నారు. రైతుల నుంచి వచ్చిన తీవ్ర వ్యతిరేకతను దృష్టిలో ఉంచుకుని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం రాజకీయ ఫోటోలను తొలగించి, ప్రభుత్వ అధికారిక చిహ్నమైన రాజముద్రతో పారదర్శకంగా పట్టాదారు పాస్ పుస్తకాలను రూపొందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇది కేవలం ఒక పాస్ పుస్తకం మాత్రమే కాదు, రైతులకు తమ భూమిపై ఉన్న తిరుగులేని



హక్కుకు నిదర్శనమని, భూములపై ప్రభుత్వ భరోసాకు ఇది ప్రతీకగా నిలుస్తుందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కూటమి నాయకులు ముని యాదవ్, ఈశ్వర్ రెడ్డి, బాల్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, శివ కర్జున ఆ గ్రామ రైతులు పాల్గొన్నారు తమ భూములకు సంబంధించిన పత్రాలపై ప్రభుత్వ రాజముద్ర ఉండటంపై రైతులు హర్షం వ్యక్తం చేశారు.

# పేదలకు అన్నదానం, బ్రెడ్డు పంపిణీ

## టిడిపి మైనార్టీ కన్వీనర్ తెలంగాణ వలి



**వేంపల్లె మేజర్న్యూస్:** తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతారెడ్డి దంపతుల పెళ్లి రోజు సందర్భంగా పేదలకు అన్నదానం, రోగులకు బ్రెడ్ లు, పండ్లు పంపిణీ చేసినట్లు ఆ పార్టీ వేంపల్లె మండల మైనార్టీ విభాగం కన్వీనర్ తెలంగాణ వలి, షేక్.రజీయా దంపతులు అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మంచి మనస్సు నేతగా, అభివృద్ధి, సంక్షమమే దిశగా అడుగులు వేసే తమ నాయకుడు బిటెక్ రవి పెళ్లి రోజు సందర్భంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా సంతోషాన్ని కలిగించిందన్నారు. ఎల్లవేళలా ప్రజా సమస్యలపై దృష్టి సారించి, వీటి పరిష్కారానికి ఎనలేని కృషి చేస్తున్న బిటెక్ రవి, జడ్పీటీసీ సభ్యులు లతారెడ్డి లకు తెలంగాణ వలి, షేక్.రజీయా దంపతులు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# వైసీపీ సీనియర్ నాయకులు పెద్ద హుస్సేన్ రెడ్డి మృతి

## నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి



దువ్వూరు, మేజర్న్యూస్ : దువ్వూరు మండలం, పెద్ద సింగనపల్లె గ్రామం వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు జొన్నవరం పెద్ద హుస్సేన్ రెడ్డి(89) అనారోగ్య కారణాల రిత్యా ఆదివారం మరణించారు .విషయం తెలుసుకున్న మైదుకూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర వైఎస్ఆర్సిపి క్రమశిక్షణ కమిటీ చైర్మన్ శెట్టిపల్లె రఘురామిరెడ్డి సోమవారం మండల పరిధిలోని పెద్ద సింగనపల్లె గ్రామంలో హుస్సేన్ రెడ్డి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.అయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచి, ధైర్యంగా ఉండాలని అండగా ఉంటామని వారికి భరోసా ఇచ్చారు. హుస్సేన్ రెడ్డికి నివాళులర్పించిన వారిలో దువ్వూరు మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ మండల కన్వీనర్, ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి, మాజీ జడ్పిటిసి గోపిరెడ్డి బాబు, చల్లబషాయపల్లె మాజీ సర్పంచ్ సంఘన లక్ష్మ నారాయణ రెడ్డి, మదిరేపల్లె మాజీ సర్పంచ్ నారుపల్లె లక్ష్మరెడ్డి, అఖిల భారత రెడ్డి సంఘము రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి, వైసిపి నాయకులు గోపిరెడ్డి ఓబుళరెడ్డి, కోటా రామమునిరెడ్డి, ఖాజాల్ రెడ్డి, దస్తగిరి రెడ్డి, జొన్నవరం సుబ్బారెడ్డి తదితరులు నివాళులు అర్పించారు

# ఖాజీపేటలో స్వచ్ఛ సంక్రాంతి గ్రామసభ




**ఖాజీపేట మేజర్న్యూస్ :** ఖాజీపేట మండల పరిధిలోని ఖాజీపేట గ్రామ పంచాయతీ నందు సోమవారం వికసిత్ భారత్ గ్రామ్ జీ మరియు స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమాల్లో భాగంగా గ్రామసభను నిర్వహించారు. ఈ గ్రామ సభకు ముఖ్య అతిథులుగా డీపీఓ రాజ్యలక్ష్మి, డీడీఓ మైథిలి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు గ్రామాల అభివృద్ధిలో స్వచ్ఛత కీలకమైన అంశమని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ తమ ఇళ్లను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఎంపీడీవో దివిజాసంపతి మాట్లాడుతూ, నూతనంగా అమలులోకి వచ్చిన వికసిత్ భారత్ గ్రామ్ జీ ఉపాధి పథకం వివరాలను గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఈ పథకం ద్వారా ఉపాధి హామీ పథకంలో పని దినాలను 100 రోజుల నుంచి 125 రోజుల వరకు పెంచినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఖాజీపేట సర్పంచ్ రాణెమ్మ, ఉప మండల అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, ఏపీవో చంద్రశేఖర్, ఏపీఎం శైలజ, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికే రెవిన్యూ క్లినిక్‌లు

(మొదటి పేజీ తరువాయి)



అతిథిగా హాజరై ప్రజల నుండి వినతి పత్రాలు స్వీకరించిన శాసన సభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్. ఈ సందర్భంగా ప్రజల నుండి అనేక రకాల భూ సమస్యల వినతి పత్రాలు రాగ, ప్రతి వినతి పత్రాన్ని బద్వేల్ రెవిన్యూ డివిజన్ అధికారి చంద్ర మోహన్ తో కలిసి క్షున్నంగా పరిశీలించి, వెంటనే ఎమ్మార్వో ని పరిష్కరించవలసినదిగా ఆదేశించారు. వీలయినంత వరకు ప్రజలను పదే పదే ఆఫీస్ ల చుట్టూ తిప్పుకోకుండా , పరిష్కరించదగిన సమస్యలను త్వరగతిన పూర్తి చేయాలని మండల రెవిన్యూ ఆఫీసర్ రాజసింహ నరేంద్ర ను ఆదేశించారు.దఈ కార్యక్రమానికి మండల రెవిన్యూ ఆఫీస్ సిబ్బంది, విలేజ్ రెవిన్యూ అధికారులు, సర్వేయర్‌లు మరియు మిగితా సిబ్బంది హాజరయ్యారు.

## ఒరిజినల్ విద్యార్హత సర్టిఫైట్లు పోయినవి

**వల్లూరు మండల పరిధిలోని వల్లూరు గ్రామ నివాసి, వల్లూరు నుంచి కడపకు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా టి చందన్ కుమార్ వి బీటెక్ ఒరిజినల్ మార్క్ లిస్టు ఎక్కడో పడిపోవడం జరిగింది, చుట్టుపక్కల కనిపించలేదు, ఎవరికైనా దొరికి ఉంటే ఈ క్రింది నెంబర్లకు ఫోన్ చేసి ఇవ్వగలరు 9618656134..**

సూర్య www.suryaa.com
KADAPA కడప జిల్లా
మంగళవారం 06 జనవరి 2026

## ప్రజల సమస్యల పరిష్కారమే పోలీసుల ప్రథమ కర్తవ్యం

### జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ స్పష్టం



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : ప్రజల సమస్యల పట్ల పోలీసులు ఎల్లప్పుడూ జవాబుదారీతనంతో మెలిగి,బాధితులకు సత్వర న్యాయం అందించడమే లక్ష్యంగా పనిచేయాలని అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ స్పష్టం చేశారు. సోమవారం మదనపల్లి డిఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ ఎస్) కార్యక్రమంలో ఎస్పీ పాల్గొని జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదుదారులతో ముఖాముఖి మాట్లాడారు.భూ వివాదాలు,కుటుంబ కలహాలు,సైబర్ నేరాలు మరియు వేధింపులపై వచ్చిన అర్జీలను ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు.బాధితుల సమస్యలను విన్న వెంటనే,సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి,క్షేత్రస్థాయిలో వాస్తవాలను విచారించి తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అర్జీదారులకు న్యాయం జరిగినట్లు నిర్ధారించుకోవడమే కాకుండా,తీసుకున్న చర్యలపై సమగ్ర నివేదికను ప్రధాన కార్యాలయానికి పంపాలని అధికారులకు సూచించారు.అక్రమ వడ్డీ వ్యాపారాలు,ఆన్‌లైన్ మోసాలు మరియు మహిళలపై జరుగుతున్న వేధింపుల పట్ల కఠినంగా వ్యవహరించాలని ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు.

## రక్తదానానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలి

### - పోస్టర్లు ఆవిష్కరించిన సినీ నటుడు షఫీ



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : 13 ఏళ్ల నుండి రక్తదానం ఉద్యమంలో ఎన్నో రక్తదాన శిబిరాలు,వేలాది మందిని రక్తదాతలుగా తీర్చిదిద్దిన హెల్పింగ్ మైండ్స్ సేవలను విలక్షణ సినీ నటుడు షఫీ ప్రశంసించారు.హైదరాబాద్ హయత్ నగర్ లో సినీ యాక్టర్ షఫీని హెల్పింగ్ మైండ్స్ బృందం మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువ కప్పి ఆత్మీయ సన్మానం చేసింది.సినీ యాక్టర్ షఫీ చేతుల మీదుగా రక్తదాన పోస్టర్ ఆవిష్కరణ చేసి 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలు అవ్వడంతో పాటు ఆరోగ్యవంతులుగా ఉంటారని ఆయన పేర్కొన్నారు.భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి తన వంతు ప్రోత్సహం ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్,సభ్యులు అర్షియా,అక్బర్,సలీం,పవన్ తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరులో ప్రపంచ తెలుగు మహాసభల కవి సమ్మేళనం

### - మదనపల్లె నుండి హాజరైన నైనారి మునిగోపాలకృష్ణ

### - జ్ఞాపిక ప్రశంసాపత్రంతో ఘనసన్మానం



మదనపల్లె,మేజర్‌న్యూస్ : గుంటూరు నగరంలో సోమవారం జరిగిన ప్రపంచ తెలుగు మహాసభ కవి సమ్మేళనం ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో గజల్ శ్రీనివాసులు నిర్వహణలో ఘనంగా జరిగిందని సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,అన్నమయ్య జిల్లా రచయితల సంఘం గౌరవాధ్యక్షులు డాక్టర్ ఎన్.మునిగోపాలకృష్ణ పేర్కొన్నారు.ఇందులో ప్రపంచ దేశాల నుండి వచ్చిన తెలుగు కవులు ప్రపంచ తెలుగు కవి సమ్మేళనంలో పాల్గొన్నారన్నారు.అన్నమయ్య జిల్లా రచయితల సంఘం గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ నైనారి మునిగోపాలకృష్ణ మదనవల్లి నుండి వెళ్లి ప్రపంచ తెలుగు మహాసభల కవి సమ్మేళనంలో పాల్గొని కవిత్వం చదివి వినిపించారు.మదనపల్లె నుండి అన్నమయ్య జిల్లా,గొంతుకగా వినిపించడం జరిగింది.డాక్టర్ నైనారి మునిగోపాలకృష్ణ తెలుగు మాటల సౌందర్యం,తెలుగు గొంతు చేసే ప్రతి శబ్దం అనే కవితను రచించి చదివి వినిపించారు. ఆయనకు శాలువా,జ్ఞాపిక,పూలమాల,ప్రశంసా పత్రం అందజేసి సన్మానించారు.

## హిందువులంతా ఏకతాటిపై నడవాల్సిన సమయం ఆసన్నమైంది

### బ్రహ్మంగారిమఠం శ్రీశ్రీశ్రీ వీరజానంద స్వామి పిలుపు - మదనపల్లెలో అత్యంత వైభవంగా హిందూ సమ్మేళనం




**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లి పట్టణం,అమ్మచెరువు మిట్ట మరియు ఆర్యవైశ్య కళ్యాణమండపం నందు ఆదివారం హిందూ సమ్మేళనంలో అత్యంత వైభవంగా నిర్వహించారు.వ్యవహరించిన ప్రధానవక్తలుగా వెంకటశేషశర్మ,కోటేశ్వర రావు విశ్వహిందూ పరిషత్ ప్రాంత కార్యదర్శి మాట్లాడుతూ హిందువులు కులాలుగా విడిపోవడం వల్ల బలహీనమయ్యారన్నారు.కు లాలను మరిచి హిందువులందరూ సంఘటితం అవ్వాల్సిన అవసరం నేడు ఎంతో ఉందన్నారు.హిందువులకు ఉన్న ఏకైక దేశం భారతదేశం.మతం ఆధారంగా విడిపోయిన భారతదేశాన్ని అఖండంగా తిరిగి నిర్మించుకునేందుకు హిందువుల ఐక్యత నేడు అత్యవసరమన్నారు.అనంతరం ముఖ్య అతిథులుగా హాజరైన శ్రీశ్రీశ్రీ వీరజానంద స్వామి బ్రహ్మంగారిమఠం,అచలాశ్రమం,కావలి పూజ శ్రీశ్రీశ్రీ చిదానంద స్వామీజీ గీతాశ్రమం కలిచెర్లలు మాట్లాడుతూ భారతదేశ ఆత్మ మన హిందూ కుటుంబ వ్యవస్థ.ప్రపంచానికి ఆదర్శం భారతీయ కుటుంబ వ్యవస్థ.చిన్నప్పటినుండే విలువలతో కూడిన సంస్కృతి సాంప్రదాయాలు సంస్కారాలు ధర్మం గురించి మన పిల్లలకు నేర్పాలన్నారు.అప్పుడే మనదైన హిందూ దేశాన్ని భవిష్యత్ తరానికి అందించిన వారు అవుతామన్నారు.ఈ కార్యక్రమంలో కుటుంబాలతో కలిసి పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమానికి మదనపల్లి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పూనగంటి ఓం ప్రకాష్,స్వాతి చక్రపాణి ధాత్రి ఫౌండేషన్,వెంకయ్య గోవర్ధనగిరి మందిర ప్రధాన కార్యదర్శి,రెడ్డప్ప ఆర్ఎస్ఎస్ విభాగ్ సహ కార్యవాహ,రమణమూర్తి ప్రముఖ న్యాయవాది,రెడ్డప్పరావు,దివాకర్,డాక్టర్ నవీన్ వాణి,హిందూ సమ్మేళన కమిటీ సభ్యులు మదన్ మోహన్ సాగర్, చంద్రశేఖర్, వేణు, సత్తి, మంజు,రమేష్ వినాయక ఎలక్ట్రికల్స్, వేకాంత్, శంకర, రమేష్, జగదీష్, గాంధీ,రెడ్డి, వెంకటేష్, రఘుపతి, ప్రభాకర తదితరులు పాల్గొన్నారు.

## లోకాయుక్త తీర్పుపై జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవం

### తన ప్రతిష్టను దిగజార్చేందుకు అసత్య ఆరోపణలు - టిడిపి మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ ఆగ్రహం

మదనపల్లె,మేజర్‌న్యూస్ : తనపై లోకాయుక్త ఎలాంటి ప్రతికూల తీర్పు ఇవ్వలేదని,కొందరు కావాలనే తన రాజకీయ ప్రతిష్టను దెబ్బతీయడానికి తప్పుడు ప్రచారం చేస్తున్నారని దొమ్మలపాటి రమేష్ స్పష్టం చేశారు.సోమవారం అన్నమయ్య సర్కిల్ వద్ద గల తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక మాజీ సైనికుడి వద్ద ఈ భూమిని కొనుగోలు చేశామని,అయితే అప్పటి రిజిస్ట్రార్ సదరు భూమిని రిజిస్టర్ చేయకపోగా తాము హైకోర్టులో రిట్ వేయడం జరిగిందన్నారు.దీనిపై హైకోర్టు ఆ భూమిని రిజిస్టర్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించగా ప్రభుత్వం నిర్దేశించిన స్టాంప్ డ్యూటీ చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకున్నామని



అందుకు సంబంధించిన ఆధారాలను ఆయన మీడియా మీడియా ముందు ప్రవేశపెట్టారు.అయితే తనని ఇబ్బంది పెట్టేందుకు ఓ వ్యక్తి ప్రయత్నిస్తున్నారని,గతంలో ఈ భూమి విషయమై కొంత నగదు డిమాండ్ చేశాడని,అయితే తాను దానికి అంగీకరించకపోవడంతో,హైకోర్టు ఆదేశాలతో న్యాయబద్ధంగా కొనుగోలు చేయడం జరిగిందని వెల్లడించానన్నారు.దీంతో ఆ వ్యక్తి లోకాయుక్తలో తప్పుడు ఆర్డర్ ను సృష్టించి తనపై బురద చల్లడానికి ప్రయత్నిస్తున్నాడని ఆరోపించాడు.1985 రికార్డులు ప్రకారమే తాను ఈ భూమిని కొనుగోలు చేశానని,2021లో అధికారులు దానిని ఎలా మార్చగలరని ప్రశ్నించారు.ఈ కేసు ఇప్పటికే హైకోర్టులో ఉందని,తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా లోకాయుక్త నుంచి తప్పుడు ఆర్డర్లు సృష్టించడం అవివేకమని ఆయన ఎద్దేవా చేశారు.వారు తప్పుడు పత్రాలు సృష్టించి తనపై లేనిపోని విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు.తాము నిజాయితీగా ఈ భూమిని కొనుగోలు చేశామని,అందుకు హైకోర్టు అనుమతి సైతం తీసుకోవడం జరిగిందని,ఇందులో ఎవరికి భయపడాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.ఇప్పటికైనా తనపై తప్పుడు ఆరోపణలు మానుకోవాలని,వాస్తవాలు గ్రహించి మాట్లాడాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దేవా రమేష్,సీతప్ప,కాశీ శ్రీరామ్ వాల్మీకి,మల్లెం ప్రకాష్ నాయుడు,మార్పూరి రమేష్,ప్రభాకర్,కళిశం ప్రకాష్ నాయుడు,సికిందర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలే అభివృద్ధికి పునాది, స్వచ్ఛ సంక్రాంతి గ్రామసభ

### అరవ శ్రీధర్, ముక్కా సాయివికాస్ రెడ్డిలు సందేశం

ఓబులవారిపల్లె మేజర్‌న్యూస్ : ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేస్తూ వికసిత్ భారత్ జీఎంసీగా ఎన్డీఏ ప్రభుత్వం మార్చారు.ఈ కార్య క్రమానికి ముక్కా వారి పల్లిలో గ్రామ సభకు అరవ శ్రీధర్, ముక్కా సాయి వికాస్ రెడ్డి లు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు.ఎన్డీఏ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ దిశగా గ్రామ పంచాయతీలు జరగనున్నాయి. ఎన్డీయే కూటమి ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ఉపాధి హామీ పథకాన్ని మరింత బలోపేతం చేస్తోంది. గతంలో వంద రోజులకే పరిమితమైన వేతన ఉపాధి హామీని ఇప్పుడు 125 రోజులకు పెంచుతూ పని పూర్తి చేసిన పది రోజులలోపే కూలీ డబ్బులు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఆలస్య చెల్లింపులు జరిగితే పరిహారం కూడా చెల్లించేలా స్పష్టమైన విధానాన్ని అమలు చేస్తోంది. గ్రామాలు బాగుంటే రాష్ట్ర అభివృద్ధి బాగుంటుందన్న నమ్మకంతో గ్రామీణ మౌలిక వసతులపై ప్రభుత్వం దృష్టి పెట్టింది.ఈ నేపథ్యంలో తిరుపతి జిల్లా ,ఓబులవారిపల్లె మండలం ముక్కవారిపల్లి గ్రామ పంచాయతీ లో స్వచ్ఛ



సంక్రాంతి గ్రామసభ విజయవంతంగా నిర్వహించారు. గ్రామసభలో వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళిక పై చర్చ జరిగింది. గ్రామసభ ద్వారానే గ్రామ అవసరాలను గుర్తించి, అన్ని ప్రభుత్వ పథకాలను ఒకే ప్రణాళికలో అనుసంధానం చేస్తూ సమగ్ర అభివృద్ధికి దారితీయాలని నిర్ణయించారు. మంచినీటి వసతి, గ్రామ రోడ్లు, విద్యుత్ సరఫరా వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద 125 రోజుల వేతన ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది.

## ఆరోగ్య సేవలు అందించడంలో ప్రజలకు అందుబాటులో ఉండాలి

ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్ : ఒంటిమిట్ట మండల ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడంలో ఆశా కార్యకర్తలు అందుబాటులో ఉండాలని మండల వైద్యాధికారి డాక్టర్ భావన తెలిపారు. సోమవారం స్థానిక పీహెచ్సీ లో డాక్టర్ భావన ఆధ్వర్యంలో ఆశా డే సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల నివారణ, ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రజారోగ్యం మెరుగుపరచడంపై ఆశల పాత్ర బలోపేతం చేయాలన్నారు. ఈ




కార్యక్రమంలో రెండవ వైద్యాధికారి డాక్టర్ అరుణ జ్యోతి, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీమత్ కన్య పరమేశ్వరి దేవి నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



మైదుకూరు, మేజర్‌న్యూస్: మైదుకూరు అమ్మవారి శాలలో శ్రీమత్ కన్యకా పరమేశ్వరి దేవి నూతన క్యాలెండర్ను మాజీ ఆర్యవైశ్య సభ అధ్యక్షులు సూరిశెట్టి ప్రసాద్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.. వాసవి మాత పూజ నిర్వహించి 2026వ సంవత్సరం నూతన క్యాలెండర్ ఆర్యవైశ్యులు ఆవిష్కరించారు.. గత సంవత్సరం కూడా నూతన క్యాలెండర్ను ఆవిష్కరించడం జరిగిందన్నారు. అమ్మవారి అలంకరణలతో కూడిన క్యాలెండర్ అందరికీ అందించాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమానికి మైదుకూరు పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు దరిశ సునీల్, మిట్ట సురేష్ ,దొంతు సుబ్బయ్య ,ఎలిశెట్టి ప్రసాద్, కటకం వెంకటసుబ్బయ్య, ఇతర ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ - గ్యారెంటీ రోజ్గార్ అండ్ ఆజీవిక మిషన్ గ్రామీణ్‌పై గ్రామసభ



చెన్నూరు, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వికసిత్ భారత్ ఉ గ్యారెంటీ రోజ్గార్ అండ్ ఆజీవిక మిషన్ గ్రామీణ్ కార్యక్రమంపై సోమవారం చెన్నూరు మండలంలోని చెన్నూరు గ్రామ పంచాయతీ ఆవరణంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఓ శైలజ మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు ఉపాధి అవకాశాలు, జీవనోపాధి వృద్ధి, స్వయం ఉపాధి పథకాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కిరణ్ మోహన్ రావు, డిప్యూటీ ఎంపీడీవో, సంబంధిత గ్రామాల సర్పంచులు,పంచాయతీ సెక్రటరీలు, విబిజిరాం జి సిబ్బంది, సర్పంచ్ వెంకట సుబ్బయ్యతో పాటు పెద్ద సంఖ్యలో ఉపాధి శ్రామికులు పాల్గొన్నారు.

## లింగాలలో వాహనాల తనిఖీలు నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు

### లింగాల ఎస్సై జగదీశ్వర్ రెడ్డి



లింగాల, మేజర్‌న్యూస్: లింగాల మండలంలోని లింగాల పోలీస్ స్టేషన్ ఎదుట సోమవారం ఎస్సై జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి అని స్పష్టం చేశారు. అలాగే డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్ పత్రాలు తప్పనిసరిగా వెంట ఉండాలి అని సూచించారు. నిబంధనలు పాటించని వారిపై చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా మైనర్ బాలకులకు వాహనాలు ఇచ్చినట్లయితే వారి తల్లిదండ్రులపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని, దీని కారణంగా కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఎస్సై ఆందోళన వ్యక్తం చేశారు. మద్యం మత్తులో వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.రోడ్డు భద్రతపై ప్రజలు అవగాహన కలిగి, నిబంధనలు పాటిస్తూ సహకరించాలని ఎస్సై జగదీశ్వర్ రెడ్డి కోరారు.

## ప్రపంచ తెలుగు మహాసభల్లో యువ కవి షేక్ హాజీ గౌస్‌కు ఘన సన్మానం



ఖాజీపేట,మేజర్‌న్యూస్ : ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో శ్రీ సత్య సాయి స్పిరిచువల్ సిటీ, సాయి బొమ్మిడాల నగర్, ఏటుకూరు హైవే, గుంటూరు అమరావతి నందు జనవరి 3, 4, 5 తేదీలలో నిర్వహించిన మూడవ ప్రపంచ తెలుగు మహాసభలు ఘనంగా జరిగాయి. ఈ మహాసభలలో యువ కవి, సూక్ష్మ నిర్మాణాల కళాకారుడు షేక్ హాజీ గౌస్ తన కవితా ప్రతిభతో ప్రత్యేక గుర్తింపు పొందారు. మహాసభలలో భాగంగా నాలుగవ తేదీన శ్రీ రాఘవ కరుణశ్రీ వేదికపై జరిగిన 'తెలుగు తల్లికి సహస్ర కవిత నిరాజనం' కవి సమ్మేళనంలో షేక్ హాజీ గౌస్ "ఓయ్ బంగారు రాణి నీ గురించి" అనే కవితను వినిపించి శ్రోతలను ఆకట్టుకున్నారు. యువ వయసులోనే కవిత్వంతో పాటు సూక్ష్మ నిర్మాణాల కళలోనూ తనదైన ముద్ర వేసిన ఆయనకు సభలో విశేష ప్రశంసలు దక్కాయి.

ఈ సందర్భంగా ఆయన సాహిత్య సేవలను గుర్తించి ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షుడు, ముమ్మారు గిన్నిస్ ప్రపంచ రికార్డుల గ్రహీత డాక్టర్ గజల్ శ్రీనివాస్, ముఖ్య సమన్వయకర్త పి. రామచంద్ర రాజు, కార్యదర్శి చక్రవాధానుల రెడ్డప్ప దవేజీ, కలిమి శ్రీ, శ్రీమతి కొల్లి రమావతి చేతుల మీదుగా పాలువా, ప్రశంసా పత్రం, మెడల్‌తో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ఈ మహాసభల సందర్భంగా భారతదేశ ముస్లిం స్వాతంత్ర సమరయోధులపై 28 పుస్తకాలు రచించిన ప్రముఖ చరిత్రకారుడు సయ్యద్ నశీర్ అహ్మద్, ఆల్ ఇండియా టిపు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షుడు కల్లూరు ముహమ్మద్ ఉమర్ షారుక్ ఖాన్‌లను షేక్ హాజీ గౌస్ కలుసుకున్నారు.

## అనాథవృద్ధుల పట్ల శ్రద్ధ చూపాలి

### టిడిపి నేత మొండోడు గౌస్ బిటెక్ రవి పెళ్లి రోజు సందర్భంగా వృద్ధులకు అన్నదానం



వేంపల్లె, మేజర్‌న్యూస్: సమాజంలోని అనాథవృద్ధుల పట్ల శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని టిడిపి నేత మొండోడు గౌస్ అన్నారు. సోమవారం టిడిపి పులివెందుల నియోజకవర్గం ఇంచార్జీ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి) పెళ్లి రోజు సందర్భంగా వృద్ధులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదల పట్ల, అనాథల పట్ల ప్రేమ, ఆప్యాయత కలిగి ఉండడం మానవధర్మం అని, తమ అభిమాన నాయకుడు బిటెక్ రవి, జడ్పీటీసీ లతారెడ్డి దంపతుల పెళ్లి రోజు సందర్భంగా ఈ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అనంతరం పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జిలాని, సుభాహాన్, హబీబ్, కైఫ్, పీరు ఆశ్రమ నిర్వాహకుడు అల్ఫాన్స్ రెడ్డి, వృద్ధులు పాల్గొన్నారు.

## పుష్పగిరిలో సరస్వతి అలంకారంలో దర్శనమిచ్చిన కామాక్ష దేవి..



వల్లూరు మేజర్ న్యూస్ : ప్రముఖ పంచనదీ క్షేత్రమైన పుష్పగిరి శ్రీ వైద్యనాథ స్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న శ్రీ కామాక్ష దేవికి సోమవారం సరస్వతి అలంకారం వైభవంగా నిర్వహించారు, ఈ సందర్భంగా అమ్మవారిని విద్యాదాయినిగా అలంకరించగా భక్తులు విశేషంగా తరలి వచ్చారు, అర్చకులు రాజేష్ శర్మ మాట్లాడుతూ వల్లూరు మండల పరిధిలోని పుష్పగిరిలో అమ్మవారి కరుణా కటాక్షలు పొందేందుకు భక్తులు భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొన్నారని తెలిపారు, ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడగా, ప్రత్యేక పూజలు, అర్చనలు ఘనంగా జరిగాయన్నారు..

## స్వచ్ఛ సంక్రాంతిలో వల్లూరులో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్

### క్లీన్ అండ్ గ్రీన్ లక్ష్యంతో గ్రామపంచాయతీ చర్యలు ప్రత్యేక శానిటేషన్లో - కార్యదర్శి సుబ్బరాయుడు..



వల్లూరు, మేజర్‌న్యూస్ : స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమంలో భాగంగా సోమవారం వల్లూరు గ్రామపంచాయతీలో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్‌ను నిర్వహించారు, ప్రభుత్వ నిబంధనల మేరకు ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవోల ఆదేశాల ప్రకారం గ్రామపంచాయతీ కార్యదర్శి సుబ్బరాయుడు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు, గ్రామపంచాయతీని క్లీన్ అండ్ గ్రీన్‌గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో విస్తృత పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు, పారిశుద్ధ్య కార్మికుల సహకారంతో గ్రామంలోని ప్రధాన వీధులు, అంతర్గత రహదారులు, ప్రజా ప్రదేశాలు శుభ్రం చేయడంతో పాటు చెత్తను పూర్తిస్థాయిలో తొలగించారు, అలాగే గ్రామంలో పారిశుధ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా తడి-పొడి చెత్తను వేరు చేయాలని గ్రామస్తులను ప్రోత్సహించారు, ఈ ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ వల్ల గ్రామం పరిశుభ్రంగా ఉంటుంది..

## సౌత్ జోన్ పోటీలకు ట్రిపుల్ ఐటీ విద్యార్థులు ఎంపిక



వేంపల్లె, మేజర్‌న్యూస్: హ్యాండ్‌బాల్, సాఫ్ట్ బాల్ సౌత్ జోన్ టోర్నమెంట్ పోటీలకు ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ విద్యార్థులు ఎంపికయ్యారు. ఇంటర్ యూనివర్సిటీలో రాణించిన విద్యార్థులు సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్ పోటీల్లో ఆర్జీయూకేటీ జట్టుకు ఎంపిక కావడం విశేషమని డైరెక్టర్ కుమారస్వామి గుప్తా వెల్లడించారు. ఈనెల 3,4 తేదీల్లో నిర్వహించిన ఇంటర్ యూనివర్సిటీ పోటీల్లో తమ అద్భుతమైన ప్రదర్శన, ప్రతిభ ద్వారా విద్యార్థులు సత్తా చూపారు. దీంతో డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, పరిపాలనాధికారి రవికుమార్, వ్యాయామ అధ్యాపకులు పివి రమణారెడ్డి, బాలఓబయ్య, షంషాద్ బేగం హర్షం వ్యక్తం చేసి, విద్యార్థులను అభినందించారు. అలాగే సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్ పోటీల్లో విజయాన్ని నమోదు చేసుకుని యూనివర్సిటీకి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## పరామర్శలో సాయినాథ శర్మ

### వైసీపీ సానుభూతి పరుడికి అభయ హస్తం



పెండ్లిమర్రి మేజర్ న్యూస్ : పెండ్లిమర్రి మండలం చిన్నదాసరి పల్లె గ్రామానికి చెందిన బత్తిన ప్రభాకర్ రెడ్డి ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయపడగా, ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం ప్రస్తుతం స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న వై.సి.పి. రాష్ట్ర ఎస్.ఈ.సీ సభ్యులు సాయినాథ్ శర్మ ప్రభాకర్ రెడ్డి. నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న సాయినాథ్ శర్మ, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఏ అవసరం వచ్చినా నా వంతు తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. సాయినాథ్ శర్మ పరామర్శ తో ప్రభాకర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

## ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి



**రామాపురం మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న రైతు వ్యతిరేక విధానాల వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పెరుగుతున్న పెట్టుబడి ఖర్చులు, పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవడం, విద్యుత్, ఎరువులు, విత్తనాల ధరలు పెరగడం వల్ల రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులకు సంపూర్ణ రుణమాఫీ చేయాలని, అన్ని పంటలకు కనీస మద్దతు ధరను చట్టబద్ధంగా అమలు చేయాలని, సాగునీటి ప్రాజెక్టులను వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు వెంటనే స్పందించకపోతే రైతు సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి తోపు కృష్ణప్ప, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, సీపీఐ మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి మురళి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిద్దిగాళ్ళ శ్రీనివాసులు, సీపీఐ మదనపల్లి మండల కార్యదర్శి రెడ్డి శేఖర్, గంగాధర్, వెంకటేష్ పాల్గొన్నారు

# మదనపల్లెలో మితిమీరిన భూకబ్జాలను అరికట్టాలి

- ఎమ్మెల్యే,రెవెన్యూ అధికారులు కఠినంగా వ్యవహరించాలి
- టిడిపి మాజీ రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్




మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : మదనపల్లి జిల్లా కేంద్రంగా మారిన తర్వాత మదనపల్లి మరియు పరిసర ప్రాంతాల్లో భూముల ధరలకు రెక్కలు వచ్చాయని మాజీ రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్.జె వెంకటేష్ పేర్కొన్నారు.సోమవారం స్థానిక నిమనపల్లి సర్కిల్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూముల ధరలు పెరగడంతో గ్యాంగ్ స్టర్స్ ప్రజల భూములపై పడి ఆక్రమించుకునే ప్రయత్నాలు మొదలు పెట్టారని విమర్శలు గుప్పించారు.గతంలో డిఫారం పట్టాల భూములు కొనుగోలు చేసిన వారు ముటేషన్ కాకున్నా ఉంటే,పాత స్టాంపు పేపర్లలో అగ్రిమెంట్లు రాసుకొని తామే కొన్నామని నాయకుల పేర్లు చెప్పి డబ్బులు గుంజుతూ ఇబ్బందులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇలాంటి సమస్యలు తమ దృష్టికి అధికంగా వచ్చాయన్నారు.దీనిపై పోలీస్ ఉన్నతాధికారులు ఉక్కుపాదం మోపాలని,లేనిపక్షంలో శాంతి భద్రతల సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుందన్నారు.నిమ్మనపల్లి మండలం,రాచవేటివారి పల్లిలో ఎన్నో సంవత్సరాలుగా అనుభవంలో ఉన్న వారి భూమిని కాజేయడానికి కొంతమంది కన్నేసారని,మదనపల్లి శాసనసభ్యులు పేరు చెప్పి ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారన్నారు.ఇలాంటి వారిపైన ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించి భూములకు సంబంధించిన లిటికేషన్లో,సెటిల్మెంట్లలో ఎమ్మెల్యే పేరును వాడుకొని పార్టీకి ఎవరైతే చెడ్డ పేరు తీసుకు వస్తున్నారో వారిపైన కఠినంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.గతంలో ఉన్న ఎమ్మెల్యే నవాజ్ బాషా భూముల కబ్జాలకు సంబంధించి ఎలాంటి అవకాశం ఇవ్వకపోగా కఠినంగా వ్యవహరించిన విషయాన్ని ఆర్.జె గుర్తు చేశారు.దీంతో అవినీతికి ఎక్కడ అవకాశం ఇవ్వలేదన్నారు.నేడు అందుకు భిన్నంగా పరిస్థితులు మారుతున్నాయని,గ్యాంగ్ స్టర్స్ ఎక్కువై,అనధికారిక పవర్ కేంద్రాలు పెరిగి ప్రజలపై పడి దోచుకుతినడానికి తెగబడుతున్నారని నిప్పులు చెరిగారు.ఇలాంటి పరిస్థితిపై ఎమ్మెల్యే స్పందించకపోతే తెలుగుదేశం పార్టీకి తీవ్ర నష్టంతో పాటు చెడ్డపేరు వచ్చే అవకాశం లేకపోలేదన్నారు.అంతేకాకుండా పోలీస్ శాఖ ఉన్నతాధికారులు గ్యాంగ్ సర్లపై ప్రత్యేక నిఘా ఉంచి,వారి ఆగడాలను ఎక్కడకక్కడ అణిచివేయాలని కోరారు.ఈ సమావేశం వెంకట్ రెడ్డి,దేవికలు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిసిన ఏపీఎండీసీ మాజీ డైరెక్టర్ హరీష్ రెడ్డి



**పీలేరు మేజర్‌న్యూస్ :** మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని రాష్ట్ర ఏపీఎండీసీ మాజీ డైరెక్టర్ హరీష్ రెడ్డి మర్యాదపూర్వకంగా వారి స్వగృహంలో కలిశారు. ఈ సందర్భంగా పీలేరు నియోజకవర్గానికి సంబంధించిన పలు కీలక సమస్యలపై చర్చించారు. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజలకు సంబంధించిన మౌలిక వసతులు, సాగునీరు, రహదారులు, ఉపాధి అవకాశాలు వంటి అంశాలపై హరీష్ రెడ్డి మాజీ మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ, పీలేరు నియోజకవర్గ అభివృద్ధికి తమవంతు కృషి కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, పార్టీ పరంగా అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు.వైయస్ఆర్సీపీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ పని చేయాలని వైఎస్ఆర్ సీపీకి పూర్వ వైభవం తెప్పించాలని అన్నారు. అదేవిధంగా రాష్ట్ర ఏపీఎండీసీ మాజీ డైరెక్టర్ హరీష్ రెడ్డి మాట్లాడుతూ, పీలేరు నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీ బలోపేతానికి పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఏపీఎండీసీ మాజీ డైరెక్టర్ హరీష్ రెడ్డితో పాటు వైఎస్ఆర్సిపి నాయకులు మల్లికార్జున రెడ్డి, ద్వారకనాథ రెడ్డి, గండబోయనపల్లి శ్రీనివాసులు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు.

# ఉత్సాహంగా ప్రారంభమైన గండబోయినపల్లి ప్రీమియర్ లీగ్(జి.పి.ఎల్) క్రికెట్ పోటీలు

**వాల్మీకిపురం మేజర్‌న్యూస్ :** వాల్మీకిపురం మండల పరిధిలోని గండబోయినపల్లి టోల్ ప్లాజా సమీపంలోని మైదానంలో సోమవారం గండబోయినపల్లి ప్రీమియర్ లీగ్ (జి.పి.ఎల్) సెషన్-1 ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వాల్మీకిపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కంభం నిరంజన్ రెడ్డి హాజరై బ్యాటింగ్ చేసి టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంలో ఇలాంటి క్రిట్ లీగ్‌లు ఎంతో దోహదపడతాయని అన్నారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కూడా అందిస్తాయని పేర్కొన్నారు. గ్రామీణ యువత ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ జి.పి.ఎల్ టోర్నమెంట్‌కు మొత్తం 18 జట్లు నమోదు చేసుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 14వ తేదీ వరకు మ్యాచ్‌లు కొనసాగనున్నాయి. మొదటి రోజైన సోమవారం ప్రారంభ మ్యాచ్‌గా ఎస్.ఎం.టి లెవెన్స్ జట్టు, ఎం..పి లెవెన్స్ బ్లాక్ బస్టర్ టీం-బి మధ్య పోటీ జరిగింది. ఈ మ్యాచ్‌లో ఎస్.ఎం.టి లెవెన్స్ జట్టు 20 పరుగుల తేడాతో విజయం సాధించి శుభారంభం చేసింది.



జి.పి.ఎల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో శ్రీ సత్తెమ్మ తల్లి ఆలయ కమిటీ చైర్మన్ పులి సత్యనారాయణ రెడ్డి, వాల్మీకిపురం మండల ఏఎంసి చైర్మన్ చంద్రమౌళి, టీడీపీ మండల అధ్యక్షుడు దామోదర్ రెడ్డి, చింతపర్తి సర్పంచ్ శేషాద్రి రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు కేవీ రెడ్డి, చంద్రారెడ్డి, సుధాకర్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, అలాగే లీగ్ ఆర్గనైజర్స్ దొరబాబు రెడ్డి, మొహమ్మద్, శ్రావణ్, షేక్, అభి, ముబారక్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో క్రిట్ అభిమానులు, గ్రామస్తులు హాజరై మ్యాచ్‌లను ఆసక్తిగా వీక్షించారు.

# స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దడం ప్రభుత్వ ధ్యేయం : ఎంపీడీవో శివశంకర్

**పీలేరు మేజర్‌న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల పంచాయతీల్లో ఘన వ్యర్థాలు నిర్వహణ అమలుచేసి చెత్తరహిత పరిశుభ్రతమైన గ్రామాలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ గ్రామ పంచాయతీలు కార్యక్రమాన్ని తీసుకొచ్చిందని పీలేరు మండల ఎంపీడీవో శివశంకర్ తెలిపారు సోమవారం పీలేరు మండలం దొడ్డిపల్లి గ్రామం సచివాలయంలో గ్రామ ప్రజలు రైతులు సంబంధిత అధికారులకు ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ గ్రామ ప్రత్యేక కార్యక్రమాన్ని తీసుకొచ్చిందని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు దొడ్డిపల్లి టిడిపి ఇన్చార్జ్ నారే సతీష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు ప్రజల భాగస్వామ్యంతో గ్రామాలను శుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు గ్రామ స్థాయిలో స్వచ్ఛతను నిరంతరం కొనసాగించేందుకు ప్రభుత్వం ఇలాంటి నిర్ణయం తీసుకోవడం హర్షినీయమని ఆయన తెలిపారు.మానవ కార్యకలాపాల వల్ల ఏర్పడే చెత్తను సేకరించడం, దానిని రవాణా చేయడం, శుద్ధి చేయడం పునర్వియోగం




చేయడం వాటిని పారవేయడం, వంటి ప్రక్రియలన్నీ కలిపి నిర్వహించడమే దీని ముఖ్య ఉద్దేశమని సతీష్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దొడ్డిపల్లి పంచాయతీ కార్యదర్శి సిగ్బతుల్లా, జనసేన పార్టీ పీలేరు మండల అధ్యక్షులు మోహన్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గోళ్ళ కిషోర్ నాయుడు, కూటమి శ్రేణులు గ్రామ ప్రజలు రైతులు సచివాలయ సిబ్బంది, గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘాల ఉద్యోగస్తుల రిలే దీక్షలు

**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర సహకార సంఘాల ఉద్యోగస్తుల డిమాండ్ల సాధన కొరకై రాష్ట్రంలోని అన్ని సహకార సంఘాల ఉద్యోగస్తులు సోమవారం నాడు సోమవారం నాడు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఇందులో భాగంగా అన్నమయ్య జిల్లా సహకార సంఘాల ఉద్యోగస్తులు రాయచోటిలో డిసిసి బ్యాంక్ ఎదుట రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు రెడ్డి బాబు మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న ఉద్యోగస్తుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలన్నారు. గత నెల రోజులుగా జరుగుతున్నటువంటి ఈ ఆందోళన కార్యక్రమాలను ఆర్ సి ఎస్ కమిషనర్ బాబు కనీసం పట్టించుకోకుండా సహకార సంఘాల మీద ఉన్న అక్కసు తో సహకార సంఘాల ఉద్యోగస్తుల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీస్కుళ్లకుండా అడ్డుపడుతు న్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి జీవో నెంబర్ 36 ను వెంటనే అమలు చేయాలని 2019 తర్వాత సహకార సంఘాలలో పనిచేస్తున్న ఉద్యోగస్తులను పర్మినెంట్ చేయాలని రిటైర్మెంట్ వయస్సు 62 ఏళ్లకు పెంచాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ 10 లక్షల పెంచాలని, సహకార సంఘాల ఉద్యోగస్తులకు డిఎల్ఎస్ఎఫ్ ఫండ్ ఏర్పాటుచేసి దాని ద్వారా జీతాలు చెల్లించాలని లేకుంటే తదుపరి కార్యాచరణ ఆమరణ నిరాహార దీక్ష రూపంలో తీవ్ర రూపం దాలుస్తుందని తెలియజేశారు. ఈ రిలే నిరాహార దీక్షలకు సిపిఐ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు పార్టీ తరఫున సంఘీభావం తెలపడం జరిగిందన్నారు. అలాగే కో-ఆపరేటివ్ సబ్ డివిజనల్




కోఆపరేటివ్ ఆఫీసర్ హబీబుల్లా మరియు రాయచోటి డిసిసి బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ గంగాధర్ సూపర్వైజర్ ప్రదీప్ రెడ్డి రిలే నిరాహార దీక్షకు విచ్చేసి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్నమయ్య జిల్లా సంఘాల అధ్యక్షుడు సి వి సుబ్బారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు రెడ్డి బాబు మరియు రాష్ట్ర నాయకులు సాబ్జాన్, ఆంజనేయులు, ఆంజనేయ రెడ్డి, జాఫర్, రెడ్డెప్ప రెడ్డి, లక్ష్మ నారాయణ, హరి మరియు సంఘాల సీఈఓ లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చు

## 65 మంది డ్రైవర్లకు ఆరోగ్య పరీక్షలు - ట్రాఫిక్ సిఐ హాజీవల్లి




**పులివెందుల, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటిస్తే రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని ట్రాఫిక్ సిఐ హాజీవల్లి అన్నారు. సోమవారం స్థానిక పులివెందులలోని ఎం వి ఐ కార్యాలయంలో 37వ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా ఎం వి ఐ ప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా ట్రాఫిక్ సిఐ హాజీ వల్లి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాల వల్ల ఎంతోమంది మృత్యువాత పడుతున్నారని ఆయన ఆవేద వ్యక్తం చేశారు. ఈ ప్రమాదాలను నివారించాలంటే ప్రతి ఒక్కరూ రోడ్డు నియమ నిబంధనలు పాటిస్తే కొంత మేరకైనా ఈ ప్రమాదాలను నివారించవచ్చు అన్నారు. ఎంబీఐ ప్రసాద్ మాట్లాడుతూ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా పట్టణంలోని 65 మంది డ్రైవర్లకు ఆరోగ్య, కంటి చూపు పరీక్షలను ఎల్వీ ప్రసాద్ కంటి వైద్య నిపుణులచే పరీక్షలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ప్రతి ఒక్క వాహనదారుడు లైసెన్స్, హెల్మెట్, సీటు బెల్టు ధరించి వాహనాలు నడపాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు కోటి, ప్రవీణ్ కుమార్ రెడ్డి, డిపో మేనేజర్ ప్రేమ కుమార్ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమ ద్రోహి సీఎం చంద్రబాబు నాయుడు



**పులివెందుల, మేజర్‌న్యూస్:** ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాయలసీమ ద్రోహి అని వైఎస్ఆర్సిపి రాష్ట్ర నూరు భాష సంఘం అధ్యక్షులు ఓతూర రసూల్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఓటుకు నోటు కేసులో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి భయపడిన చంద్రబాబు నాయుడు రాయలసీమ ప్రాంతానికి నీటిని కేటాయింపుల విషయంలో అన్యాయం చేస్తున్నారని రాయలసీమ రైతాంగం తో పాటు ప్రజల కు ద్రోహం చేస్తున్నారని ఆయన అన్నారు. 2004లో మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి రాయలసీమ ప్రాంతానికి కృష్ణాజిల్లాలను తీసుకువచ్చేందుకు కోసం ఎత్తిపోతల పథకాన్ని 4250 కోట్లతో నిధులు కేటాయించి ఓడరేవుల ద్వారా అమెరికా నుంచి మిషన్లను తెప్పించి మరి సొరంగా మార్గం గుండా నీటిని రాయలసీమ ప్రాంతానికి తీసుకువచ్చారన్నారు గండికోట, సర్వారాయ సాగర్ పైడిపాలెం ,చిత్రావతి ప్రాజెక్టుల ద్వారా కుప్పానికి కూడా సాగునీటితో పాటు త్రాగునీటిని అందించిన ఘనత వైయస్ కుటుంబానికి చెందుతుందన్నారు 2019లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి పోతిరెడ్డిపాడు ను పెంచి మరి రాయలసీమ ప్రాంతానికి నీటిని అందించారన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వత్తాసు పలకడం మాని రాయలసీమ ప్రాంతానికి నీటి విషయంలో న్యాయం చేయాలని అన్నారు.

# కుక్కల దాడిలో 25 గొర్రెల మృతి : మరో 10 గొర్రెలకు గాయాలు



**తొండూరు మేజర్ న్యూస్ :**-తొండూరు మండలం కోరవానిపల్లి గ్రామానికి చెందిన కొప్పల రామాంజనేయులు కు చెందిన గొర్రెల మందపై కుక్కలు దాడి చేసిన ఘటనలో 25 గొర్రెలు మృతి చెందాయి. మరో 10 గొర్రెలకు తీవ్ర గాయాలయ్యాయి. రాత్రి సమయంలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు సమాచారం. ఉదయం చూసేసరికి గొర్రెలు మృతిచెందిన దృశ్యం కనిపించడంతో బాధిత రైతు తీవ్రంగా కుంగిపోయారు. ఈ దాడితో తమకు భారీ ఆర్థిక నష్టం వాటిల్లిందని ఆయన వాపోయారు. సంబంధిత అధికారులు స్పందించి నష్టపరిహారం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# రిలే నిరాహార దీక్షలో వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగులు



**పులివెందుల మేజర్‌న్యూస్:** రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ల ఐక్యవేదిక జేఏసీ పిలుపుమేరకు పులివెందుల నియోజకవర్గంలోని వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగస్తులు సోమవారం సహకార బ్యాంక్ ఎదురుగా రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా సహకార సంగం ఉద్యోగస్తులు గంగరాజు వినోద్ కుమార్ నాగరాజురావు ధనుంజయ రెడ్డి సలాం ఉద్దీన్ తో పాటు పులివెందుల నియోజకవర్గం లోని సహకార సంఘం ఉద్యోగస్తులు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. 2019 నుండి రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగస్తులు యూనియన్ నాయకులు న్యాయమైన కోరికల పరిష్కరించాలని సంబంధిత అధికారులను కోరుతూనే ఉన్నామన్నారు. కానీ అధికారులు మాత్రం నిర్లక్ష్య ధోరణిలో ఉన్నారన్నారు. సంబంధిత సహకార మంత్రి అచ్చే నాయుడు కలిసి ఉద్యోగులకు ఇచ్చిన 36 జీవో అమలు చేయించాలని అనేక మార్లు వినతిపత్రాలు కూడా సమర్పించడం జరిగిందన్నారు.. అయినా సహకార సంఘం ఉద్యోగస్తుల సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. ఆందోళన కార్యక్రమాలు శరణ్యమని రెండు యూనియన్లో గత నెల రాష్ట్రవ్యాప్తంగా సంఘాల ఉద్యోగులకు పిలుపు ఇవ్వడం జరిగిందన్నారు. జేఏసీ పిలుపుమేరకు 5వ తేదీ నుంచి తొమ్మిదో తేదీ వరకు రిలే నిరాహార దీక్షలను కొనసాగిస్తామన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మా న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని నిరసన దీక్ష కార్యక్రమాల ద్వారా తెలియజేస్తున్నామన్నారు.

# కడప ఎయిర్‌పోర్ట్‌కు నిరంతర విద్యుత్ సరఫరా కోసం అదనపు 5 ఎంవిఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ అనుసంధానం



**చెన్నూరు మేజర్ న్యూస్:** కడప ఎయిర్‌పోర్ట్ అభివృద్ధి విస్తరణ పనులలో భాగంగా 33/11 కేవీ కడప ఎయిర్‌పోర్ట్ సబ్‌స్టేషన్‌లో అదనపు 5 ఎంవిఏ పవర్ ట్రాన్స్ఫార్మర్‌ను అనుసంధానం చేసినట్లు చెన్నూరు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బండి రామలింగారెడ్డి తెలిపారు. సోమవారం మధ్యాహ్నం విద్యుత్ సాంకేతిక బృందం ఆధ్వర్యంలో నిర్వహించినట్లు తెలిపారు. ఇప్పటికే ఉన్న 5 ఎంవిఏ పవర్ ట్రాన్స్ఫార్మర్‌కు అదనంగా మరో 5 ఎంవిఏ ట్రాన్స్ఫార్మర్‌ను ఏర్పాటు చేయడం ద్వారా కడప ఎయిర్‌పోర్ట్‌కు ఎటువంటి ఆటంకం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా అందించే విధంగా ఈ అభివృద్ధి చేపట్టారు. ఈ అదనపు పవర్ ట్రాన్స్ఫార్మర్ కోసం కడప ఎయిర్‌పోర్ట్ అధికారులు రూ. 1,51,42,000 ఖర్చు చేశారని తెలిపారు. ఇకపై ఈ ట్రాన్స్ఫార్మర్ ద్వారా కడప ఎయిర్‌పోర్ట్‌కు నిరంతర విద్యుత్ సరఫరా అందించనున్నట్లు తెలిపారుఈ కార్యక్రమంలో కడప ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హరి సేవియా నాయక్,ట్రాన్స్ఫార్మర్ల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమణారెడ్డి,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు డి. వెంకటేశ్వర్లు,జి. వెంకట సుబ్బారావు,చెన్నూరు మండలం అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బండి రామలింగారెడ్డి తదితర విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# చెత్త రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలి




**దువ్వూరు, మేజర్ న్యూస్ :** స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల కేంద్రమైన దువ్వూరులో గ్రామపంచాయతీలో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్‌ను నిర్వహించారు, ప్రభుత్వ నిబంధనల మేరకు సర్పంచ్ దండు చెన్నారాయుడు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా ఎంపీడీవో సుబ్బారెడ్డి, తహసిల్దార్ సంజీవరెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో లు హరికృష్ణ యాదవ్, వెంకట రమణారెడ్డి, ఉపాధి హామీ ఎపిఓ లక్ష్మనారాయణ లు మాట్లాడుతూ గ్రామపంచాయతీని క్లీన్ అండ్ గ్రీన్‌గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో విస్తృత పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు, పారిశుధ్య కార్మికుల సహకారంతో గ్రామంలోని ప్రధాన వీధులు, అంతర్గత రహదారులు, ప్రజా ప్రదేశాలు శుభ్రం చేయడంతో పాటు చెత్తను పూర్తిస్థాయిలో తొలగించారు, అలాగే గ్రామంలో పారిశుధ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా తడి-పొడి చెత్తను వేరు చేయాలని గ్రామస్తులను ప్రోత్సహించారు, ఈ ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ వల్ల గ్రామం పరిశుభ్రంగా ఉంటుందని తెలిపారు. గ్రామాలలో చెత్త వలన రకరకాల జబ్బులు చెందుతాయని అందువలన గ్రామాలలో ఎక్కడ కూడా చెత్త ఉండకుండా గ్రీన్ అంబాసిడర్లు సేకరించాలని తెలిపారు. అలాగే ఉపాధి హామీ పథకం పేరును కేంద్ర ప్రభుత్వం మార్పు చేసిందని విపిజి రామ్ జి అనే పేరుతో ఏప్రిల్ ఒకటో తారీకు నుంచి అమలులోకి వస్తుందని తెలిపారు. విపిజి రాంజీ అనే ఉపాధి పథకం పేరు మార్పును అన్ని గ్రామాలలో ప్రజలకు వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంధ్య, టిడిపి నాయకులు వెంకటసుబ్బయ్య నాయుడు, శెట్టి నాగరాజు యాదవ్, బందే ఖాన్, ఉపాధి హామీ సిబ్బంది ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# పెద్దకుడాల గ్రామంలో ఎన్.ఎస్.ఎస్ ప్రత్యేక శిబిరం




**లింగాల మేజర్‌న్యూస్:-** లింగాల మండలంలోని పెద్దకుడాల గ్రామంలో ఏడు రోజుల ప్రత్యేక శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. ఈ శిబిరంలో భాగంగా 4 రోజు సోమవారం పశు వైద్య శిబిరంను నిర్వహించారు. ఈ శిబిరానికి లింగాల పశు వైద్య అధికారి డాక్టర్ ఎన్.ఎస్. మంగేష్, పశు వైద్య సహాయకులు నాగా నాయక్, నరేంద్ర,హాజరై పశువులకు వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా గొర్రెలకు నట్టల నివారణ మందులు తాగించగా, ఆవులకు గర్భ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. అలాగే ఆ గ్రామంలో ఉన్న కోళ్లను కూడా పరిశీలించి, పశువుల ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను గ్రామస్తులకు వివరించారు. అనంతరం స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదాన ప్రాంగణంలో ఉన్న మొక్కలకు పాదులు తీసి, అడ్డుగా ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించారు. అలాగే గ్రామంలోని పలు వీధుల్లో స్వచ్ఛత కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కళాశాల జాతీయ సేవా పథకం కార్యక్రమ అధికారి ఇంజినీర్ నజ్మా మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలన్నారు. సామాజిక స్పృహ ప్రతి ఒక్కరికి అవసరమని, చెత్తను చెత్తబుట్టలోనే వేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ కార్యక్రమ అధికారులు ఇంజినీర్ నజ్మా, డాక్టర్ జయమ్మ, అధ్యాపకులు డాక్టర్ సాయి శ్రీనివాస్, ఎన్.వి. సుబ్బారెడ్డి,_. సుబ్బారెడ్డి, నాల్గవ సంవత్సరం ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు, గ్రామస్తులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు వరం - వీబీ జి రామ్ జి : మండల అభివృద్ధి అధికారి సి గంగయ్య



**కురబలకోట మేజర్‌న్యూస్ :** రైతులకు వీబీ జి రామ్ జి వరం లాంటిదని మండల అభివృద్ధి అధికారి గంగయ్య ,ఏ పి డి నందకుమార్ రెడ్డి పేర్కొన్నారు.కురబలకోట,అంగళ్ళు లో వీబీ జి రామ్ జి పథకం పై అవగాహన గ్రామ సదస్సులు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ  వికసిత్ భారత్ గ్యారంటీ రోజగర్ ఆజీవిక మిషన్ (గ్రామీణ ) చట్టం తో రైతులకు కూలీల కొరత ఉండదని ఎంపీడీఓ సి గంగయ్య అన్నారు, కురబలకోట గ్రామం నందు జరిగిన వీబీ జి రామ్ జి గ్రామ సభలో ఎంపీడీఓ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానం లో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వీబీ జి రామ్ జి చట్టం లో పనిదినాలను 100 నుంచి 125కు పెంచడం జరిగిందని అదే సమయంలో రైతుల వ్యవసాయ పనులకు కూలీల కొరత నివారించడం కొరకు 60 రోజులు ఉపాధి విరామం ప్రకటించినదని, దీనివల్ల రైతులకు చాలా ఉపయోగం ఉంటుందని అన్నారు, వీబీ జి రామ్ జి చట్టం పై అవగాహన కొరకు ఈరోజు మండలం లోని అన్ని గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించినామని ప్రజా ప్రతినిధులు, సిబ్బంది చట్టం ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు, కార్యక్రమం లో సర్పంచ్ సుజాత పాల్గొన్నారు, నందిరెడ్డిగారిపల్లె గ్రామ సభలో  ఎంపీపీ ఎం జి భూదేవి పాల్గొన్నారు, అంగళ్ళు లో ఏపీడీ నందకుమార్ రెడ్డి సర్పంచ్ విశ్వనాథ్ రెడ్డి, ఏపీవో సుబ్రహ్మణ్యం, నీటిపారుదల శక ఏ ఈ  హరి, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

## పుల్లంపేటలో స్వచ్ఛ సంక్రాంతి గ్రామసభ



తిరుపతి జిల్లా, పుల్లంపేట మండలం లోని పుల్లంపేట గ్రామపంచాయతీ నందు గ్రామ సర్పంచ్  ఆకేపాటి శ్రీనివాసులు రెడ్డి గారి ఆధ్వర్యంలో ‹స్వచ్ఛ సంక్రాంతి› పై గ్రామ సభ నిర్వహించారు. సమావేశంలో, డిసెంబర్ 26, 2025 నుండి ప్రారంభమైన ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం భాగంగా గ్రామంలోని వీధులు శుభ్రపరచడం మరియు చెత్త దిబ్బలు  తొలగించడం జరిగినదని వివరించారు. ఈ కార్యకలాపాలకు సంబంధించిన ఫోటోలను సభలో ప్రదర్శించారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ పని రోజుల పెంపుపై చర్చ గ్రామ అభివృద్ధి విషయాలపై చర్చ జరిపిన సందర్భంలో, ‹వికసిత్ భారత్ – జీ రామ్ జీ› పేరుతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ హక్కు (ఎన్‌ఆర్‌ఈజీఎస్) పని రోజులను 100 నుండి 125కి పెంచిన నేపథ్యంలో, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గ్రామాన్ని ముందుకు తీస్కుళ్లాలని సభ్యులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పి. జయశ్రీ మాట్లాడుతూ, స్వచ్ఛ సంక్రాంతి, ఎన్‌ఆర్‌ఈజీఎస్ మరియు జీ రామ్ జీ గ్రామ సభల ప్రాముఖ్యతను వివరించారు. పని రోజులు 125కి పెరిగినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ, గ్రామస్తులు ఈ పథకాల పూర్తి ప్రయోజనాన్ని పొందాలని సూచించారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఎంపీడీఓ శ్రీనివాసులు, పంచాయతీ సెక్రటరీ టి. కరుణశ్రీ, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు మరియు పంచాయతీ సిబ్బంది నరసింహ పాల్గొన్నారు.

## రెవెన్యూ క్లినిక్ ప్రజా సమస్యల పరిష్కారం



ఒంటిమిట్ట, మేజర్ న్యూస్ :ఒంటిమిట్ట మండలంలో రెవెన్యూ సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు రెవెన్యూ క్లినిక్తో పరిష్కారం అవుతాయని మండల డిప్యూటీ తహసిల్దార్ అంజనా గౌరీ అన్నారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఆమె ఆధ్వర్యంలో నిర్వహించిన రెవెన్యూ క్లినిక్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పిటిసి  ముద్దుకృష్ణారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రెవెన్యూ సమస్యలపై ప్రజల వద్ద నుంచి వినత పత్రాలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# బుడగజంగ కులాన్ని ప్రభుత్వ రికార్డులందు నమోదు చేయాలి

### ఇల్లు లేని పేదలందరికీ ఇంటి నివేశ స్థల పట్టాలు ఇచ్చి,రుణాలు మంజూరు చేయాలి : సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు డిమాండ్

బి.కొత్తకోట,మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ఉన్నటువంటి బుడగజంగ కులాన్ని ప్రభుత్వ రికార్డులను నమోదు చేసి,వారి కుటుంబాలను ఆదుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ. రామానాయుడు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బీసీ కాలనీ శాఖా సమావేశం సోమవారం ఉదయం బి.కొత్తకోట పట్టణంలోని బీసీ కాలనీ నందు జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏ.రామానాయుడు మాట్లాడుచూబీ రాష్ట్రంలోని బుడగజంగ కులాన్ని ఎస్సీల జాబితాలో చేర్చాలని సుదీర్ఘ కాలం పాటు రాష్ట్రవ్యాప్తంగా అనేకసార్లు ఆందోళనలు చేసి పాలకులకు విన్నవించారని,అలాగే 2018 సంవత్సరంలో విజయవాడలో జరిగిన బుడగజంగ కులస్తుల రాష్ట్ర మహాసభకు స్వయానా అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా. చంద్రబాబు నాయుడు గారు హాజరయి మహాసభలోనే వారికి ఎస్సీలలో చేర్చుతామని హామీ ఇచ్చారన్నారు. అలాగే అప్పటి ప్రతిపక్ష నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన పాదయాత్ర సందర్భంగా కూడా పలు ప్రాంతాలలో బుడగజంగ కులస్తులు ఆయనకు కూడా విన్నవించుకున్నారని అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్ సర్కార్ కూడా వీరిని పట్టించుకోకుండా కమిటీల పేరుతో కాలయాపన చేసింది అన్నారు.ప్రస్తుత రాష్ట్ర కూటమి సర్కార్ గత మార్చి నెలలో జరిగిన అసెంబ్లీ సమావేశాలలో స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు వీరిని ఎస్సీ- ఏ లోకి చేర్చాలని తీర్మానాన్ని కూడా ప్రవేశపెట్టి ఆమోదించారని,అయితే అప్పటివరకు ఓసీల జాబితాలో ఉన్న బుడగజంగ కులం ఇప్పుడు ప్రభుత్వ రికార్డులోనే లేకుండా పోయిందని ఆవేదన చెందారు.దీని మూలంగా పిల్లలను స్కూలు నందు చేర్చేందుకు,ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసేందుకు వీరికి కుల ధృవీకరణ పత్రం అవసరం ఉన్నదని,ఆన్ లైన్ లో లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు.వెంటనే బుడగజంగ కులాన్ని ప్రభుత్వ రికార్డులందు నమోదు చేసి నిరుపేదలైన వీరిని ఆదుకోవాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఇల్లు లేని పేదలకు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు స్థలమిచ్చి నాలుగు లక్షల రూపాయల రుణాన్ని మంజూరు




చేస్తామని హామీ ఇచ్చారని,అయితే అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా కూడా ఇంతవరకు ఒక్క సెంటు కూడా ఇంటి స్థలం పంపిణీ చేయలేదని విమర్శించారు.వెంటనే ఇచ్చిన హామీలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి చిన్నం పెంచలయ్య,జిల్లా కార్యదర్శి పి.మహేష్,సహాయ కార్యదర్శి టి.కృష్ణప్ప లు మాట్లాడుతూబీ జనవరి 18వ తేదీ దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి సుమారు ఐదులక్షల మందితో ఖమ్మం నగరంలో సిపిఐ శతవార్షికోత్సవాల ముగింపు సభ జరుగుతున్నదని,దాదాపు 55 దేశాల నుంచి కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధులు పాల్గొంటారని, ఇందులో ప్రజా సమస్యలపై భవిష్యత్తు పోరాట కర్తవ్యాలను నిర్ణయించడం జరుగుతుందని,కావున ఈ యొక్క సభకు అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు,కార్మికులు,కర్షకులు పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.అలాగే బుడగజంగ  కుటుంబాల సమస్యలపై చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని చేపట్టాలని సమావేశంలో తీర్మానం చేశారు.ప్రజానాట్యమండలి బృందం ఆలపించిన విప్లవ పాటలు కాలనీ ప్రజలను ఆకట్టుకున్నాయి.ఈ సమావేశంలో సిపిఐ నియోజకవర్గపు కార్యదర్శి ఎస్.మనోహర్ రెడ్డి,ప్రజా నాట్యమండలి నాయకులు జి.గుర్రప్ప, సుబ్రహ్మణ్యం,సూరి,హరి, మండల కార్యదర్శి జి.రఘునాథ్,పట్టణ కార్యదర్శి ఎం.అష్రఫ్ అల్లీ, శాఖ కార్యదర్శి పి.మంజునాథ్,జి.వెంకటరమణ,టి.హరి,జి.మంజునాథ్,గణేష్,నాగ,రెడ్డప్ప, మునెప్ప,రామకృష్ణ, విజయమ్మ,గంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## అనపకాయలు,కూరగాయల మండీలతో ఇబ్బందులు పడుతున్నాం

### కలెక్టరుకి అబ్దుల్ కలాం ఆజాద్ కాంప్లెక్స్ వాసుల వినతి

మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : అనపకాయ,కూరగాయల మండీలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని చిత్తూరు బస్టాండ్ వెనుక ఉన్న మునిసిపాలిటీ అబ్దుల్ కలాం ఆజాద్ కాంప్లెక్స్ వాసులు,స్థానిక ప్రజలు సోమవారం పీజీఆర్ఎస్ నందు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పి.దస్తగిరి ఖాన్,పి.శంకర,రెడ్డి శేఖర్ తదితరులు మాట్లాడుతూ అబ్దుల్ కలాం ఆజాద్ కాంప్లెక్స్ నందు రూములను బాడుగులకు తీసుకొని వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామన్నారు.అయితే అనపకాయల మండి యజమానులు,కూరగాయల మండి యజమానులు బొమ్మనచెరువు,చెంబకూరు,రామసముద్రం తదితర ప్రాంతాల నుండి రైతులకు తీసుకువచ్చే ఆనపకాయలు,కూరగాయలను వేలం పాటలు వేసి కొనుగోలు చేస్తారన్నారు.అదే సమయంలో తమ దుకాణాలకు వచ్చే వినియోగదారులకు,తమకు రాకపోకలు సాగించడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు.అంతేకాకుండా అప్పులు చేసి రూములకు అద్దెలు చెల్లిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.కావున అనుపకాయ,కూరగాయల



మండిలను మరోచోటికి తరలించి మాకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.దీనిపై కలెక్టర్ స్పందిస్తూ తాము ఆ ప్రాంతాన్ని పరిశీలించి ఇబ్బంది లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో చిత్తూరు బస్టాండ్ వెనుక నివాసం ఉన్న ప్రజలు,అబ్దుల్ కలాం ఆజాద్ కాంప్లెక్స్ వాసుల పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీలను చెత్త రహితంగా మార్చండి

### ఒంటిమిట్ట ఎంపీడీవో జెట్టి సుజాతమ్మ




ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్ : ఒంటిమిట్ట మండలంలోని గ్రామ పంచాయతీలను చెత్తరహితంగా మార్చాలని ఎంపీడీవో సుజాత అన్నారు. మండల కేంద్రంలోని ఒంటిమిట్ట సచివాలయం నందు  కార్యదర్శి పరిమిల ఆధ్వర్యంలో స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో సుజాత హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రీన్ అంబాసిడర్లను ఘనంగా సన్మానించారు. ఆమె మాట్లాడుతూ ఉత్తమ పనితీరు కనపరచిన గ్రీన్ అంబాసిడర్లను రిపబ్లిక్ డే నాడు ఘనంగా సన్మానించడం జరుగుతుందన్నారు.

## కస్తూరిబా పాఠశాలలో ఖాళీలకు దరఖాస్తులు ఆహ్వానం




బి.కొత్తకోట,మేజర్ న్యూస్ : స్థానిక కస్తూరిబా పాఠశాలలు మరియు ఆదర్శ పాఠశాలల్లో ఖాళీల నియామకానికి అర్హులైన వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈఓలు రెడ్డిశేఖర్,భీమేశ్వరాచారిలు  పేర్కొన్నారు.ఈ సందర్భంగా సోమవారం వారు మాట్లాడుతూ నియామకాలకు సంబంధించి ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిందని,నియమ నిబంధనాలు బి.కొత్తకోట మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో నోటీసు బోర్డు నందు ప్రదర్శించబడ్డాయన్నారు.అప్లికేషన్లు ఏ మండలానికి చెందిన వారైనను కార్యాలయంలో సమర్పించవచ్చునన్నారు.ఇందుకు ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయబడిందన్నారు.అప్లికేషన్లు సమర్పించడానికి చివరి తేదీ జనవరి 11 అన్నారు.ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఈ అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి చొరవ చూపండి



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప నగరపాలక సంస్థ కమిషనర్ మనోజ్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి అందిన వివిధ ఫిర్యాదులను కమిషనర్ ప్రత్యక్షంగా స్వీకరించి, వాటి పరిష్కారానికి సంబంధించిన శాఖాధికారులతో చర్చించారు. ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కారమయ్యేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు సంబంధిత విభాగానికి సంబంధించిన సమస్యల తక్షణ చర్యలు తీసుకుని ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా డ్రైనేజీ, రహదారులకు సంబంధించిన ఫిర్యాదులు ఎక్కువగా వచ్చాయి , వీలు అయినంత త్వరగా సమస్య పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని కమిషనర్ ఫిర్యాదుదారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ రాకేష్ చంద్రం , ఎస్ఈ చెన్నకేశవ రెడ్డి , డిప్యూటీ కమిషనర్ రాంబాబు , సిటీ ప్లానర్ శైలజ , హెల్త్ ఆఫీసర్ రమేష్ మరియు అన్ని శాఖలకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు.

## నగరంలో రోడ్ల విస్తరణకు ముందడుగు



**కడప క్రైమ్, మేజర్‌న్యూస్ :** కడప నగరపాలక సంస్థలోని మేయర్ ఛాంబర్ నందు నగరంలోని అభివృద్ధి పనులకు, రహదారుల విస్తరణ ప్రతిపాదనలు, 15వ ఫైనాన్స్ ప్రతిపాదనలు కోసం టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ విభాగ అధికారులతో కడప నగర మేయర్ పాక సురేష్ కుమార్, కమిషనర్ మనోజ్ రెడ్డి సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు నగరంలోని అప్సర సర్కిల్ నుండి కొండయ్యపల్లె రోడ్ , అల్మాస్ పేట్ సర్కిల్ నుండి మాసాపేట సర్కిల్, చిలకలబావి నుండి పాలెంపల్లె బైపాస్ వయా అగాడి , అశోక హోటల్ నుండి బి కే యం స్ట్రీట్ వరకు రోడ్ల విస్తరణ చేసేందుకు మేయర్ పాక సురేష్ కుమార్ కార్పొరేటర్లతో చర్చించి రహదారులు విస్తరణ కు ఏకాభిప్రాయంతో తీర్మానించారు. ఈ సమీక్ష సమావేశం లో కార్పొరేటర్లు, డివిజన్ ఇంచార్జిలు, టౌన్ ప్లానింగ్ అధికారి శైలజా ఏసిపి లు ముని లక్ష్మ , ముని రత్నం తదితరులు పాల్గొన్నారు.

## దుగ్గయపల్లిలో వికసిత్ భారత్

**ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై గ్రామసభ..**



**వల్లూరు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని దుగ్గయపల్లి గ్రామపంచాయతీలో సోమవారం గ్రామ సభను నిర్వహించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పుతో ప్రస్తుతం వికసిత్ భారత్ రోజ్‌గా అజీవికా మిషన్ గ్రామీన్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో ఈ గ్రామ సభను ఏర్పాటు చేశారు, ఈ గ్రామ సభకు స్పెషల్ ఆఫీసర్ యామిని పూర్ణిమ, పంచాయతీ సెక్రటరీ సుజాత హాజరయ్యారు. ఉపాధి సిబ్బంది, గ్రామ సమాఖ్య ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు, ఈ సందర్భంగా కొత్త పథకం లక్ష్యలు, అమలు విధానం, గ్రామీణ జీవనోపాధుల అభివృద్ధిపై అవగాహన కల్పించారు, గ్రామాభివృద్ధికి మహిళా సంఘాలు, ఉపాధి కార్మికులు సమన్వయంతో పనిచేయాలని అధికారులు సూచించారు..

## ప్రొఫెసర్ మృత్యుంజయ రావుకు ఉత్తమ పరిశోధన అవార్డు



**వై.వి.యు. పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** గుంటూరులో నిర్వహించిన 48 ఆంధ్రప్రదేశ్ హిస్టరీ కాంగ్రెస్ సదస్సులో శ్రీ లంకపల్లి బుల్లయ్య ఉత్తమ పరిశోధన పత్రం అవార్డును యోగి వేమన యూనివర్సిటీ, లలితకళా విభాగం అధిపతి డాక్టర్ కోట మృత్యుంజయ రావు అందుకున్నారు. ఈ నెల 3, 4 తేదీ లలో గుంటూరులో 48 ఆంధ్రప్రదేశ్ హిస్టరీ కాంగ్రెస్ సదస్సు జరిగింది. గత సదస్సులో ప్రసిద్ధి చెందిన "రాజా రాణి ఎర్రచందనం కొయ్య బొమ్మలపై" ఆయన సమర్పించిన పరిశోధనా పత్రం దాదాపు 300 వ్యాసాలలో ఉత్తమమైనది ఎంపిక చేసి అవార్డు ను ఈ సదస్సులో ఆయనకు అందజేశారు. ఈ అవార్డు కింద మృత్యుంజయ రావు కు నగదు , పరిశోధనా పత్రం బహూకరించారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బెల్లంకొండ రాజశేఖర్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టి. శ్రీనివాస్ , రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పుత్తా పద్మ , హిస్టరీ కాంగ్రెస్ ప్రతినిధులు ప్రొఫెసర్ కిరణ్ క్రాంతి చౌదరి, ప్రొఫెసర్ . మురళీ మోహన్ రావు, ప్రొఫెసర్ గంగయ్య, ప్రముఖ చరిత్ర పురావస్తు పరిశోధకుడు ప్రొఫెసర్ ఈమని శివనాగిరెడ్డి, డాక్టర్ బాలగొండ గంగాధర్‌లు అవార్డు గ్రహీతను అభినందించారు.

## పులివెందుల మున్సిపల్ కమిషనర్ పై శాఖపరమైన చర్యలు

**ఇంచార్జ్ కమిషనర్‌గా డి.సురేష్ బాబు**



**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందుల మున్సిపల్ కమిషనర్ రాముడు మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న మహిళా సిబ్బందిపై గత మూడు రోజుల క్రితం అనుచిత వ్యాఖ్యలు చేయడంతో, ఈ విషయాన్ని మహిళా సిబ్బంది ఉన్నతాధికారులకు, చైర్మన్ వరప్రసాలకు ఫిర్యాదు చేయడంతో, ఈ విషయాన్ని చైర్మన్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుళ్లగా ఇందుకు ఉన్నతాధికారులు విచారణ చేపట్టి కమిషనర్ రాముడు మహిళా సిబ్బంది పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు విచారణలో వెల్లడి కావడంతో కమిషనర్ పై రాష్ట్ర మున్సిపల్ ప్రత్యేక కార్యదర్శి అతనిపై సోమవారం శాఖ పర్యపైన చర్యలు తీసుకున్నారు. వెంటనే కమిషనర్ రాముడు విజయవాడలోని సిడిఎంఎ ఆఫీసు లో రిపోర్ట్ చేసుకోవాలని ఆదేశించడంతో, రాముడు వెంటనే విజయవాడకు బయలుదేరి వెళ్లారు. ఇన్చార్జ్ కమీషనర్‌గా మున్సిపల్ లో డి ఈగా పని చేస్తున్న సురేష్ బాబుకు అదనపు బాధ్యతలు అప్పగించినట్లు సమాచారం.

## వికసిత్ భారత్ పై అవగాహన సదస్సు

**ఎంపీడీవో వెంకటరమణయ్య**



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పుతో వికసిత్ భారత్ జీ రామ్ జీ స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ గ్రామం కార్యక్రమం పై అవగాహన సదస్సు నిర్వహించారు. సోమవారం మండల పరిధిలోని చిలమకూరు గ్రామంలో స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ గ్రామం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో వెంకటరమణయ్య హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్నికి వికసిత్ జీ రామ్ జీ పేరు పెట్టిందని గుర్తు చేశారు. కూలీలు 125 రోజులు పని దినాలను గురించి వివరించారు. కొత్త పథకం లక్ష్యలు అమలు విధానం, అభివృద్ధి పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శరత్ కుమార్, ఎంపీటీసీ సభ్యులు నవీన్ కుమార్, గ్రామ పంచాయతీ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## తొండూరు మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల భవనం సమస్య బీసీ సంక్షేమ శాఖ మంత్రి వద్దకు



**తొండూరు, మేజర్‌న్యూస్:** మహాత్మా జ్యోతి భాపూలే బీసీ గురుకుల పాఠశాల ( గర్ల్స్ ) ప్రస్తుత బాడుగ పాఠశాల భవనం వ్యవసాయ పొలాల్లో అనేక భద్రతా సమస్యలు కలిగించే ప్రాంతం లో ఉన్నందున పిల్లల భద్రత విషయంలో విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని ఆదివారంవిజయవాడలోని క్యాంప్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ మరియు జౌళి& వస్త్ర పరిశ్రమ శాఖ మంత్రివర్యులు శ్రీమతి ఎస్ సవిత ని సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకట రాములు కలిసి పాఠశాల సమస్యను వివరిస్తూ ప్రస్తుతం పాఠశాల భవనం వ్యవసాయ భూమిలో ఉన్నందున, పాములు మరియు ఇతర విష పురుగులు కూడా ఎక్కువగా పిల్లలని ఇబ్బంది పెడుతున్నాయని. ఈ పరిస్థితి పిల్లల ఆరోగ్యానికి మరియు భద్రతకు మరింత ప్రమాదకరంగా మారిందని.ఈ పాఠశాలలో ఇప్పటికే అటల మంది విద్యార్థినీలు ఇక్కడ విద్య ను అభ్యసిస్తున్నారు .రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు 2018 లో పాఠశాలను మంజూరు చేయడం జరిగినది .ఈ పాఠశాలను 2019 నుంచి బాడుగ భవనం వేంపల్లి లో నడుపుతున్నారు కానీ ఈ సంవత్సరం వేంపల్లి నుంచి కొన్ని కారణాల వాళ్ళ బాడుగ భవనం పులివెందుల కు మార్చడం జరిగినది .ఇక్కడ తరగతి గతి మరియు డార్మిటరీ ఒకే చోట ఉండడం వాళ్ళ, పిల్లలు పడుకోవడం కోసం చాల ఇబ్బందులు పడుతూ నేల పై పడుకుంటున్నారు. ఈ పాఠశాల కోసం, నూతన భవనం మల్లేల,తొండూరు మండల ప్రాంతంలో నిర్మాణం అసంపూర్తిగా నిలపబడి ఉంది. పాఠశాల నిర్మాణం ఇప్పటికే 90 శాతం పూర్తి అయినా కూడా నిరుపయోగంగా గత మూడు సంవత్సరాలుగా అలాగే ఉన్నదీ అసంపూర్తిగా ఉన్న నిర్మాణం పూర్తి చేసి భవనాన్ని ఇప్పించి. పిల్లలకు సురక్షితమైన నాణ్యమైన విద్య అందించేందుకు చొరవ తీసుకోవాలని కోరారు దీనిపై మంత్రి ఎస్ సవిత సానుకూలంగా స్పందించినట్లు తెలియజేశారు సమావేశంలో సిపిఐ రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వెల్మమ వారి పల్లెలో గొడవ



**పులివెందుల,మేజర్‌న్యూస్:** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని వెలమవారి పల్లె గ్రామంలో ఆదివారం రాత్రి రంగనాయకులు అంజిల మధ్య ఘర్షణ జరిగింది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి అంజి చేనులో గొర్రెలు మంద నిలపాలని రంగనాయకుల్ని కోరగా నేను నిలపను ఏం చేసుకుంటావో చేసుకో అని మాట మాట పెరగడంతో ఇరువురి మధ్య గొడవ జరిగింది ఈ గొడవలో ఇరువురికి గాయాలైనట్లు పోలీసులు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## దువ్వూరు పోలీస్ వారి ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు కంటి పరీక్షలు



**దువ్వూరు, మేజర్‌న్యూస్:** దువ్వూరు ఎస్ఐ ధనుంజయుడు ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించారు. సోమవారం దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ సురేష్ బాబు, పోలీస్ డిపార్ట్మెంట్ వారి ద్వారా ఆటో డ్రైవర్లకు కంటి కి సంబంధించిన ఆరోగ్య పరీక్షలు నిర్వహించడమైనది.ఈ కార్యక్రమం లో అప్తాలామిక్ ఆఫీసర్ చంద్రమౌళి, ఏఎస్ఐ భూషణం, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## గండబోయినపల్లి క్రికెట్ లీగ్ టోర్నమెంట్ ప్రారంభించిన కంభం నిరంజన్ రెడ్డి



కలికిరి మేజర్‌న్యూస్ : వాల్మీకిపురం మండలం గండబోయినపల్లి టోల్ ప్లాజా సమీపంలో సోమవారం ఉదయం ఆహ్లాదకరమైన వాతావరణంలోక్రికెట్ లీగ్ టోర్నమెంట్ ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి విచ్చేసిన ముఖ్య అతిథులు మొదటి రోజు ఆడే ఇరుజట్లను పరిచయం చేసుకొని స్నేహపూర్వక వాతావరణం లో క్రికెట్ మ్యాచ్లు నిర్వహించాలని కార్య నిర్వాహకులకు తెలిపారు. కంభం నిరంజన్ రెడ్డి వాల్మీకిపురం టిడిపి అధ్యక్షడుగా దామోదర్ రెడ్డి ఏఎంసి చైర్మన్ చంద్రమౌళి, చింతపర్తి సర్పంచ్ శేషాద్రి రెడ్డి,టీడీపీ సీనియర్ నాయకులు కేవి రెడ్డి,పులిసత్యనారాయణ రెడ్డి,అమర్నాథ్ రెడ్డి పాల్గొని క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంతో ఉత్సాహంగా ఉల్లాహంగా జరిగే ఈ జి. పి. యల్ క్రికెట్ టోర్నమెంట్ స్నేహ పూర్వక వాతావరణం లో జరిగేలా కార్య నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. క్రీడాకారులకు అన్ని రకాల ఏర్పాటు చేశారు.

## సరిపడా యూరియా అందుబాటులో ఉంచాం



మదనపల్లె,మేజర్‌న్యూస్ : రబీ 2025-26 గాను అన్నిపంటలకు అవసరమైన 18071 మెట్రిక్ టన్నుల యూరియా ఎరువు పంపిణీకి ప్రణాళిక చేయడమైందని అన్నమయ్య జిల్లా వ్యవసాయ అధికారి శివన్నారాయణ పేర్కొన్నారు.ఈ సందర్భంగా సోమవారం అయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాకి మొత్తం 10650 మెట్రిక్ టన్నుల అవసరం కాగా ఇప్పటికే 11787 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు అందుబాటులో ఉంచడం జరిగిందని మరియు ఈ డిసెంబర్ ఆఖరికి ఇంకనూ 2535 మెట్రిక్ టన్నుల అన్నమయ్య జిల్లాకి రానున్నదన్నారు.జనవరి నెల 5వ తేదీ నుండి రాబోయే 21 రోజులకుగాను 2535 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా,ప్రస్తుతం 3127 మెట్రిక్ టన్నులను యూరియాను,కో ఆపరేటివ్ సొసైటీలలో,రైతు సేవ కేంద్రాలలో,మార్క్ ఫెడ్ గోదాములలో,రిటైల్/హొల్ సేల్ మరియు కంపెనీ గోదాములలో రైతాంగానికి అందుబాటులో ఉంచామన్నారు.అన్నమయ్య జిల్లాలో ఇప్పటి వరకు ఎటువంటి ఎరువుల కొరత లేదని,దేశీయంగా ఉన్న అన్ని ఎరువుల కర్మాగారాలు ఉత్పత్తి చేయుచున్నదని,అలాగే విదేశాల నుండి కూడా అవసరమైన యూరియా దిగుమతులు సంతృప్తికరంగా ఉన్నవన్నారు.కనుక రాబోయే పంటకాలంలో కూడా యూరియాకు ఎటువంటి కొరత రాదని తెలియపరచడమైనదన్నారు.నూతనంగా రూపొందించిబడిన మరియు సాంకేతికంగా అభివృద్ధిపరచిన నానో యూరియా,నానో డీఏపీ ఎరువులను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని,ఇవి సాంప్రదాయ ఎరువులకు నూరుశాతం ప్రత్యామ్నాయంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వీటిని ప్రోత్సాహిస్తున్నాయన్నారు.కావున రైతులు ఎరువులను కొనుగోలు చేయునప్పుడు బస్తాపై ముద్రించిన ఎంఆర్పీ ధరలను చూసుకుని,దాని ప్రకారము పైకము చెల్లించి,తప్పనిసరిగా డీలరు నుండి రసీదు పొందాలన్నారు.

## స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ గ్రామంతో పారిశుద్ధ్య పనులు



**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ గ్రామం కింద ప్రతి గ్రామంలోనూ పారిశుధ్య పనులు చేపట్టినట్లు అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుబాబు, ఎంపీడీవో వెంకటసుబ్బారెడ్డి తెలిపారు. స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ గ్రామం కింద సోమవారం సర్పంచ్ రఘునాథ్ రెడ్డి అధ్యక్షతన గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ గ్రామం కింద ప్రతి గ్రామంలోనూ పారిశుద్ధ్య పనులు గుర్తించి రోజువారి చెత్త సేకరణ చేపట్టి తడి చెత్త పొడి పొడి చెత్త సేకరించడం జరుగుతుందన్నారు. చెత్త దిబ్బలను గుర్తించి వెంటనే తొలగించాలని తెలియజేశారు. ఉపాధి హామీ పథకానికి కొత్తగా వి ఇ జి రామ్ జి నామకరణం చేశారని కూలీలకు రోజువారి పని దినాలు 125 కల్పించినట్లు తెలిపారు.ఈ పథకం కింద చేపట్టిన పనులకు నిర్ణీత సమయంలో చెల్లింపులు జరుగుతాయన్నారు. తద్వారా శక్తివంతమైన నిరుద్యోగ భృతి కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకమునకు సంబంధించిన కరపత్రములను సదరు గ్రామసభనందు గ్రామ ప్రజలకు పంపిణీ చేశారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్యా.నా, రెడ్డి జవహర్, సాంకేతిక సహాయకులు పవన్ కుమార్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీధర్, సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కొత్త పాసు పుస్తకాలు పొంది తప్పు ఒప్పులను సరిదిద్దుకోండి



సంబేపల్లి మేజర్‌న్యూస్ : ప్రతి రైతు కొత్త పట్టాదారు పాసు పుస్తకాలు తీసుకొని అందులో తప్పు ఒప్పులు ఉంటే సరిదిద్దుకోవాలని తాసిల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని గుట్టపల్లి గ్రామంలో రెవెన్యూ గ్రామసభలు నిర్వహించారు. రైతులకు కొత్తగా మంజూరు అయిన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ జాయింట్ ఎల్పీఎంలను విభజించి సరి చేసుకోవాలన్నారు గుట్టపల్లి గ్రామానికి 380 పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరయ్యాయి అన్నారు రీ సర్వే కన్నా ముందు గుట్టపల్లి గ్రామంలో 416 సర్వే నెంబర్లు ఉన్నాయని ప్రస్తుతం1070 ఎల్ పి ఎం లను చేసినట్లు తెలిపారు. గ్రామం మొత్తం1592.44 ఎకరాలుగా విస్తీర్ణం ఉన్నట్లు తెలిపారు. డిప్యూటీ తహసిల్దార్ స్రవంతి ఆర్ ఐ శ్రీనివాస్ నాయక్ వీఆర్వో శంకరయ్య రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధి పనుల పై ముందస్తు ప్రణాళిక..ఏపీవో అంజనప్ప



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ జనవరి 5: 2026 లో విబి జీరామ్జీ పథకంలో ఉపాధి హామీ పనులు ఊపందుకోవాలని కూటమి నాయకులు టిడిపి అధ్యక్షడు రెడ్డప్పరెడ్డి, బిజెపి అధ్యక్షడు రమణ, జనసేన నాయకుడు ఎద్దుల నరసింహులు లు ఆకాంక్షంచారు. సోమవారం మండలంలోని 21 పంచాయతీలలో ఏపీవో అంజనప్ప సారధ్యంలో గ్రామసభలు విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సభలలో ఉపాధి హామీ 125 రోజులు పెంపు, ఉపాధి పనుల ముందస్తు ప్రణాళిక, ప్రతి కూలికి పని కల్పించడం, 20 47 వికసిత్ భారత్ లక్ష్యసాధన పై కూలీలకు అవగాహన కల్పించారు. ఈ గ్రామ సభలకు కార్యదర్శులు, వీఆర్వోలు, సచివాలయ అధికారులు, ఈసీ మహేష్, కంప్యూటర్ ఆపరేటర్ రమేష్,టి ఏ లు సుజాత, పుష్పకుమారి , భూదేవి, బాలగంగాధర్, క్షత్ర సహాయకులు,మండలంలోని సర్పంచులు, వార్డు సభ్యులు, అధికార కూటమి నాయకులు, మహిళా సంఘాలు, రైతులు, కూలీలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ



ములకలచెరువు, మేజర్‌న్యూస్: ములకలచెరువు మండలం నాయునిచెరువుపల్లి గ్రామపంచాయతీలో సోమవారం గ్రామసభ ఏర్పాటు చేసి, ప్రభుత్వం సరఫరా చేసిన పట్టాదారు పుస్తకాలను రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు రైతులకు భూమి పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తంబళ్లపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పోతుల సాయినాథ్ మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో జరిగిన భూ రీ సర్వేలో రైతుల భూముల వివరాలలో తప్పులు దొరలడం, పాస్ పుస్తకాలపై మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఫోటోలు ముద్ర కావడంతో, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత భూ సర్వేలలో దొర్లిన తప్పులను సవరిస్తూ, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఫోటోను తొలగించి ప్రభుత్వ రాజముద్రను ముద్రించిన నూతన పట్టాదార్ పాస్ పుస్తకాలను రైతులకు అందజేస్తున్నట్లు తెలిపారు. తాసిల్దార్ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ మండలంలో భూ సర్వే జరిగిన గ్రామాలలో గ్రామ సభలు ఏర్పాటు చేసి పట్టాదార్ పాస్ పుస్తకాలను రైతులకు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంధ్యా జనార్దన్ రెడ్డి, ఎంపిటిసి వెంకటరమిరెడ్డి, వీఆర్వో రెవెన్యూ సిబ్బంది, రైతులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి పేదల వైద్యానికి భరోసా



**పెద్దమండ్యం,మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి సహాయనిధి పేదప్రజల వైద్యానికి భరోసా అని పెద్దమండ్యం మండల టిడిపి అధ్యక్షడు జిట్టా వెంకటరమణ పేర్కొన్నారు.సోమవారం అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లె పట్టణంలోని టిడిపి రాజంపేట పార్లమెంట్ కార్యాలయం నందు సీఎంఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి జిట్టా వెంకటరమణ హాజరై పెద్దమండ్యం మండలం,వెలిగల్లు గ్రామానికి చెందిన మల్లమ్మకి రూ.50,315,ఎర్రంరెడ్డికి 18,000 చెక్కులను తంబళ్లపల్లి అబ్జర్వర్ పొలంరెడ్డి దినేష్ రెడ్డి ఆదేశాల మేరకు ఆయన అందజేశారు.ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ పెద్ద జబ్బుల బారినపడి బయట రాష్ట్రాల్లో కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం చేసుకున్న వారికి ఆ బిల్లులతో దరఖాస్తు చేసుకుంటే వారు వైద్యానికి చేసిన ఖర్చులో సగం బాధితులు ఖాతాలోకి జమ చేయడం జరుగుతుందన్నారు.ప్రజల సంక్షమం,రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలన సాగిస్తున్నారని కొనియాడారు. అవికే నాయక్ తాండా సర్పంచ్, రాజంపేట పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షలు నటరాజ్ నాయక్,వెలిగల్లు సాంబ, పాపేపల్లి అధ్యక్షలు పెద్దన్న, వెలిగల్లు గ్రామ అధ్యక్షలు రామాంజులు, రాజంపేట పార్లమెంట్ మీడియా కో-ఆర్డినేటర్ మైసూర్ శ్రీనివాసులు యాదవ్, పాపేపల్లి మాజీ సర్పంచ్ ఖాదర్ బాషా,భరత్ పాల్గొన్నారు.

## స్వచ్ఛ సంక్రాంతి గ్రామసభ కార్యక్రమం



సిద్దవటం మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో గ్రామం పరిశుభ్రంగా పెట్టుకునేందుకు స్వచ్ఛ సంక్రాంతి గ్రామసభ ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని గ్రామ పరిశుభ్రంగా పెట్టుకునేందుకు ప్రతి ఒక్కరూ తోడ్పడాలని సంక్రాంతి పండుగ రోజున ప్రతి ఒక్కరూ మన గ్రామాన్ని పరిశుభ్రంగా పెట్టుకొని ఆదర్శంగా నిలపాలని తెలిపారు మండలంలోని భాకరాపేట గ్రామ సచివాలయంలో సోమవారం గ్రామ సర్పంచ్ తుర్ర చిన్నక్క అద్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో సంక్రాంతి పండుగ ప్రతి ఒక్కరు ఆనందంగా ఆయా గ్రామాల్లో జరుపుకోవడానికి గ్రామాలు పరిశుభ్రంగా పెట్టుకునేందుకు స్వచ్ఛ సంక్రాంతి గ్రామసభ ఏర్పాటుచేసి ప్రజలకు అవగాహనకల్పించారు ఈ సందర్భంగా సర్పంచ్ తుర్ర చిన్నక్క మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అన్ని సామాజిక వర్గాల ప్రజలు ఎంతో ఆనందంగా జరుపుకునే పండుగ సంక్రాంతి పండుగ అని ప్రతి ఒక్కరూ గ్రామం పరిశుభ్రంగా పెట్టుకొని ఆదర్శంగా నిలపాలని ఆమె తెలిపారు రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వహణ కార్యదర్శి కాడే శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ గ్రామ సచివాలయ సిబ్బంది ప్రతి ఒక్కరూ అందుబాటులో ఉంటూ సర్పంచ్ ఆధ్వర్యంలో సమస్యలు పరిష్కారం చేస్తున్నారని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక గ్రామాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్వచ్ఛ సంక్రాంతి పేరుతో గ్రామసభలు ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరూ,గ్రామాలు పరిశుభ్రంగా పెట్టుకునేందుకు అవగాహన కల్పించిన పట్ల ప్రజలు హర్షిస్తున్నారని గత ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధికి సహకరించలేదని కేంద్ర ప్రభుత్వం సహాయంతో రాష్ట్రానికి ప్రత్యేక నిధులు తీసుకొచ్చి రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కష్టపడుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంత్రి లోకేష్ బాబు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఉపాధి హామీ పథకంలో కూలీల పనులు చేసినందుకు పని దినాలు పంచి వారికి ఉపాధి చూపించడం పట్ల ఎన్నో కుటుంబాలకు ఒక ఆసరాగా ఎన్డీఏ ప్రభుత్వం కల్పించిందని తెలిపారు ఉపసర్పంచ్ ప్రతినిధి నాగం నరసింహారెడ్డి మాట్లాడుతూ మనందరం గొప్పగా జరుపుకునే పండుగ సంక్రాంతి పండుగ అని స్వచ్ఛ సంక్రాంతి గ్రామసభ ఏర్పాటు చేసి గ్రామాన్ని పరిశుభ్రంగా పెట్టుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో గ్రామసభలు ఏర్పాటు చేయడం సంతోషకరమని ప్రతిరోజు గ్రామంలో పారిశుధ్య కార్మికులు గ్రామాన్ని పరిశుభ్రంగా పడుతున్నారని చెత్త సేకరణలో భాగంగా ప్రతి ఒక్కరు గ్రీన్ అంబాసిడర్ వాహనంలో చెత్త వెయ్యాలని గ్రామస్తులకు తెలిపారు. వికసిత్ భారత్, జి రాంజీ పేరుతో నామకరణం చేసి ఉపాధి హామీ కూలీలకు కూలీల పని దినాలు 125 రోజులు పెంచడం పట్ల ఉపాధి హామీ కూలీలకు ఎంతో ఊరట కల్పించి వారికి ఉపాధి కల్పించడం పట్ల దేశ ప్రధాని, నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ శ్రీధర్, పార్లమెంట్ ఉపాధ్యక్షులు పుత్త రామచంద్రయ్య, సర్పంచ్ ప్రతినిధి, తుర్ర ప్రతాప్ నాయుడు, ఫీల్డ్ అసిస్టెంట్ పుల్లయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు

సూర్య
www.suryaa.com
KADAPA
కడప జిల్లా
మంగళవారం
06 జనవరి 2026

## టి.కమ్మపల్లెలో సామాజిక తనిఖీ గ్రామసభ



**పుల్లంపేట, మేజర్‌న్యూస్ :** పుల్లంపేట మండలం టి.కమ్మ పల్లి గ్రామ పంచాయతీకి సంబంధించిన 2024-25 ఆర్థిక సంవత్సరంలో జరిగిన ఉపాధి హామీ పనులులో భాగంగా శ్రామికులకు సక్రమంగా వేతనాలు అందాయా లేదా జరిగిన పనులు గ్రామానికి ఉపయోగకరంగా ఉన్నాయా లేదా తదితర అన్ని అంశాలపై గత ఐదురోజులుగా ఉపాధి హామీ ఎస్.ఆర్.పి.జి.తిరుమలేష్,డి.ఆర్.పి సురేష్, జే.ఈ శివశంకర్ రెడ్డి,వి.ఎస్.ఏ నవీన్ తో కలసి టి.కమ్మపల్లి పంచాయతీలో జరిగిన ఉపాధి హామీ పనులను పరిశీలించి శ్రామికులను,గ్రామ ప్రజలను పిలిచి అందరి సమక్షంలో ఏర్పాటుచేసిన గ్రామసభలో జి. తిరుమలేష్,సురేష్ పనుల గురించి, శ్రామికుల వేతనాలుగురించి ప్రజలు ఈ పనులపై సంతృప్తి చెందారా లేదా అని అడిగి ఫీల్డ్ అసిస్టెంట్లు ప్రజలతో మేమేకమై నాణ్యమైన పనులను, ప్రజలకు ఉపయోగపడే విధంగాచేయాలని కోరారు.జి. ఎస్.డబ్ల్యు.ఎస్.డిటి ఎంపీడీవో లక్ష్మపతి మాట్లాడుతూ ఉపాధి హామీలో వచ్చే ప్రతి స్కీమును ప్రజలు ఉపయోగించుకోవాలని అలాగే ఉపాధి హామీ పనులలో నాణ్యతను చూపించాలని తెలిపారు.మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు మాట్లాడుతూ జాబ్ కార్డు లేని వారికి కొత్తగా జాబ్ కార్డులు అందేటట్లు చేయాలని, వీలైనంతవరకు ఎక్కువ మంది శ్రామికులను భాగస్వాములుగా చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్ ను కోరారు.

## కదిరి శ్రీ లక్ష్మ నరసింహ స్వామి ఆలయానికి రూ 60 వేలు విలువ గల రేకులు వితరణ..



పెద్ద తిప్ప సముద్రం. మేజర్ న్యూస్: పెద్దతిప్ప సముద్రం మండలం మల్లెల గ్రామ పంచాయతీలోని గొందిపల్లి గుట్టలో వెలిసిన కదిరి శ్రీ నరసింహ స్వామి ఆలయానికి రేకుల షెడ్ నిర్మాణానికి సంబంధించి మండలంలోని సంపతి కోట గ్రామ పంచాయతీకి చెందిన వైఎస్సార్సీపి యువ నాయకులు మాచిరెడ్డి ఉమా శంకర్ రెడ్డి రూ 60 వేలు విలువ గల రేకులను వితరణ చేసినట్లు ఆలయ నిర్వహకులు శేషగిరి స్వామి తెలిపారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి యువ నాయకులు మాచిరెడ్డి ఉమాశంకర్ రెడ్డి మాట్లాడుతూ కదిరి శ్రీ లక్ష్మనరసింహస్వామి ఆలయం అభివృద్ధికీ తన వంతు విరాళంగా రేకులను వితరణ చేశానని అలాగే గతంలో కూడా తమ గ్రామపంచాయతీలో ఆలయాల అభివృద్ధి కోసం అనేక సార్లు సహాయ సహకారాలు అందించానని భవిష్యత్తులో కూడా దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా కదిరి శ్రీ లక్ష్మనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి మాచిరెడ్డి ఉమా శంకర్ రెడ్డి ఆలయ ఆవరణంలో రేకుల షెడ్డు నిర్మాణం కోసంరూ 60 వేల విలువగల రేకులను వితరణ చేశారని అలాగే ఇంకా దాతలు ముందుకొచ్చి ఆలయనికి విరాళాలు ఇచ్చి ఆలయ అభివృద్ధికి తోడ్పడాలని శేషగిరి స్వామి కోరారు.

## వికసిత్ భారత్ పరిశుభ్రత



**పీలేరు మేజర్‌న్యూస్ :** గ్రామ పంచాయతీలలో మార్పులు తీసుకొస్తూ కూటమి ప్రభుత్వం నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని వికసిత్ భారత్ పరిశు భ్రత పేరుతో క్షత్రస్థాయిలో స్వచ్ఛభారత్ పంచాయతీలుగా తీర్చి దిద్దాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పీలేరు పంచాయతీ కార్యదర్శి బ్రహ్మానంద రెడ్డి అన్నారు. పంచాయతీ కార్యాలయంలో కూటమి శ్రేణులు, సచివాల సిబ్బంది, పంచాయతి కార్మికులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల పరిశుభ్రత కోసం ప్రత్యేక గ్రామసభలు నిర్వహించనున్నారని చెత్తరహిత గ్రామపంచాయతీ అనే ప్రధాన లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. గ్రామంలో ఉన్న శాశ్వత సమస్యలకు పరిష్కారం కోసం ప్రజల భాగస్వామ్యంతో శాశ్వత స్వక్షతకు ప్రభుత్వం ఈ కార్యక్రమం తీసుకొచ్చినట్లు ఆయన తెలిపారు కార్యక్రమంలో పీలేరు ఏఎంసీ చైర్మన్ పురం రామమూర్తి,మాజీ జడ్పిటిసి రెడ్డి భాష, మాజీ మండల అధ్యక్షులు ఎన్ అమర్నాథ్ రెడ్డి, ప్రముఖ నేత పోలిశెట్టి సురేంద్ర, (సాపల సూరి) దేవి రెడ్డి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హెచ్.సి.ఎల్ గువితో మిట్స్ ఏఐ,ఎంఎల్ విభాగం అవగాహన ఒప్పందం

### యూనివర్శిటీ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్ వెల్లడి

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలో గల మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్) విభాగం వారు సోమవారం చెన్నైకి చెందిన ప్రముఖ స్కిల్ డెవలప్‌మెంట్ సంస్థ హెచ్.సి.ఎల్ గువితో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్ తెలిపారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్.వినోద్,హెడ్ - ఇనిస్టిట్యూషన్ బిజినెస్,వి.లక్ష్మణ నారాయణన్,సీనియర్ మేనేజర్,హెచ్.సి.ఎల్ గువి కంపెనీ వారు డాక్టర్ రామనాథన్ లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్.వినోద్ మాట్లాడుతూ ఈ ఒప్పందం ద్వారా అకడమిక్ అధ్యయనం మరియు పరిశ్రమ అవసరాల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గిస్తూ విద్యార్థులకు ప్రాక్టికల్ స్కిల్స్,ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం మరియు వాస్తవ ప్రపంచ సమస్యలను పరిష్కరించే సామర్థ్యాన్ని పెంపొందించడానికి శిక్షణా తరగతులు ప్రారంభించనున్నట్లు తెలిపారు.ఇంజనీరింగ్ మూడవ సంవత్సరం సి.ఎస్.ఈ,ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్,మెషిన్ లెర్నింగ్,నెట్వర్క్స్ విద్యార్థులకు ప్రస్తుత ఆధునిక టూల్స్,ప్లాట్‌ఫార్మ్స్ మరియు పరిశ్రమలో అమలులో ఉన్న ఉత్తమ పద్ధతులపై 40 రోజుల పాటు యూనివర్సిటీ నందు శిక్షణ ఇవ్వనున్నారు.ఈ శిక్షణ



విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాలు,ఉద్యోగ యోగ్యత,అలాగే ఇంటర్న్‌షిప్స్ మరియు ప్లేస్‌మెంట్స్‌కు అవసరమైన సిద్ధతను మరింత మెరుగుపరుస్తుందన్నారు.ఈ ఒప్పందం పరిశ్రమఉవిద్యా సంస్థల మధ్య సహకారాన్ని బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ఒప్పంద పత్రాలపై కంపెనీ హెడ్ ఎస్.వినోద్ మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్ సంతకాలు చేశారు.ఈ కార్యక్రమంలో హెడ్- ట్రైనింగ్ అండ్ ప్లేసెమెంట్స్ డి.వేణుగోపాల్ చౌదరి,విభాగాధిపతులు డాక్టర్ ఎస్.పద్మ,డాక్టర్ ఆర్.కల్పనా,అసిస్టెంట్ డైరెక్టర్ - ఇండస్ట్రీ రిలేషన్స్ డాక్టర్ పి.ఎమ్ బాలాజీ,కో-ఆర్డినేటర్స్ డాక్టర్ ఆర్.రామ్ ప్రియా,శాయిజ్ అహమ్మద్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామ వికాసానికి పరిశుభ్రత ఎంతో అవసరం : రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు

**వీరబల్లి,మేజర్‌న్యూస్ :** పరిశుభ్రతతో పర్యావరణం భద్రం గా ఉంటుందని రాజంపేట టీడీపీ ఇంచార్జి చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు.సోమవారం రాజంపేట నియోజకవర్గ పరిధిలోని వీరబల్లి మండలం స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటిలోని చెత్తను బయటపడేసినట్లే ఊరిలోని చెత్తను చెత్త కుండీలో వేయాలనీ, పార్టీలకతీతంగా ప్రజలందరికీ సంక్షమ పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం రాష్ట్రంలో కొనసాగుతుందని, గ్రామం బాగుంటే పర్యావరణం బాగుంటుంది,పర్యావరణం బాగుంటేనే జీవితం ఆరోగ్యకరంగా ఉంటుందనీ, సంక్రాంతికి ప్రతి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచి స్వచ్ఛ సంక్రాంతిని ఆనందంగా జరుపు కొందాం అని, మన ఊరు మన శుభ్రత అనే నినాదంతో ప్రతి ఒక్కరూ స్వచ్ఛ సంక్రాంతికి సహకరించాలన్నారు. ప్రతిరోజు పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తే భవిష్యత్తు ఆరోగ్యమయం గా ఉంటుందని, ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా




అధికారులు పనిచేయాలనీ, ప్రభుత్వ ఆదేశాలతో పని చేస్తున్న అధికారులకు ప్రజలు పూర్తి మద్దతు అందించాలనీ, ఉపాధి హామీ పథకం ద్వారా పని దినాలను 125 రోజులు పెంచిన ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందని ఆయన తెలియజేశారు.

# వైకాపా నేతలకు రాయలసీమ ప్రాజెక్టులపై అవగాహన లేదు

### - నిస్సార్ అహమ్మద్ విమర్శలు అర్థరహితం - రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పఠాన్ ఖాదర్ ఖాన్

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులపై సరైన అవగాహన లేకుండా వైసిపి నాయకులు మాట్లాడటం దురదృష్టకరమని రాజంపేట పార్లమెంటు ప్రధాన కార్యదర్శి,రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ పఠాన్ ఖాదర్ ఖాన్ ఘాటుగా విమర్శించారు.రాజంపేట పార్లమెంటు కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మదనపల్లెకు చెందిన వైసిపి నాయకులు అజ్ఞానంతో మాట్లాడుతున్నారని,ముఖ్యంగా నిస్సార్ అహమ్మద్‌కు ప్రాజెక్టులపై కనీస అవగాహన కూడా లేదని ఎద్దేవా చేశారు.రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల దుస్థితికి నాటి వైసిపి ప్రభుత్వం,మాజీ సీఎం జగన్‌మోహన్ రెడ్డే కారణమని ఆరోపించారు.కేంద్ర ప్రభుత్వ అనుమతులు లేకుండానే స్వార్థ ప్రయోజనాల కోసం ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు.ప్రజలు తిరస్కరించినప్పటికీ ఇంకా బుద్ధి రాలేదా అంటూ మండిపడ్డారు.మీ నీచమైన పాలన ఫలితంగానే వైసిపి పార్టీ నేడు 11 సీట్లకే పరిమితమైందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు.పార్టీ ఉనికిని కాపాడుకోవడానికే సీఎం చంద్రబాబు నాయుడుపై అవాస్తవ ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు.అభివృద్ధి,సంక్షమాన్ని సమతుల్యంగా అందిస్తున్న ఏకైక సీఎం చంద్రబాబు నాయుడేనని కొనియాడారు.హంద్రీ - నీవా ప్రాజెక్టులకు నీరు అందించిన ఘనత కూడా చంద్రబాబు నాయుడిదేనని



కొనియాడారు.నిస్సార్ అహమ్మద్ అజ్ఞానంతో మాట్లాడుతున్నారని,ఇతర వైఎస్ఆర్సీపీ పార్టీ నాయకులు ఏమి మాట్లాడుతున్నారో వారికే తెలియడం లేదని ఎద్దేవా చేశారు.ప్రతిపక్షంగా అభివృద్ధి కోసం సూచనలు ఇవ్వాలని,అనవసర ఆరోపణలతో దిగజారవద్దని హితవు పలికారు.ఇలాగే మాట్లాడితే ప్రజలు కూడా తిరగబడతారు.ఈ సమావేశంలో పార్లమెంటు అధికార ప్రతినిధులు ఎస్.ఎం.రఫీ,విజయమ్మ,జిల్లా ఉపాధ్యక్షుడు మోహన్ రెడ్డి,ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు నాగూర్ వలి,పార్లమెంటు తెలుగుయువత ప్రధాన కార్యదర్శి అయూబ్,నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బావజాన్ తోపాటు టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అద్భుతం. అద్భుతం.. రాజంపేట

**రాజంపేట మేజర్‌న్యూస్ :** అద్భుతం ఈ దృశ్యం. ఇది రాజంపేట పట్టణం పోలి చెరువు వద్ద సోమవారం పరిస్థితి. ఒకపక్క పొగమంచు, మరోపక్క నింగిలో ఒక సూర్యుడు, చెరువులో మరో సూర్యుడు. మహానగరం హైదరాబాద్ ట్యాంక్ బండ్ వద్ద కూడా అప్పుడప్పుడు ఇలాంటి దృశ్యాలు కనిపిస్తాయి. అయితే రాజంపేట ను జిల్లా కేంద్రం చేయడంలో ప్రభుత్వం విఫలం అయింది అలాగే. రాజంపేట జిల్లా కేంద్రం అంటే జిల్లా అధికారులకు ఇక్కడికి వచ్చే వారికి ఎంతో ఆహ్లాదకరాన్ని ఇచ్చేది. రాజంపేటకు చుట్టుపక్కల చెయ్యేరు నది ప్రవహిస్తోంది. ఇది కూడా సెలవు దినాల్లో జిల్లా అధికారులకు, ఇతర అధికారులకు, ప్రజలకు ఎంతో ఆహ్లాదాన్ని కలిగించేది. అంతా మిస్ అయ్యారు అని రాజంపేట ప్రజలు అనుకుంటున్నారు.



# సమాచార హక్కు చట్టంపై అవగాహన కలిగి ఉండాలి



**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందులలోని ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాలలో సమాచార హక్కు చట్టం 2005 పై అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం 2005 యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు మరియు కళాశాల సిబ్బందికి ఇంచార్జ్ స్టూడెంట్ ఆక్టివిటీ అధికారి డాక్టర్ రాజేష్ తెలియజేశారు. సమాచార హక్కు చట్టంలో ఉన్న వివిధ నిబంధనల గురించి తెలుసుకుని, దానిని వారి అవసరాలకు అనుగుణంగా ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ కళాశాల స్టూడెంట్ ఆక్టివిటీ అధికారి డాక్టర్ రాజేష్, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు

**కడప టౌన్, మేజర్‌న్యూస్:** స్వామి వివేకానంద జన్మదినోత్సవం, సంక్రాంతి వేడుకల్లో భాగంగా నేషనల్ యూత్ డే పురస్కరించుకొని జిల్లాలోని యువతకు జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు భారత ప్రభుత్వం, యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రితవ్య శాఖ, మై భారత్ కేంద్ర (నెహ్రూ యువ కేంద్ర) జిల్లా యువ అధికారి ప్రదీప్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలో స్థానిక కడప మున్సిపల్ స్టేడియంలో ఈనెల 10 వ తేదీన ఉదయం 8 గంటల నుండి జరుగుతాయని ఇందులో గెలుపొందిన విజేతలకు నగదు బహుమతి, ప్రశంస పత్రం,మొమెంటో అందజేస్తామని కావున జిల్లాలోని 15 నుంచి 29 లోపు ఉన్న యువ క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ప్రతిభ ను మెరుగు చేసుకోవాల్సిందిగా ఆయన తెలిపారు ఇతర వివరములకు 9398391912 అనే మొబైల్ నెంబర్‌ని సంప్రదించవచ్చు అన్నారు

## అంబేద్కర్ గురుకుల విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

### లేకపోతే కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా
### ఆర్ఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రశాంత్..




**కడప మేజర్‌న్యూస్ :** నందలూరు మండలం ఆడుపూరులోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ (ఆర్ఎస్‌యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తొండంనాటి ప్రశాంత్ డిమాండ్ చేశారు, ఆర్ఎస్‌యు ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో డీసీడీవోకు వినతిపత్రం అందజేశారు, ఈ సందర్భంగా విలేకరుల ద్వారా ప్రశాంత్ మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో విద్యార్థులతో గొడ్డు చాకిరీ చేయించటం దారుణమని విమర్శించారు, ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులతో తెల్లవారుజామున 3 గంటల నుంచే 1300 పూరీలు చేయిస్తూ తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు, అంతేకాకుండా విద్యార్థులకు కడుపునిండా భోజనం కూడా పెట్టడం లేదన్నారు, స్థానికంగా పనిచేస్తున్న ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల అసభ్యకరంగా మాట్లాడుతూ విచ్చలవిడిగా కొడుతున్నారని తెలిపారు, దాదాపు 550 మంది విద్యార్థులు చదువుతున్న పాఠశాలలో తాగునీటికి మినరల్ వాటర్ సౌకర్యం కూడా కల్పించలేదన్నారు, పాఠశాల ప్రాంగణంలోకి కుక్కలు, ఆవులు, పందులు తిరగడం వల్ల పరిసరాలు అపరిశుభ్రంగా మారి విద్యార్థులు అనారోగ్యాలకు గురవుతున్నారని పేర్కొన్నారు, తరగతి గదుల్లోనే విద్యార్థులతో శుభ్రపరిచే పనులు చేయించటం అత్యంత అమానుషమని ఆవేదన వ్యక్తం చేశారు, వర్కర్లు చేయాల్సిన పనులను విద్యార్థులపై మోపుతుంటే ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు ఏం చేస్తున్నారో అర్థం కావడం లేదని అన్నారు, విద్యార్థులను చూడటానికి వచ్చిన తల్లిదండ్రులతో సెక్యూరిటీ సిబ్బంది అసభ్యకరంగా మాట్లాడటం, దుర్భాషలాడటం చాలా బాధాకరమని తెలిపారు, ఆర్ఎస్‌యు ఆధ్వర్యంలో విద్యార్థులతో నిర్వహించిన సమావేశంలో ఈ విషయాలు తమ దృష్టికి వచ్చాయని, వెంటనే సమస్యలు పరిష్కరించకపోతే ప్రిన్సిపల్‌ను సస్పెండ్ చేయాలంటూ రాబోయే రోజుల్లో కలెక్టర్ కార్యాలయం ఎదుట భారీ ఎత్తున ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో ఆర్ఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షుడు కొండయ్య యాదవ్, కడప నగర అధ్యక్షుడు గురుమోహన్, చత్రపతి, జస్వంత్, వంశీ, భాషా తదితరులు పాల్గొన్నారు..

## ఎస్.ఎస్.జె.ఐ.సి.హెచ్ఆర్సీ వెబ్ సైట్ ఆవిష్కరణ




**కడప టౌన్, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరు మానవ హక్కుల రక్షణ చట్టాల గురించి తెలుసుకోవాలి కౌన్సిల్ ప్రతినిధులు సూచించారు.సోమవారం నగరంలో ఉన్న షేర్ సోషల్ జస్టిస్ ఫర్ ఇంటర్నేషనల్ సివిల్ అండ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కార్యాలయం లో కౌన్సిల్ వెబ్ సైట్ ను అతిధుల, నగర ప్రముఖులు సమక్షంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంకు సభ అధ్యక్షులుగా కౌన్సిల్ ప్రతినిధి సయ్యద్ షాహాబుద్దీన్ వ్యవహరించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధులుగా కౌన్సిల్ చైర్మన్ షేక్ అలిషేర్, జన వికాస్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం. డి తాహిర్, కారుణ్య వృద్ధాశ్రమం వ్యవస్థాపకరాలు అనూష,కౌన్సిల్ ప్రతినిధి గఫూర్, యాక్సిస్ మాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్ డిప్యూటీ మేనేజర్ గౌస్ బాషా లు పాల్గొన్నారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణే తమ ధ్యేయమని మానవ హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, మానవ హక్కుల పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉంటేనే సమాజంలో న్యాయం జరుగుతుందన్నారు.ప్రజలకు ఏ సమస్య ఉన్న అధికారుల దగ్గర న్యాయం జరగక పోయినపుడు తమ కౌన్సిల్ ను సంప్రదించాలన్నారు. వెబ్ సైట్ ద్వారా అయినా సంప్రదించ వచ్చున్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు అఖిల, షబానా, మహేనూర్ తదితరులు పాల్గొన్నారు.

## జిలానీ భాష ఆరోగ్యంగా తిరిగి రావాలని ప్రార్థనలు



కడప టౌన్, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ జిలాని భాష గారు ఈనెల రెండో తేదీన బ్రెయిన్ స్ట్రోక్ తో తీవ్ర అనారోగ్యానికి గురి కావడం జరిగింది, ప్రస్తుతం ఆయన హైదరాబాద్ లోని కిమ్స్ హాస్పిటల్ లో ఎంఐసియు లో వెంటిలేటర్ మీద చికిత్స పొందుతున్నారు. ఆయన ఆరోగ్యం ఆందోళనకర పరిస్థితిలో ఉన్నది, ఈ పరిస్థితి నుంచి బయటపడి కోలుకొని తిరిగి పూర్తి ఆరోగ్యంతో రావాలని ఆయన శ్రేయోభిలాషులు తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ నాయకులు లయన్ ఖాదర్ బాషా మరియు 39వ డివిజన్ ఇంచార్జ్ ఆరీఫుల్లా వారి ఆధ్వర్యంలో సోమవారం నాడు కడప నగరం మోచంపేటలోని శ్రీ హజరత్ రఖీబ్ షావలి దర్గాలో ప్రత్యేకమైన ప్రార్థనలు చేసినారు. ఈ కార్యక్రమంలో అక్బర్ అలీ హబీబ్ నూరుల్లా అబ్దుల్లా ముసావర్ మస్తాన్ శివమణి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## పూజల పేరుతో నగలు, నగదు అపహరణ

### - న్యాయం చేయాలని ఎస్పీకి బాధితుల ఫిర్యాదు



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : పూజపేరుతో నగలు,నగదు దోచుకుని తమకు అన్యాయం చేశారంటూ బాధితులు సోమవారం జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లికి ఫిర్యాదు చేశారు.బాధితుల ఫిర్యాదు మేరకు మదనపల్లి మండలం,బసినికొండకు చెందిన వెంకటేశ్వర శాస్త్రి అలియాస్ ఉంగరాల స్వామి కేదారేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించాడు.ఇందులో పూజ చేస్తే శుభం కలుగుతుందని జనాలను నమ్మించాడు.అంతేకాకుండా ఆలయంలో బంగారు,నగదు పెట్టి 42 రోజులు పూజ చేస్తే అంతకంత సంపాదించుకునే స్థోమత కలుగుతుందని భక్తులకు నమ్మకం కలిగించాడు.ఈ క్రమంలో మదనపల్లె,పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు నమ్మి స్వామి వద్దకు సుమారు 3 కిలోల బంగారు,రూ.కోటి నగదు ఇచ్చారు.వీటిని పూజలో పెట్టి 42 రోజులు పూజచేసిన తర్వాత ఎవరి సొత్తు వారికి ఇస్తామని నమ్మబలికాడు.ఈ నేపథ్యంలో రెండు నెలల క్రితం వెంకటశాస్త్రికి అస్వస్థకు గురై బెంగుళూరు ఆస్పత్రికి వెళ్లి మృతి చెందాడు.దీంతో భక్తులు ఆందోళనకు గురై తమ బంగారు నగలు ఇవ్వాలని అతని కుమార్తె శైలజను అడిగారు.అయితే ఆమె ప్రస్తుతం తాము ముట్టులో ఉన్నామని,ఇప్పుడు ఇస్తే అరిష్టం కలుగుతుందని,మీ సొమ్ము మీకు ఖచ్చితంగా చేర్చుతామని భక్తులకు శైలజ నమ్మకం కలిగించింది.ఇదే అదునుగా భావించి రెండు రోజుల వ్యవధిలో శైలజ ఆమె కుమారుడు తరుణ్ రెడ్డి మూడు కిలోల బంగారు,రూ.కోటి నగదుతో పరారైపోయారు.దీంతో నమ్మి మోసపోయామని భావించిన బాధితులు లావణ్య,సునీత,రామ్మూర్తి,గోపాల్ తదితరులు సోమవారం జిల్లా ఎస్పీని కలిసి తమకు అన్యాయం జరిగిందని న్యాయం చేయాలని ఫిర్యాదు చేశారు.దీంతో ఎస్పీ సమగ్ర విచారణ జరిపి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

## నేటి సూర్య దినపత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరణ




**లింగాల, మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని లింగాల పోలీస్ స్టేషన్ ఆవరణంలో నేటి సూర్య దినపత్రిక నూతన క్యాలెండర్‌ను ఎస్సై జగదీశ్వర్ రెడ్డి చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, "సూర్యుడు ఎంత ఉదయాన్నే ఉదయిస్తాడో, అంతకుమునుపే ఉదయాన్నే ప్రజల ముందుకు వస్తున్న సూర్య నేటి దినపత్రిక అని ఆయన కొనియాడారు. అలాగే ప్రతి దినము ప్రజలకు నిజమైన సమాచారం అందిస్తూ, సమాజ హితం కోసం నిరంతరం పనిచేస్తున్న దినపత్రికగా నేటి సూర్య దినపత్రిక ప్రత్యేక గుర్తింపు పొందిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్య నేటి దినపత్రిక ప్రతినిది తోట సాయినాథరెడ్డి, ఏ ఎస్సై నాగేశ్వర్ రెడ్డి, పాల్గొన్నారు.

## లింగాల మండలంలో నేటి సూర్య దినపత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**లింగాల,మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని ఎమ్మార్వో కార్యాలయంలో సూర్య నేటి దినపత్రిక నూతన క్యాలెండర్‌ను ఎమ్మార్వో నరేంద్ర,చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో నరేంద్ర,మాట్లాడుతూ, "సూర్యుడు ఎంత ఉదయాన్నే ఉదయిస్తాడో, అంతకంటే ముందుగానే ప్రజల ముందుకు సూర్యుడిలా వెలుగులు ప్రసరిస్తూ వార్తలను అందిస్తున్న దినపత్రిక సూర్య నేటి దినపత్రిక" అని ప్రశంసించారు. ప్రజల సమస్యలు, గ్రామీణ ప్రాంతాల వాస్తవ పరిస్థితులను నిజాయితీగా, నిస్సంకోచంగా వెలుగులోకి తీసుకువచ్చే దినపత్రికగా నేటి సూర్య దినపత్రిక ప్రత్యేక గుర్తింపు సంపాదించిం దని తెలిపారు. ప్రజలకు బాధ్యతాయుతమైన సమాచారాన్ని అందించడంలో ఈ పత్రిక ముందుంటోందని అన్నారు.ఈ కార్యక్రమంలో సూర్య నేటి దినపత్రిక ప్రతినిధులు తోట సాయినాథరెడ్డి, ఆర్ఐ గంగాధర్ యాదవ్, మండల సర్వే పార్వతి, వీఆర్వో మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

## కమలాపురం ఇంచార్జ్ సీఐగా దస్తగిరి



**కమలాపురం మేజర్‌న్యూస్ :** కమలాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ మోహన్ వైద్య కారణాలతో మెడికల్ లీవ్‌లో ఉన్న నేపథ్యంలో ఇంచార్జ్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా దస్తగిరి సోమవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు, ఈ సందర్భంగా సీఐ దస్తగిరి మాట్లాడుతూ చట్టపాలనను కట్టుదిట్టంగా అమలు చేస్తూ, ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తాం అన్నారు, నేరాలకు ఎలాంటి తావు లేకుండా శాంతి భద్రతలను పరిరక్షస్తాం ప్రజలు పోలీస్ శాఖతో సహకరించాలని తెలిపారు, కమలాపురం పరిధిలో చట్టసువ్యవస్థలు పటిష్టంగా కొనసాగించే దిశగా చర్యలు చేపడతామని అన్నారు..

## నేడు మండల సర్వసభ్య సమావేశం



**ఖాజీపేట, మేజర్‌న్యూస్:** ఖాజీపేట మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి డివిజా సంపతి ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని గ్రామ పంచాయితీల సర్పంచ్లు, ఎంపీటీసీలు, ఆయా శాఖల అధికారులు హాజరుకావాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందన్నారు. అధికారులు తమ అభివృద్ధి పనులకు సంబంధించిన పూర్తి వివరాలతో హాజరుకావాలన్నారు

## అనుమతులు లేని అక్రమ చర్చి కట్టడాలు ఆపాలి

### విశ్వహిందూ పరిషత్ ప్రఖండ కార్యదర్శి



**ఓబులవారిపల్లె మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లి మండలం పరిధిలోని పెద్ద ఓరంపాడు పాడు గ్రామ పంచాయతీ పరిధిలో అక్రమ చర్చ్ కడుతూ ఉంటే విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కి , ఎండిఓ కి ఇది అక్రమంగా కట్టడుతున్న చర్చను నిలుపుదల చేయాలని గతంలో 17 డిసెంబర్ 2025 న వినతి పత్రం అందజేశారు. ఎంఆర్ ఓ ఉత్తర్వులు మేరకు ఆ సమయంలో వి ఆర్ ఓ ద్వారా ఆపిన చర్చి పనులు, పర్మిషన్ తీసుకుని కట్టాల్సిన చర్చి పనులు, ఎలాంటి పర్మిషన్ లేకుండా మరల ఆ చర్చి పనులు తిరిగి ప్రారంభించారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల అక్రమ కట్టడాలు పెరుగుతున్నాయని విశ్వహిందూ పరిషత్ డిమాండ్ చేస్తున్నారు. ఈ చర్చి విషయం ప్రభుత్వ అధికారులకు తెలిసిన కూడా ఇటువంటి చర్యలు తీసుకోలేదు. ఇవాళ మరల విశ్వహిందూ పరిషత్ వారు వెళ్లి అధికారులను ప్రశ్నిస్తే ఆపుతామని చెప్పారు. సంబందిత అధికారులు మొదటగానే దీని మీద సరైన చర్యలు తీసుకొని ఉంటే మరల వాళ్ళు కట్టడానికి సాహసం చేయలేరు. దీనిపై ఇప్పటికైనా అధికారులు సరైన చర్యలు తీసుకోవాలని విశ్వహిందూ పరిషత్, ప్రఖండ కార్యదర్శి డిమాండ్ చేస్తున్నారు.

## కురవంకలో స్వచ్ఛ సంక్రాంతి - స్వచ్ఛ గ్రామపంచాయతీ గ్రామసభ

### కరపత్రాలు ఆవిష్కరించిన సర్పంచ్ పసుపులేటి చలపతి



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశాల మేరకు సోమవారం మదనపల్లి మండలం,కురవంక పంచాయతీలో వికసిత్ భారత్ విబి జి - రామ్ జి స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ పంచాయతీ గ్రామసభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ పసుపులేటి చలపతి హాజరై కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామపంచాయతీలను చెత్తరహిత పంచాయతీలుగా ప్రకటించడానికే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాయన్నారు. ఉపాధి హామీ పథకానికి మరింత ఊతమిచ్చే విధంగా విబి జి - రామ్ జి పేరు ప్రకటించి 125 రోజులు పనిదినాలు కల్పించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా పంచాయతీలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలలో చేపట్టిన చర్యలను ప్రజలకు వివరించామన్నారు. బిఫోర్ అండ్ ఆఫ్టర్ ఫోటో ఎగ్జిబిషన్ ప్రదర్శించడం జరిగిందన్నారు. మౌలిక సదుపాయాల కల్పన,మెరుగైన పారిశుధ్యంలో కురవంక పంచాయతీని ఆదర్శవంతంగా తీర్చిద్దామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు నాగరాజ,కృష్ణమూర్తి గ్రామ సచివాలయ సిబ్బంది,పంచాయతీ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండండి



**కలికిరి మేజర్‌న్యూస్:** సైబర్ నేరథ పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని కలికిరి అప్ గ్రేడ్ సీఐ రామచంద్ర ప్రజలకు తెలియజేశారు. సోమవారం మండలంలోని గుట్ట పాలెం పంచాయితీ జంగంపల్లి, గుట్టపాలెం కస్పా లో సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. గుట్టపాలెం పంచాయతీలోని జంగంపల్లి, గుట్టపాలెం దిగువ కంభం వారి పల్లిలో పర్యటించి ప్రజలకు సైబర్ నేరాల పైన, రోడ్డు ప్రమాదాల పైన, బాల్యవివాహాల పైన గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అనంతరం కలికిరి పట్టణం లోని బేకరీ వ్యాపారులకు షాపులలో తప్పనిసరిగా సీసీ మెరాలు అమర్చుకోవాలని ప్రస్తుత టెక్నాలజీ కాలంలో, దొంగతనాలు, చైన్ స్నాచింగ్, చీటింగ్, మహిళాల పై జరిగే నేరాలను, కొట్లాటలు మరియు అన్ని నేరాలను అరికట్టడంలో సీసీ_మెరాలు పోలీసులకు మూడవ కన్నుగా పని చేస్తుందని, కలికిరి పట్టణంలో ఇంతకు ముందు ఒక చైన్ స్నాచింగ్ దొంగను సీసీ_మెరాల ద్వారానే గుర్తించి, పట్టుకున్నాము అని గుర్తు చేసి, పట్టణంలోని అన్ని బేకరీ యజమానులు వారి షాపులలో, లోపల మరియు బయట రోడ్డు కనబడే విధంగా సీసీ_మెరాలు తప్పనిసరిగా అమర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పట్టణంలోని అన్ని బేకరీ యజమానులు, ఎస్సై పి వి రమణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యం




**కలకడ మేజర్‌న్యూస్ :** కలకడ మండలం బాలయ్య గారి పల్లి గ్రామపంచాయతీ నందు ఈరోజు సర్పంచ్ శ్రీ విశ్వనాథ్ గారి అధ్యక్షతన స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ గ్రామం మరియు VB-G-RAM-G ( వికసిత భారత్ రోజ్గార్ మరియు ఆజీవీక మిషన్ (గ్రామీణ) పథకములపై గ్రామసభలు నిర్వహించడం జరిగినది. ఈ యొక్క గ్రామసభల నందు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీడీవో శ్రీ భాను ప్రసాద్ మాట్లాడుతూ స్వచ్ఛ సంక్రాంతి- స్వచ్ఛ గ్రామం కింద ప్రతి గ్రామంలోనూ పారిశుద్ధ్య పనులు గుర్తించి రోజువారి చెత్త సేకరణ కార్యక్రమం లో భాగంగా తడి చెత్త మరియుపొడి చెత్త సేకరణ జరగవలెనని మరియు గ్రామంలో చెత్త దిబ్బలను గుర్తించి వెంటనే తొలగించవలసిందిగా తన తెలియజేయడమైనది. అదేవిధంగా MGNREGS పథకమునకు బదులుగా VB-G-RAM-G కొత్తగా నామకరణం చేసి, ఈ యొక్క పథకం కింద ఉపాధి కూలీలకు రోజువారి పని దినములు 125 కల్పించడం జరుగుతుందని, అదేవిధంగా ఈ పథకం కింద చేపట్టిన పనులకు నిర్ణీత సమయంలో చెల్లింపులు జరుగునని మరియు శక్తివంతమైన నిరుద్యోగ భృతి కల్పించడం జరుగుతుందని తెలియడం జరిగినది. మరియు ఈ పథకమునకు సంబంధించిన కరపత్రములను కూడా సదరు గ్రామసభనందు గ్రామ ప్రజలకు పంపిణీ చేయడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమం నందు గౌరవ Dy MPDO (GSWS) శ్రీ చక్రపాణి గారు ,A.P.O, శ్రీమతి డి. సుజాత గారు, గ్రామ పెద్దలు శ్రీ. వెంకటరమణ గారు, పంచాయతీ అభివృద్ధి అధికారి .దేవేంద్ర గారు, సచివాలయ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగినది. అలాగే మండలము లోని అన్ని గ్రామ పంచాయతీలు యందు కూడా ఈ రోజు ఈ రెండు అంశాలపై గ్రామ సభలు నిర్వహించడం జరిగింది.

## పీలేరు భవన నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డులు మంజూరు



**పీలేరు మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా పీలేరు భవన నిర్మాణ కార్మికులకు ఈరోజు లేబర్ కార్డు మంజూరు చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో కార్మికులు పాల్గొన్నారు ఏ ఐ టి సి నియోజకవర్గం కార్యదర్శి నరసింహులు కార్డు లను మంజూరు చేయడం జరిగినది. ఈ ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని కార్మికులు బాధ ఆలకించాలని కార్మికులు ప్రమాద వషత్తు చనిపోతే వాళ్లకు రావాల్సిన భీమాలన్నీ భవన నిర్మాణ కార్మికులకు అందజేయాలని అదే విధంగా పవన్ కళ్యాణ్ కోటి రూపాయలు భవన నిర్మాణ కార్మికులకు మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది అదేవిధంగా చంద్రబాబు నాయుడు కూడా మేనిఫెస్టో చెప్పినట్టుగా కార్మికులకు ప్రమాద బీమా ఆరు లక్షలు అంగవైకల్యం జరిగితే మూడు లక్షలు సాధారణ మరణం ఒకటిన్నర లక్ష ఇలాంటి హామీలు ఇచ్చారని ఈ ప్రభుత్వం ఇలాంటి సౌకర్యాలు కార్మికులకు అందజేయాలని అలా చేయనివ్వడం సంక్షమ బోర్డులో వేలాది రూపాయలు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కాసేసిందని అది ఇంతవరకు జమ చేయలేదని భువన నిర్మాణ కార్మికులు చెస్ డబ్బు వేలకోట్లు ఉన్నాగాని అది ఏ దారిలో పోయిందో కానీ కార్మికులకు అందడం లేదు కాబట్టి ఈ ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని భావన నిర్మాణ కార్మికులకు న్యాయం చేయాలని అలా చేయని యెడల భవన నిర్మాణ కార్మికులు భారీ ఎత్తున పోరాటాలకు సిద్ధమవుతారని జగన్ మోహన్ రెడ్డి చేసిన పద్ధతిలో ఈ ప్రభుత్వం కూడా పోతే జగన్మోహన్ రెడ్డికి పడిన గతి ఈ ప్రభుత్వానికి కూడా పడుతుందని ఎలక్షన్లలో గట్టిగా ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని మీరు కూడా దాన్ని దృష్టిలో పెట్టుకొని వాళ్లకు రావాల్సిన బెనిఫిట్స్ అన్ని కూడా పనిముట్లు కావచ్చు లోన్లు కావచ్చు ఇతర సౌకర్యాలు అన్నీ కూడా భవన నిర్మాణ కల్పించాలని కోరుచున్నారు. ఈ కార్యక్రమంలో భవన కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### గ్రామాలు, పల్లెలలో స్వచ్ఛ ఆంధ్ర ,స్వచ్ఛభారత్ అవగాహన డిప్యూటీ ఎంపీడీవో , జ్యోతిశ్వర రాజు



**వీరబల్లి మేజర్‌న్యూస్ :** ఈరోజు వీరబల్లి మండలం లోని ఓదివీడు లో జరిగిన స్వచ్ఛ సంక్రాంతి గ్రామసభలో మండల డిప్యుటీ ఎంపీడీఓ జ్యోతీశ్వర రాజు మాట్లాడుతూ మన లక్ష్యం మన గ్రామాన్ని పూర్తిగా శుభ్రం, ఆరోగ్యవంతం, ప్లాస్టిక్ రహితంగా మార్చుకోవడం అని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల మూడో శనివారాన్ని స్వచ్ఛ ఆంధ్ర దినంగా ప్రకటించిన విషయం, అలాగే ఈ కార్యక్రమం స్వచ్ఛ భారత్ మిషన్, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలతో అనుసంధానమై ఉందని, గ్రామంలో చెత్త సరైన రీతిలో చేయకపోతే దోమల పెరుగుదల, డెంగ్యూ, మలేరియా, వైరల్ ఫీవర్ వంటి వ్యాధులు పెరుగుతాయని, ఇంటింటా ఒక బుట్ట లో పొడి చెత్త,ఇంకో బుట్టలో తడి చెత్త అలవాటు అయితే గ్రామం ఎంత త్వరగా మారుతుందో వివరించారు ఇంట్లో, అంగన్‌వాడి, పాఠశాల, గ్రామ సచివాలయం, ఆరోగ్య కేంద్రం, దేవాలయాలు ఉ అన్ని ప్రజాస్థలాల టాయిలెట్లు ఎప్పుడూ శుభ్రంగా ఉంచితే పిల్లల నుంచి పెద్దల వరకు ఆరోగ్యం ఎలా కాపాడబడుతుందో వివరించారు.

సచివాలయం, పంచాయతీ, ప్రభుత్వ పథకాలు ఎంత ఉన్నా, మీరందరూ సహకరించకపోతే స్థిరమైన మార్పు రావు అని, ప్రతి కుటుంబం తీసుకోవలసిన మూడు బాధ్యతలు ను వివరించి సభకు విచ్చేసిన అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా స్థానిక ఉన్నత పాఠశాల లో చెత్త రహిత గ్రామ పంచాయతీ పై విద్యార్థులు కూడా వ్యాసరచన పోటీ నిర్వహించి, విజేతలకు తన స్వంత ఖర్చులతో రాజంపేట తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ ఇంచార్జి ,జగన్మోహన్ రాజు గారి చేతులు మీదుగా బహుమతులు అందించా.

## పంచాయతీల్లో అన్ని సమస్యలను పరిష్కరిస్తాం : ముక్కా సాయి వికాస్ రెడ్డి



**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** నియోజకవర్గంలోని గ్రామలలో మౌలిక వసతులైన వీధిలైట్ల సమస్య, మంచినీటి సమస్య లాంటి విషయాలపై సంబంధిత అధికారులతో సమగ్రంగా చర్చలు నిర్వహించి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండే దిశగా చర్యలు చేపట్టాల్సిందిగా ముక్కా సాయి వికాస్ రెడ్డి ఆదేశించారు. 125 రోజుల ఉపాధి కల్పన దిశగా వికసిత భారత్ జేఎంసి లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వం అడుగులు వేస్తోందని ముక్కా సాయి వికాస్ రెడ్డి అన్నారు. గ్రామాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం రైల్వే కోడూరులో వికసిత్ భారత్ జీఎంసీపై పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ ఆఫీసర్ గురు మోహన్ తో , నాయకులతో యువ నేత ముక్కా సాయి వికాస్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో గతంలో ఉపాధి హామీగా బడుగు బలహీనవర్గ ప్రజలకు సంవత్సరంలో 100 రోజుల ఉపాధి హామీ అందిస్తున్న పథకాన్ని వికసిత భారత్ జేఎంసీగా ప్రజలకు మరింత సేవా అందించే రీతిలో కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలో వికసిత్ భారత్ జీఎంసీ పథకం అమలుపై రైల్వే కోడూరు పరిధిలో పంచాయతీ కార్యాలయంలో నాయకులు, సచివాలయం సిబ్బందితో కలిసి నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీకి సంబంధించిన అన్ని సమస్యలను గుర్తించి, ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా సమగ్ర ప్రణాళికతో ముందుళ్లాలి. పంచాయతీ స్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం. సచివాలయ వ్యవస్థ ప్రజలకు మరింత చేరువగా ఉండి వేగంగా సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. గ్రామాలు బాగుంటే రాష్ట్ర అభివృద్ధి బాగుంటుందన్న నమ్మకంతో కూటమి ప్రభుత్వం గ్రామాలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని సాయి వికాస్ రెడ్డి తెలిపారు.

# అంబవరం శివారులో జూదం అడ్డుకున్న పోలీసులు

### జూదం ఆటలపై ఉక్కుపాదం - 6 మంది అరెస్ట్

వల్లూరు మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని అంబవరం గ్రామ శివారులలో అక్రమంగా జూదం ఆడుతున్న ఆరుగురిని పోలీసులు పట్టుకుని వారి వద్ద నుండి రూ.37,520 నగదును స్వాధీనం చేసుకున్నట్లు వల్లూరు ఎస్సై శివనాగిరెడ్డి తెలిపారు, సమాచారం మేరకు శివార్ల ప్రాంతంలో జూదం జరుగుతున్నట్లు తెలుసుకున్న పోలీసులు వెంటనే దాడులు నిర్వహించి ఆరుగురిని అదుపులోకి తీసుకుని నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు, ఈ సందర్భంగా ఎస్సై శివనాగిరెడ్డి మాట్లాడుతూ జూదం, గ్యాంబ్లింగ్ వంటి అక్రమ కార్యకలాపాలు సమాజాన్ని భ్రష్టుపట్టిస్తాయని, ఇలాంటి చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడితే ఎవరికీ మినహాయింపు లేకుండా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# స్వచ్ఛ సంక్రాంతిని విజయవంతం చేద్దాం

### పరిశుభ్రం, ఆరోగ్యకరమైన పంచాయతీగా తీర్చిదిద్దుతాం

### జనసేన నేత దాసరి రవిశంకర్



**వేంపల్లె మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని జనసేన నేత డా.దాసరి రవిశంకర్ అన్నారు. సోమవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఇఒ నాగభూషణం రెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే గ్రామాల్లో పారిశుధ్య సమస్య తలెత్తకుండా ప్రజలు కూడా భాగస్వామ్యం కావాలన్నారు. స్వచ్ఛ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన పంచాయతీగా తీర్చిదిద్దుతాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును నిలిపివేయడం దారుణం

### ఎమ్మెల్సీ డి సి గోవింద్ రెడ్డి



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ : బద్వేలు నియోజకవర్గం పోరుమామిళ్లలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ, రాయలసీమ రైతుల సంక్షేమం మరియు రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణ కోసమే వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించిన రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును చంద్రబాబు నాయుడు ఉద్దేశపూర్వకంగా నిలిపివేయడం దారుణమని తీవ్రంగా ఖండించారు.. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో చేతులు కలిపి రహస్య ఒప్పందం చేసుకుని రాష్ట్రానికి, ముఖ్యంగా రాయలసీమ ప్రాంతానికి తీరని అన్యాయం చేశారని, ఇది కరువు నేలపై రాసిన మరణశాసనంతో సమానమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒక ముఖ్యమంత్రి హోదాలో ఉండి తన స్వార్థ రాజకీయాల కోసం సొంత రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టడం దేశ చరిత్రలో ఎక్కడా చూడని దుర్మార్గమని విమర్శించారు. అలాగే కేంద్రం నిర్మించాల్సిన పోలవరం ప్రాజెక్టును కమీషన్ల కోసం తన చేతుల్లోకి తీసుకుని ప్రత్యేక హోదాను తాకట్టు పెట్టిన చరిత్ర కూడా ఆయనదేనని గుర్తుచేశారు. శ్రీశైలం నుంచి రాయలసీమ, నెల్లూరు జిల్లాలకు పూర్తి స్థాయిలో నీళ్లు అందాలంటే ప్రాజెక్ట్ నీటిమట్టం 875 అడుగులు ఉండాలని, 840 అడుగులుంటేనే హంద్రీనీవాకు నీరు చేరుతుందని తెలిపారు. గత ప్రభుత్వంలో ముందే అంచనా వేసిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రయోజనాలు, రాయలసీమ హక్కులను కాపాడేందుకు వ్యూహాత్మకంగా, విప్లవాత్మక నిర్ణయం తీసుకుని రూ.3,600 కోట్లతో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ప్రారంభించి, శ్రీశైలంలో 800 అడుగుల నుంచే రోజుకు 3 టీఎంసీల నీటిని తరలించేలా పనులను వేగంగా చేపట్టారని చెప్పారు. ఈ పథకం పూర్తయితే గాలేరుఉనగరి, తెలుగు గంగ, కేసీ కెనాల్ ద్వారా రాయలసీమ రైతులకు స్థిరమైన సాగునీరు అంది, ప్రాంత అభివృద్ధికి కొత్త దిశ ఏర్పడుతుందన్నారు. అయితే జగన్ పేరు వస్తుందన్న అక్కసుతోనే ప్రతిపక్షంలో ఉన్నప్పుడే చంద్రబాబు కేసులు వేయించి పనులు అడ్డుకున్నారని, అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రాజెక్టును పూర్తిగా నిలిపివేయడం తీరని ద్రోహమని మండిపడ్డారు. ఇప్పటికే వేల కోట్ల రూపాయల పనులు పూర్తై, వందల కోట్ల బిల్లులు చెల్లించినప్పటికీ ప్రాజెక్టును ఆపడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని, దీనిని తెలంగాణ శాసనసభ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా వెల్లడించడం ద్వారా నిజం బయటపడిందన్నారు. ఈ రైతాంగ ద్రోహాన్ని రాయలసీమ ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని ఎమ్మెల్సీ తెలిపారు.

# బీరం సుబ్బారెడ్డి హిందూ సమ్మేళనం సందేశం



ఖాజీపేట మేజర్‌న్యూస్ : భారతదేశం అనాది కాలం నుంచి ధర్మం, సంస్కృతి, సంప్రదాయాలకు నిలయంగా నిలిచింది. హిందూ ధర్మం సహనం, సత్యం, అహింస, ఐక్యత వంటి ఉన్నత విలువలను సమాజానికి అందించింది. ఈ పవిత్ర విలువలను కాపాడుతూ, భావితరాలకు అందించాలనే ఉద్దేశంతో నిర్వహించిన హిందూ సమ్మేళనం విశేష ప్రాముఖ్యతను సంతరించుకుంది. ఈ సమ్మేళనంలో బీరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ, హిందూ సమాజం ఐక్యంగా ఉండాలని, భారతీయ సంస్కృతి పట్ల గర్వభావం కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. యువత తమ మూలాలను మరవకుండా ధర్మ మార్గంలో నడవాలని సూచించారు. సమాజంలో శాంతి, సామరస్యం నెలకొనాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బ్రహ్మ పదం అధ్యక్షులు కమలాకర్ శర్మ, ఆర్ఎస్ఎస్ ప్రముఖుడు మహేష్, లెవాకు రఘునాథ రెడ్డి హాజరై హిందూ ధర్మం, సంస్కృతి ప్రాధాన్యతపై ప్రసంగించారు.

# ఉపాధి పని దినాలు 125 రోజులకు పెంపు : డిప్యూటీ ఎంపీడీవో మురళీమోహన్



కలసపాడు మేజర్ న్యూస్ : కేంద్రం కొత్తగా తెచ్చిన వి బి జి రామ్ జి పథకంపై కలసపాడు తెల్లపాడు లో గ్రామసభలు డిప్యూటీ ఎంపీడీవో మురళీమోహన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొన్నటి వరకు ఉపాధి పథకంలో వందరోజుల పని దినాలకే అవకాశం ఉండేది ప్రస్తుతం దాన్ని 125 రోజులకు పెంచారన్నారు అదేవిధంగా నిర్ణీత సమయంలో చెల్లింపులు మరియు ఆలస్యానికి పరిహారం ఇస్తామన్నారు జల సంరక్షణ శక్తివంతమైన పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు నిరుద్యోగ భృతి ఏర్పాటు కలదన్నారు అదేవిధంగా స్వచ్ఛ సంక్రాంతి గ్రామ సభలలో వివరించడం జరిగింది అన్నారు ఈ కార్యక్రమంలో కలసపాడు పంచాయతీ సెక్రటరీ సుజనా కాశయ్య సర్పంచులు శివలీల , లైసెమ్మ ఉపాధి హామీ సిబ్బంది సచివాలయ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు

# పులివెందులలోని పలు వార్డుల్లో పర్యటించిన వైఎస్ మనోహర్ రెడ్డి



పులివెందుల మేజర్ న్యూస్: పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని వాసవి కాలనీ, గాయత్రి కాలనీ తదితర ప్రాంతాల్లో ప్రజల నుంచి వచ్చిన సమస్యలను పరిష్కరిస్తున్న వైఎస్ మనోహర్ రెడ్డి, కూటమి ప్రభుత్వం పులివెందుల మున్సిపాలిటీ కి ఒక్క రూపాయి ఇవ్వకున్నా సాధారణ నిధుల తో మునిసిపల్ కౌన్సిల్ ద్వారా, వైఎస్ అవినాష్ రెడ్డి ఎంపీ నిధుల ద్వారా కృషి చేస్తామని పులివెందుల ఇంచార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి తెలియచేసారు కార్యక్రమం లో మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, వైస్ ఛైర్మన్ హాఫీజ్, పట్టణ ఉపాధ్యక్షుడు కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్ , మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# దుర్వాసనతో కూడిన బెల్లగోడి కాలువను శుభ్రం చేయండి : సిపిఐ



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్లలోని మల్లకతువ నుంచి రంగసముద్రం చెరువుకు నీరు వెళ్లే ప్రధాన బెల్లగోడి కాలువ ముళ్ల పొదలు,చెత్త, చెదారం పిచ్చి మొక్కలతో, డిస్పోజ్ గ్లాసులను వేసి ఉండడంతో వ్యాధులు ప్రబలేందుకు కారణంగా నిలుస్తోందని సీపీఐ బద్వేలు ఏరియా కార్యదర్శి పిడుగుమస్తాన్ డిమాండ్ చేశారు.మండలసహాయకార్య దర్శి కోదూరు కేశవ. కార్యకర్తలతో బెల్లగోడు కాలువ ను పరిశీలించారు ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ, పోరుమామిళ్ల మండలంలోని పెద్ద చెరువు నుండి మల్లకతువ ద్వారా రంగసముద్రం చెరువుకు నీరు వెళ్లే ప్రధాన బెల్లగోడు కాలువ లో పేరుకుపోయిన వ్యర్థపదా ర్థాలు కుళ్ళి విపరీతమైన దుర్వాసనతో చితానంద్ నగర్ నుండి,పాత ఉజ్వల స్కూల్ వరకు 12 వీధులకు చెందినప్రజలుఇండ్లలోనిడ్రైనేజీనీళ్లు ఈ పంట కాలవలోకి వెళ్లాల్సి ఉందన్నారు. ఇరిగేషన్ అధికారు లు, నీటి సంఘం చైర్మన్లు, అందరికీ ఈ కాలువ గురించి తెలిసినప్పటికీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం చాలా బాధాకరమన్నారు. ఇప్పటికైనా కాలువకు మరమ్మతు లు చేసి చెరువు కు నీళు సరఫరా చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో సిపిఐ పార్టీ నాయకులు ప్రసాద్, శ్రీనివాసులు, విజయ్, కుమార్,. ప్రజాసం ఘాల బాధ్యులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానందుని స్ఫూర్తితో విద్యార్థులు ముందుకు సాగాలి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్వామి వివేకానందుని స్ఫూర్తితో విద్యార్థులు ముందుకు సాగాలని రామక్రిష్ణా మఠం సెక్రటరి స్వామి అనుపమానంద సూచించారు. స్థానిక వై.యస్.ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం యువజాగృతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామక్రిష్ణా మిషన్ కళాశాల సంయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన విచ్చేసి మాట్లాడుతూ వివేకానందుని యొక్క సందేశాన్ని గురించి వివరించారు. ముఖ్యంగా ఏకాగ్రత, పట్టుదల, ఒర్పు లక్షణాలు అలవర్చుకొని విద్యారులు ఉన్నత శిఖరాలను అదిరోహించవచ్చని పలు ఉదాహరణలు తీసుకుని వివరించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. జయచంద్రారెడ్డి, డీన్ ప్రొఫెసర్ నాగరాజు, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ హరినాథ్ రెడ్డి, బోధనా, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. స్వామి వివేకానంద ముఖ్యమైన సూత్రం లేవండి, మేలుకొనండి గమ్యం చేరేదాకా ఆగొద్దు యొక్క తత్వం గురించి విద్యార్థులకు విశ్లేషించారు. వివేకానందుని యొక్క సిద్ధాంతాలు సలహాలను విద్యార్థులు అలవరుచుకొని జీవితానికి అన్వయించుకోవాలని సూచించారు.

# ఎస్సార్ఐటీ విద్యార్థులకు ఉద్యోగాలు



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: స్థానిక సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం నిర్వహించిన జాబ్ మేళాలో విద్యార్థులకు ఉద్యోగాలు లభించాయని ప్రిన్సిపల్ డాక్టర్ పాండురంగన్ రవి తెలిపారు. మలేషియాకు చెందిన ప్రముఖ కంపెనీ స్నూర్ ఇంటర్నేషనల్ ఎల్ ఎల్ సి అనే కంపెనీ వారు బి.టెక్ ఫైనల్ ఇయర్ అన్ని బ్రాంచుల విద్యార్థులకు సాఫ్ట్వేర్ ఇంజనీర్ ఉద్యోగాలకు నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో సివిఎస్ఈ నందు కే మహమ్మద్ జాఫర్, యు శివ తేజ, డి శ్రేయ, సయ్యద్ సమీర్ హుస్సేన్ మరియు ఈసీఈ నందు షేక్ మహమ్మద్ తౌసీఫ్ మొత్తం ఐదు మంది ఎంపికైనట్లు వివరించారు. ఎంపికైన విద్యార్థులకు ఏడాదికి ఆరు లక్షల వేతనం ఇస్తారని టిపిఒ డాక్టర్ ముస్తఫా తెలిపారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను కళాశాల ఛైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీర కళ్యాణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఏ వెంకటేశ్వర రెడ్డి, హెచ్ఓడీలు, అధ్యాపకులు అభినందించారు.

## స్వచ్ఛరహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలి

### పంచాయతీ డెవలప్మెంట్ అధికారి పాండురంగ చారి



కాశి నాయన మేజర్‌న్యూస్ : కాశి నాయన మండలంలోని మిద్దెల, నరసాపురం గ్రామాలను స్వచ్ఛ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని, రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమంలో గ్రామసభలు నిర్వహిస్తున్నామని పంచాయతీ డెవలప్మెంట్ అధికారి పాండురంగ చారి తెలిపారు. సోమవారం మిద్దెల, నరసాపురం, సచివాలయ కేంద్రంలో సర్పంచ్ ఖాజావలి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ చెత్తాచెదారం లేకుండా గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అలాగే పారిశుద్ధ కార్మికుల సహకారంతో గ్రామాలలోని ప్రధాన వీధులు, అంతర్గత రహదారులు, ప్రజా ప్రదేశాలు, శుభ్రం చేయడంతో పాటు గ్రామపంచాయతీని క్లీన్ అండ్ గ్రీన్ గా చేయాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని వారు తెలిపారు. అనంతరం ఉపాధి హామీ పథకం పేరును కేంద్ర ప్రభుత్వం వి. సి. జి. రామ్. జి. అనే పేరుతో మార్పు చేసిందని ఈ పేరు ఏప్రిల్ ఒకటవ తేదీ నుండి అమలులోకి వస్తుందని, దీనిపై అన్ని గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఖాజావలి, టెక్నికల్ అసిస్టెంట్, ఉపాధి సిబ్బంది ప్రజలు అంగన్వాడీ కార్యకర్తలు ఆశా వర్కర్లు ఇతరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సంక్రాంతి పల్లె పండుగ 2.0 ఎంపీడీవో కృష్ణమూర్తి



పులివెందుల మేజర్ న్యూస్:వి బి జి రామ్ జి మరియు స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామ పంచాయతీల నందు గ్రామసభలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, గ్రామపంచాయతీ నాయకులు, పంచాయతీ కార్యదర్శులు , ఉపాధి హామీ సిబ్బంది హాజరయ్యారు .అచ్చువెల్లి పంచాయతీ పల్లె పండుగ 2.0 ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో డీఎల్డీఓ విజయలక్ష్మ ఎంపీడీవో జి.కృష్ణ మూర్తి గ అందరూ టెక్నికల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది. అచ్చువెల్లి సచివాలయం నందు గ్రామ సభకు గ్రామపంచాయతీ నాయకులు హాజరయ్యారు. మండలశీ నందు 1200 కర ప్రతులు, పోస్టర్స్ వినియోగించి గ్రామ ప్రజలకు వి బి జి రామ్ జి పట్ల అవగాహన కల్పించి గ్రామ సభలను విజయ వంతంచేయటమైంది. ఇందుకు సహకారం అందచేసిన మీడియా సోదరులకు,ప్రజలకు,నాయకులకు, అధికారులకు అభినందనలు తెలిపారు

## రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్న ఆటో స్వాధీనం

### 500 కిలోల బియ్యం స్వాధీనం,ఇద్దరి అరెస్టు



కడప క్రైమ్ మేజర్ న్యూస్ :ప్రభుత్వ చౌక బియ్యం అక్రమ రవాణా చేస్తున్న ఆటోను, అందులోని 500 కిలోల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు కడప టూ టౌన్ సి.ఐ జి.ప్రసాద రావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు సోమవారం బియ్యం అక్రమ రవాణా చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం రావడంతో మేకల దొడ్డి సమీపంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఉక్కాయపల్లి వైపు నుంచి వస్తున్న ఆటో పోలీసులను చూసి వెనుకకు మళ్లించి పారిపోయేందుకు ప్రయత్నించగా వెంబడించి ఆటోను పట్టుకొని పరిశీలించగా అందులో ఒక్కోటి 50 కిలోల బరువున్న 10 బస్తాలను గుర్తించి స్వాధీనం చేసుకొని ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు సి.ఐ తెలిపారు. ప్రభుత్వ చౌక బియ్యం అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## స్వచ్ఛ సంక్రాంతి గ్రామసభ : ఎంపీడీవో మహబూబ్

కలసపాడు మేజర్‌న్యూస్ : కలసపాడు మండల పరిధిలోని ఎగువ రామాపురం గ్రామ పంచాయతీ మరియు ఎగువ తబళ్లపల్లె గ్రామపంచాయతీ లలో సోమవారం వికసిత్ భారత్ గ్రామ్ జీ మరియు స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమాల్లో భాగంగా గ్రామసభ ల ను నిర్వహించారు. ఈ గ్రామసభకు ముఖ్య అతిథులుగా ఎంపీడీఓ మహబూబ్ బీ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు గ్రామాల అభివృద్ధిలో స్వచ్ఛత కీలకమైన అంశమని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ తమ ఇళ్లను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ, నూతనంగా అమలులోకి వచ్చిన వికసిత్ భారత్ గ్రామ్ జీ ఉపాధి పథకం వివరాలను గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఈ పథకం ద్వారా ఉపాధి హామీ పథకంలో పని దినాలను 100 రోజుల నుంచి 125 రోజుల వరకు పెంచినట్లు వెల్లడించారు. ఈ



కార్యక్రమంలోఎగువ రామాపురం పంచాయతీ కార్యదర్శి సర్పంచ్ వెంకటయ్య రామాపురం ప్రజలు ఎగువ తంబళ్లపల్లె సర్పంచ్ సంజీవ్ రాజు పంచాయతీ కార్యదర్శి సచివాలయ సిబ్బంది ఫీల్డ్ అసిస్టెంట్లు ఓ కాశయ్య బోయిళ్ళ రాజు ఆయకట్టు చైర్మన్ వెంకట్ రెడ్డి . టెక్నికల్ అసిస్టెంట్ గోవిందరెడ్డి కొండయ్య టిడిపి నాయకులు వెంకటేశ్వర రెడ్డి అబ్దుల్ నాగ శేషు భాష బ రెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి ప్రజలు పాల్గొన్నారు

## నర్సాపురం సాక్ష్యం అంగన్వాడి సెంటర్2కు రహదారి లేదు సార్

కాశినాయన మేజర్ న్యూస్ : కాశినాయన మండలంలోని నర్సాపురం గ్రామంలో సాక్ష్యం అంగన్వాడి సెంటర్ 2 కు రహదారి లేక విద్యార్థులు మరియు అంగన్వాడి టీచర్లు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సోమవారం అంగన్వాడి సెంటర్ ను కొంతమంది విలేకరులు సందర్శించగా అక్కడ ఎలాంటి రహదారి లేకపోవడంతో చాలావరకు ఇబ్బంది పడ్డారని తెలిపారు. ఈ నర్సాపురం గ్రామంలో రెండు సెంటర్లు ఉన్నాయి ఒకటి బీసీ కాలనీ రెండవది మెయిన్ రోడ్డు భైరవ వైన్స్ వెనుక భాగంలో సాక్ష్యం అంగన్వాడి కేంద్రం ఉన్నది. అయితే ఇక్కడ ప్రభుత్వ స్థలము మాత్రం చాలా విస్తారంగా ఉంది. కానీ అక్కడికి పిల్లలను తీసుకుపోయేందుకు దారి లేక చాలా ఇబ్బందులు అంగన్వాడీ కార్యకర్తలు తెలిపారు. ఈ కేంద్రంలో ప్రీస్కూల్ కు వెళ్లేవారు 15 మంది, టి హెచ్ ఆర్ 20 మంది, గర్భవతులు ఐదు మంది, బాలింతల ముగ్గురు , ఉన్నారు. ప్రతిరోజు వీరి కేంద్రానికి రావలెనన్న చాలా కష్టతరంగా ఉందని ప్రజలు కూడా తెలిపారు. ఈ విషయంపై సంబంధిత



తాసిల్దార్ మరియు వీఆర్వో మరియు సర్వేర్ అందరూ కలసి వెంటనే చొరవ తీసుకొని ఈ అంగన్వాడి కేంద్రానికి రహదారిని ఏర్పాటు చేయవలసిందిగ కోరుతున్నామన్నారు .

## ఘనంగా ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎదురూరు బాబు జన్మదిన వేడుకలు

చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్ : కడప నగరం శంకరాపురంలో ఉన్న ఎమ్మార్పీఎస్ఎస్ కార్యాలయంలో సోమవారం ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎదురూరు బాబు 50వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ఎస్ కడప నగర అధ్యక్షులు పెయింటి సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎదురూరు బాబు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు స్వీకరించారు. వివిధ ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సామాజిక ఉద్యమాల్లో ఎదురూరు బాబు చేసిన సేవలను పలువురు నాయకులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎన్. రాజా, యం.ఎస్.పి జిల్లా అధికారి ప్రతినిధి . మాత్తయ్య, బాబు, విహెచ్పిఎస్సీ రాష్ట్ర అధ్యక్షులు ఆనం చిన్న సుబ్బయ్య, యస్ యస్ యు రాష్ట్ర అధ్యక్షులు చాప్పాటి నరేష్, యస్ యస్ యు



ప్రధాన కార్యదర్శి భాస్కర్, నగర జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్, బిట్టి వెంకట రమణ, ఎదురూరు వెంకటసుబ్బయ్య, పడిగేలపల్లె స్కూల్ చైర్మన్ వెంకటసుబ్బయ్య, గణేష్ ఫ్రెండ్స్ హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ ట్రెజరర్ శివ, శంకర రావు తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు మట్కా బీటర్ల అరెస్టు

### రూ.4,100 నగదు, మట్కా స్లిప్పులు స్వాధీనం

### కడప వన్ టౌన్ సి.ఐ చిన్న పెద్దయ్య వెల్లడి



కడప క్రైమ్ మేజర్ న్యూస్ : కడప వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పాత బస్సు స్టాండ్ బ్రిడ్జి ప్రక్కన స్థలంలో ముగ్గురు మట్కా బీటర్లను సోమవారం అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ. 4,100 నగదు, మట్కా స్లిప్పులు స్వాధీనం చేసుకున్నట్లు వన్ టౌన్ సి.ఐ చిన్న పెద్దయ్య తెలిపారు. అరెస్టైన వారిలో రవీంద్రనగర్ కు చెందిన షేక్ సాదిక్ (40), షేక్ ఫయాజ్ (45), మోచంపేట కు చెందిన షేక్ గౌస్ పీర్ (43) లు ఉన్నట్లు సి.ఐ పేర్కొన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## రెవిన్యూ క్లినిక్ లో పాల్గొన్న మాజీమంత్రి డీ యల్ రవీంద్రారెడ్డి



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు రెవెన్యూ క్లినిక్ ప్రారంభం చేసిన బద్వేల్ ఆర్డిఓ చంద్రమోహన్ ప్రజల సమస్యలు అడిగి వివరణ కోరి తక్షణమే మైదుకూరు తాసిల్దార్ రాజసింహ నరేంద్ర తెలియజేశారు. మైదుకూరు సర్వేర్లు వీఆర్వోలు సచివాలయ సిబ్బంది డివిజన్ సర్వేరు ఈ రెవెన్యూ క్లినిక్ అందరూ హాజరై ప్రజలు సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని ఆయన రైతులను అడిగి తెలుసుకుని ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజల సమస్యల కోసం మాజీ మంత్రి డిఎల్ రవీంద్రారెడ్డి హాజరు కావడం విశేషము. ప్రజా సమస్యలు వినతి పత్రాలు ఇచ్చి మైదుకూరు మండలంలో చాలా కాలం నుంచి సమస్యలు ఉన్న ఇప్పుడైనా ప్రజా సమస్యలు తీర్చాలని ఆయన ఆర్డిఓ, తాసిల్దార్ ను విజ్ఞప్తి చేసి పల్లె వీఆర్వోలు అందరికీ ప్రతి రైతుకు న్యాయం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో భూ సమస్యలు కలిగిన ప్రతి రైతు పాల్గొనడం విశేషం.

# పార్నపల్లి గ్రామంలో గ్యాంబ్లింగ్‌పై దాడులు నిర్వహించిన ఎస్సై జగదీశ్వర్ రెడ్డి



**లింగాల, మేజర్‌న్యూస్ :** లింగాల మండలంలోని పార్నపల్లి గ్రామం ఊరి బయట గ్యాంబ్లింగ్ నిర్వహిస్తున్నారనే సమాచారం మేరకు ఎస్సై జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో గ్యాంబ్లింగ్ ఆడుతున్న నలుగురిని, పోలీసులు అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ. 6,800 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై జగదీశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామాల్లో గ్యాంబ్లింగ్, నక్క ముట్టి, గంజాయి, కోడిపందాల వంటి అక్రమ కార్యకలాపాలు సామాజికంగా హానికరమని, ఇవి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తాయని అన్నారు. ఇలాంటి సాంఘిక వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే ఎవ్వరినీ ఉపేక్షంచకుండా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. గ్రామాల్లో శాంతి భద్రతలు కాపాడడమే పోలీసుల ప్రధాన బాధ్యతని ఆయన, అన్నారు.

## ముక్తియార్ ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న ఎమ్మెల్యే, టిడిపి నాయకులు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి కృషితో విజయవాడ గొల్లపూడి వై.జంక్షన్ బి.సి సంక్షమ భవన్‌లో సోమవారం ప్రొద్దుటూరు మాజీ మున్సిపల్ ఛైర్మన్, అంజుమన్ ప్రెసిడెంట్ వి.ఎస్. ముక్తియార్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షేక్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ గా ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సురేష్ నాయుడు, సీనియర్ నాయకులు ఇ.వి. సుధాకర్ రెడ్డి తదితర కూటమి నాయకులు పాల్గొని పాల్గొని ముక్తియార్ కి శుభాకాంక్షలు తెలియజేశారు.

## వైయస్సార్ సిపి నేత, సీనియర్ నేత జొన్నవరం పెద్ద హుస్సేన్ రెడ్డి మృతికి రెడ్యం సంతాపం

హుస్సేన్ రెడ్డి పాడే మోసిన రెడ్యం



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** ఖాజీపేట మండలం, సుంకేసులకు చెంది, ప్రస్తుతం తమ స్వగ్రామం దువ్వూరు మండలం మదిరేపల్లె పంచాయితీ, పెద్ద శింగన పల్లె గ్రామానికి చెందిన వైయస్సార్ సిపి నేత, సీనియర్ రాజకీయవేత్త, మా తండ్రి సుబ్బారెడ్డి (దుంపలగట్టు సుబ్బారెడ్డి) స్నేహితుడు, మా కుటుంబ ఆప్తుడు జొన్నవరం పెద్ద హుస్సేన్ రెడ్డి అనారోగ్యంతో తమ స్వగ్రామం పెద్ద శింగన పల్లెలోని వారి స్వగృహంలో ఆదివారం మరణించారు. వైయస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి సోమవారం ఉదయం పెద్ద శింగన పల్లెలోని వారి స్వగృహంలో హుస్సేన్ రెడ్డి మృతదేహంపై పూలమాలవేసి ఘననివాళి అర్పించి, తీవ్ర సంతాపం వ్యక్తపరిచారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చి, ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా రెడ్యం మాట్లాడుతూ మా కుటుంబానికి అత్యంత ఆప్తుడైన హుస్సేన్ రెడ్డి మంచిమనిషి, పట్టుదలకు మారు పేరని అలాంటి వ్యక్తి మరణించడం మాకు తీవ్ర ఆవేదన కలిగిస్తుందని ఆయన మరణాన్ని తాము జీర్ణించుకోలేక పోతున్నామన్నారు. హుస్సేన్ రెడ్డి అంత్యక్రియల్లో రెడ్యశీ పాల్గొని వారి కుటుంబ అనుబంధానికి గుర్తుగా పాడే మోసారు అంత్యక్రియలు పూర్తి అయ్యేవరకు అక్కడే వున్నా రెడ్యం. సంతాపం తెలిపిన వారిలో దువ్వూరు మాజీ సొసైటీ ఛైర్మన్ తుమ్మల మస్తాన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# రైతులకు ఇబ్బంది కలిగిస్తూ ఏటి భూములలో పరిశ్రమలా

**ప్రొద్దుటూరు లో గత ప్రభుత్వంలో తాము చేసిన అభివృద్ధి గమనించాలి**

**జూదరులను అరెస్ట్ చేసిన పోలీస్ శాఖకు అభినందనలు**

**రాయలసీమ, నెల్లూరు రైతులను ఎండగడుతున్న ముఖ్యమంత్రి**

**వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి**



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని చౌడూరు గ్రామంలో పెన్నా ఏటికి సంబంధించిన భూములలో రైతులకు ఇబ్బంది కలిగిస్తు పరిశ్రమల ఏర్పాటు అంటారా అని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ప్రశ్నించారు. సోమవారం ఆయన స్థానిక ఆయన నివాసంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ చౌడూరు లో దాదాపు గత 50 సంవత్సరాల నుండి పెన్నా ఏటి భూమిని సాగుచేస్తున్న రైతులకు ప్రత్యామ్నాయం, పరిహారం లేకుండా భూమి ని ఏపిఐఐసి కి కేటాయించామంటే ఊరుకోమన్నారు. అపెరల్ పార్క్ గతంలో వరదరాజుల రెడ్డి అనూనయులకు కేటాయించిన భూములలో నేటికీ ఒక పరిశ్రమ లేదన్నారు. చౌడూరు రైతులకు న్యాయం చేయని పక్షంలో న్యాయ పోరాటం చేస్తామన్నారు. తమను అభివృద్ధి నిరోధకులని ఎమ్మెల్యే అంటే అభివృద్ధి సాదకులమని ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజలు అంటున్నారని తెలిపారు. వైసీపీ పాలనలో అప్పటి ముఖ్యమంత్రి జగన్ సహకారంతో తాను ఎమ్మెల్యేగా, తమ మున్సిపల్ ఛైర్మన్ భీముని పల్లె లక్ష్మదేవి, వైస్ ఛైర్మన్లు ఖాజా మోహిద్దీన్, బంగారు మునిరెడ్డి, కౌన్సిలర్లు అమృత్ పథకం క్రింద మంచి నీరు, ప్రొద్దుటూరు ఆర్టీపిపి బ్రిడ్జ్, నూతన ఆర్టీసి బస్టాండ్ నిర్మాణం, నూతన కూరగాయల మార్కెట్ నిర్మాణం, గ్రామ, వార్డు సచివాసయాలు, విలేజ్ హెల్త్ క్లినిక్ లు, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, సిసి రోడ్లు, కాల్వలు, రహదారుల విస్తరణ, డివైడర్, సెంటర్ లైటింగ్, వైఎస్ఆర్ అగ్రి ల్యాబ్, మున్సిపల్ గాంధీ పార్కు, రామేశ్వరం పార్కు, థర్డ్ కాలనీ పార్కు ఆధునీకరణ, శివాలయం సెంటర్ లో జాతీయ జెండా ఏర్పాటు, 110 కోట్లతో నాడు – – నేడు క్రింద పాఠశాలల ఆధునీకరణ, వైఎస్సార్ ఇంజనీరింగ్ కళాశాల అభివృద్ధి పనులు చేశామని వివరించారు. కాగా ఈ నేపథ్యంలో తాము అభివృద్ధి చేస్తే ఎలా ఓడామని ప్రశ్నిస్తున్న టిడిపి నాయకులు గెలిచింది బాబు మోసం ఓడింది ప్రజల విశ్వాసమని స్పష్టం చేశారు. అదేవిధంగా ఆదివారం రాత్రి పట్టణంలోని జార్జ్ క్లబ్‌లో జూదమాడుతున్న వారిని ప్రొద్దుటూరు డీఎస్పీ పూతి భావన ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు పోలీసులు అదుపులోకి తీసుకోవడం అభినందనీయమన్నారు. కాగా గత వైసీపీ హయాంలో జూదాన్ని నిలువరిస్తూ క్లబ్‌లను జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా మూసి వేయించారని, కానీ వాటిని కూటమి ప్రభుత్వం తిరిగి అందుబాటులోకి తేవడం బాధాకరమన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి కూడా క్లబ్ ల కోసం పోరాడారని తెలిపారు. భవిష్యత్తులో తమ ప్రభుత్వం వస్తే తిరిగి జూదాన్ని నివారిస్తామని, ఒకవేళ అసాంఘిక కార్యకలాపాలు జరిగితే తాను రాజీనామా చేస్తానన్నారు. కాగా జార్జ్ క్లబ్ లో పోలీసులు జూదమాడే వారిని అదుపులోకి తీసుకోవడం తో పాటు వారికి క్లబ్ లోనే బెయిల్ మంజూరు చేయడం బాధాకరమైనా, పునరావృతమైతే కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇక ఇటీవల తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని తమ తెలంగాణ రాజకీయ ప్రయోజనాల కోసం చేసిన విజ్ఞప్తి మేరకు ఆపారని, అవసరమైతే స్పీకర్ నిజ నిర్ధారణ కమిటీ వేయాలని కోరటం వెనుక రాయలసీమ, నెల్లూరు రైతులను నట్టేట ముంచారని అర్థమవుతుందన్నారు. ఈ వ్యాఖ్యలను ముఖ్యమంత్రి ఖండించక పోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. దీనిపై చంద్రబాబు కు అనుకూల మీడియా లో రోత రాతలు బాధాకరమన్నారు. అదేవిధంగా భోగాపురం ఎయిర్ పోర్ట్ వైసీపీ పాలనలో తెచ్చిందే అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

# జాతీయ టెక్ జైట్‌లో ఆర్కేవ్యాలీ విధ్యార్థులు అత్యంత ప్రతిభా ప్రదర్శన

క్వాంటం మెగా ఎక్స్ పోలో ప్రథమ స్థానం




వేంపల్లె, మేజర్‌న్యూస్: ప్రతిష్టాత్మక సాంకేతిక ఉత్సవం జాతీయ టెక్ జైట్ 25, 2.0 లో ఆర్జియూకేటీ పరిధిలోని ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ విద్యార్థులు అత్యంత ప్రతిభా ప్రదర్శనలను చూపారు. నూజివీడు క్యాంపస్లో నిర్వహించిన సాంకేతిక ఉత్సవంలో ప్రధాన జ్యూరీ సభ్యులు ఐబిఎం హెడ్, క్వాంటం సర్వెంట్ ఇండియా డా.ఎల్.వి.సుబ్రమణ్యం, క్వాంటం ఆంధ్ర మిషన్ డైరెక్టర్ సీవి.శ్రీధర్, డా.జ్ఞాన్ యల్లా లు హాజరయ్యారు. జాతీయ స్థాయి ఈ పోటీల్లో ఆర్కేవ్యాలీ క్యాంపస్ విద్యార్థులు అసాధారణ ప్రతిభను కనబరచి విశేష విజయాలు సాధించారు. క్వాంటం మెగా ఎక్స్ పోలో ప్రథమ స్థానం, క్వాంటం హ్యాకథన్ లో ద్వితీయ, తృతీయ స్థానాలను కైవసం చేసుకున్నారు. వీరి పట్ల డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, ఏఓ డా.రవికుమార్ హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో క్వాంటం కంప్యూటింగ్, ఆధునిక సాంకేతిక రంగాల్లో మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించ గలరనే నమ్మకాన్ని కలిగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పరిశోధన డీన్ డా.కొండారెడ్డి, క్వాంటం ఇన్నోవేషన్ సెంటర్ కోఆర్డినేటర్ డా.సుధాకర్ రెడ్డి, క్వాంటం టెక్నాలజీ కోఆర్డినేటర్ భాస్కరయ్య, మధుమోహన్ తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

# రైతులకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై అవగాహన శిక్షణా కార్యక్రమం

వ్యవసాయ సహాయ సంచాలకులు ఏవి నరసింహారెడ్డి



**కమలాపురం మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని గ్రామ రైతులకు వ్యవసాయ శాఖ వారు రైతు శిక్షణా కార్యక్రమశీ ద్వారా వివిధ అంశాలపై అవగాహన సదస్సును నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ఏవీ నరసింహారెడ్డి మాట్లాడుతూ రైతులకు భూసార పరీక్ష ప్రాముఖ్యత, ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై అవగాహన, రసాయనక ఎరువుల యాజమాన్యం, పురుగు మందుల వాడకాలను గూర్చి అవగాహన కల్పించారు. మట్టి పరీక్షలను ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి రైతులు తమ పొలాలలో తప్పనిసరిగా నిర్వహించాలని, మట్టి పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులను వాడాలని రైతులకు తెలియజేశారు. మట్టి పరీక్షలు ఏ విధంగా సేకరించాలనే అంశంపై రైతులకు వివరించడం జరిగింది. సూక్ష్మ పోషకాల ఆవశ్యకతను వాటి లోప లక్షణాలు, చేపట్టవలసిన జాగ్రత్తలను తెలిపారు. సేంద్రీయ ఎరువులు, పచ్చి రొట్ట ఎరువులు పిఎండిఎస్ రకాల విత్తనాల వాడకం వలన సూక్ష్మధాతు పోషక లోపాలను నివారించవచ్చని తెలియజేశారు. మారుతున్న పర్యావరణ పరిస్థితులకు అనుగుణంగా సహజ వ్యవసాయ సూచనలు కల్పించారు. కమలాపురం మండలంలో సాగు చేసే పంటలైన వరి, శనగ, వేరుశనగ మినుము పంటలలో తీసుకోవలసిన జాగ్రత్తలను, సాగు విధానాన్ని, మంచి వ్యవసాయ పద్ధతులను, చీడపీడల నివారణను వివరించారు. జీవన ఎరువులు వాడకాన్ని పెంచాలని తద్వారా భూమిలో సహజంగా పోషకాలు లభ్యమవుతాయని తెలిపారు. జీవ నియంత్రణ కారకాలైన ట్రైకోడెర్మా విరిడి, సూడోమోనాస్ వంటివి దుక్కి లో వాడటం వలన తెగుళ్ల వ్యాప్తిని అరికట్టవచ్చని తెలిపారు. పప్పు ధాన్యాల పంట సాగులో రసం పీల్చే పురుగుల ఉధృతిని తగ్గించుటకు జిగురు అట్టలను ఎకరానికి 20 చొప్పున వాడాలని అదేవిధంగా పక్షస్థావరాల ఏర్పాటు, లింగాకర్షక బుట్టలను ఎకరానికి నాలుగు నుంచి 8 చొప్పున వాడినట్లయితే లద్దె పురుగు, పచ్చ శనగ పురుగుల వ్యాప్తిని అరికట్టవచ్చని తెలియజేశారు. ప్రతి ఏప్రిల్ మే మాసాలలో భూసార పరీక్ష కొరకు మట్టి నమూనాలను రైతు సేవా కేంద్ర సిబ్బంది సేకరిస్తారని రైతులకు తెలిపారు. మండలంలోని ప్రతి రైతు తప్పకుండా ఫార్మర్ రిజిస్ట్రీని చేసుకోవాలని, స్మార్ట్ ఫోన్స్ ఉన్న రైతులందరూ ఏపీ ఏఐఎంఎస్ యాప్ డౌన్లోడ్ చేసుకుని వ్యవసాయ శాఖలోని స్కీములను మరియు వివిధ పంటల సాగు ను గూర్చి తెలుసుకోవచ్చని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఇందిరా దేవి పావని సందీప్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## సర్వసభ్య సమావేశాలంటే అధికారులకు చులకనా?

**ఖాజీపేట మేజర్‌న్యూస్ :** ఖాజీపేట మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం జరగనున్న నేపథ్యంలో అధికారులు ఈసారి ఎలా వ్యవహరిస్తారో చూడాల్సి ఉందని ఎంపీటీసీలు, సర్పంచ్‌లు వ్యాఖ్యానిస్తున్నారు. గత సమావేశాల్లో పలువురు శాఖల అధికారులు పూర్తిస్థాయిలో హాజరుకాకపోవడం, కొందరు తమ అంశాలు మాత్రమే చెప్పి మధ్యలోనే వెళ్లిపోవడం వల్ల ప్రజా సమస్యలు చర్చకే నోచుకోలేదని వారు ఆరోపిస్తున్నారు.తమ గ్రామ సమస్యలను ఏ అధికారులకు చెప్పుకోవాలో తెలియక ప్రజాప్రతినిధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈసారి కూడా అదే నిర్లక్ష్య వైఖరి కొనసాగితే ప్రజాస్వామ్య ప్రక్రియనే అవమానించినట్టేనని హెచ్చరిస్తున్నారు. నేడు జరగబోయే సర్వసభ్య సమావేశంలో అధికారులు పూర్తిస్థాయిలో హాజరై సమస్యలపై సమగ్రంగా స్పందిస్తారా? లేక మళ్లీ సమావేశాన్ని తేలికగా తీసుకుంటారా? అన్నదానిపై ఉత్కంఠ నెలకొంది.

## అందరూ ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలి- సిఐ రమణారెడ్డి



**మైదుకూరు మేజర్‌న్యూస్:** మైదుకూరు పట్టణం లోని చీఎ- 67 బైపాస్ రోడ్డు ప్రొద్దుటూరు నుండి కడపకు వెళ్ళు వారు NH- 40(కడప-కర్నూలు) రోడ్డు లో వ్యతిరేక దిశలో వస్తున్నందున ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున మైదుకూరు ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రమణా రెడ్డి అలా ప్రయాణించడం ప్రమాదమని కౌన్సిలింగ్ ఇచ్చి జరిమానా విధించారు. హైవే పై వ్యతిరేక దిశలో ప్రయాణం చేసే వారికే కాకుండా, సరైన మార్గంలో ప్రయాణించే వారికి కూడా ప్రమాదం అని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ తప్పకుండా హెల్మెట్ ధరించాలని తెలియజేశారు.

## కోట్ల రూపాయలతో గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి పనులు

### ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి



కమలాపురం, మేజర్‌న్యూస్ : గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం కోట్ల రూపాయలు నిధులు తెప్పించి అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్నామని ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని దాదిరెడ్డి పల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన పశువుల షెడ్డు, సీసీ రోడ్డు నిర్మాణానికి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్త నరసింహారెడ్డి తో కలిసి ఆయన పనులు ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దాది రెడ్డిపల్లెలో స్వచ్ఛ సంక్రాంతి గ్రామసభ వికసిక్ భారత్ జి. రాంజీ పల్లె పండుగ 2.0 లో భాగంగా రూ.35లక్షలతో నిర్మించిన సీసీ రొడ్లు, రూ.2లక్షలతో నిర్మించిన 10 మినీ గోకులాలను అధికారులతో కలిసి ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి ప్రారంభించారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం తాము సిద్ధంగా ఉన్నామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వమే కాకుండా బిఫోర్ విధానంలో భాగంగా దాదిరెడ్డి పల్లెను అభివృద్ధి చేసేందుకు పి ఫోర్ నాగేశ్వరరావు గ్రామంలోని అభివృద్ధి పనులకు సహకరిస్తున్నందుకు ఆయనకు ప్రభుత్వం మరియు గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. బిఫోర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజల కోరిక మేరకు వెంటనే శుద్ధిజల ప్లాంట్ ను కూడా ఏర్పాటు చేస్తానని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కేజియ, ఏపీవో పార్థసారథి,ఖాదర్ బాషా రాఘవరెడ్డి కంకర సుబ్బారెడ్డి దివాకర్ రెడ్డి గుజ్జుల నారాయణ ప్రభాకర్ రెడ్డి వీరాంజనేయులు గుజ్జుల పెద్దరాజా రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## కడప విమానాశ్రయము నందు ఎమ్మెల్యేకి స్వాగతం పలికిన 15వ వార్డు కౌన్సిలర్ రాధాకృష్ణ



మైదుకూరు, మేజర్‌న్యూస్ : మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ హైదరాబాదు నుంచి మైదుకూరు కు వివిధ కార్యక్రమాల్లో పాల్గొనుటకు విచ్చేయుచున్న సందర్భంగా కడప విమానాశ్రయం నందు గజ మాలతో ఘన స్వాగతం పలికిన 15వ వార్డు కౌన్సిలర్ రాధా కృష్ణ, చంద్ర ఓబుల రెడ్డి, కార్యకర్తలు మరియు టీడీపీ నాయకులు.

## సర్పంచ్ యనమల సుధాకర్ ఆధ్వర్యంలో గ్రామసభ



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల గ్రామపంచాయతీ గ్రామసభ సర్పంచ్ యనమల సుధాకర్ నాయుడు ఆధ్వర్యంలో జరిగినది. ఈ సందర్భంగా వికసిత్ భారత్ జి రామ్ జీ కార్యక్రమం గురించి వక్తలు వివరంగా సభకు హాజరైన ప్రజలను ఉద్దేశించి జి రామ్ జి కార్యక్రమాన్ని సవివరంగా వివరించారు. గతంలో 100 రోజులుగా ఉన్న పనికి ఆహార పథకాన్ని ఇప్పుడు 125 పని దినాలుగా మార్చారు. అలాగే శక్తివంతమైన జీవన భృతిని కల్పించారు. పనిచేసిన రోజులకు గడువు లోపలే చెల్లింపులు ఒకవేళ ఆలస్యం అయితే దానికి పరిహారం చెల్లిస్తారు. వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళికలో అన్ని పథకాలను అనుసంధానిస్తారు ఇప్పుడు ఉన్నటువంటి సాంకేతికను ఉపయోగించి ఈ కార్యక్రమాన్ని పటిష్ట పరుస్తారు అని ఏవో రవి సభను ఉద్దేశించి చెప్పారు . జి రామ్ జీ పథకంలో కేంద్ర ప్రభుత్వం వాటా 60 శాతం అలాగే రాష్ట్ర ప్రభుత్వం వాటా 40 శాతంగా కేంద్రం నిర్ణయించింది. ఇలాగైతే రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం బాధ్యతగా పనిచేస్తుందని కేంద్రం భావించింది ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఖాసిం పీరా ఏపీవో రవి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో స్వచ్ఛ సంక్రాంతి

### డిడిఓ రామాంజనేయులు




**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** గ్రామాల్లో పరిశుభ్రత ధ్యేయంగా స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ గ్రామాలు కార్యక్రమాలను నిర్మిస్తున్నట్లు జమ్మలమడుగు డివిజనల్ అభివృద్ధి అధికారి రామాంజనేయులు తెలిపారు సోమవారం కొర్రపాడు గ్రామ సచివాలయం లో ఈ కార్యక్రమం పై ప్రజలకు గ్రామ సర్పంచ్ ధనిరెడ్డిశ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా డి ఎల్ డి ఓ మాట్లాడుతూ ప్రధానంగా గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజల సహకారం అవసరమన్నారు ఎక్కడంటే అక్కడ చెత్త చెదారాన్ని పార వేయకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడమే లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు అందరూ ఈ కార్యక్రమాన్ని బాధ్యతగా తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీవో వసంత కుమార్ గ్రామ పంచాయతి అధికారి రామాంజనమ్మ ప్రజలు పాల్గొన్నారు

## వ్యవసాయ మార్కెట్ చెక్ పోస్ట్ స్థలాన్ని పరిశీలించాలి



**కాశినాయన మేజర్ న్యూస్:** కాశినాయన, కలసపాడు మండలాల్లో వ్యవసాయపరంగా రైతులు పండించే ప్రతి ఒక్క పంటలను మార్కెట్ కొనుగోలు చేసేందుకు ఇతర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు, ఒకచోట అనగా ఎగువ రామాపురం దగ్గర చెక్పోస్ట్ ఉంచితే బాగుంటుందని సంకల్పంతో బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి, మరియు మాజీ ఎంపీటీసీ పోల్ రెడ్డి కలసి కడప జిల్లా మార్కెట్ యార్డ్ జేడీ రామాంజనేయులు తో మాట్లాడారు. ఈ విషయంపై ఆయన స్పందించి ఆ ప్రాంతముకు వెళ్లి స్థల పరిశీలన చేయాలన్నారు.

## ప్రపంచ తెలుగు మహాసభల్లో ఉమ్మడి చిత్తూరు జిల్లా వాసికి విశేష సత్కారం



**కేవిపల్లి, మేజర్‌న్యూస్:** శ్రీ సత్యసాయి విద్యా విహార్ లో 3వ ప్రపంచ తెలుగు మహాసభలు మూడు రోజులు పాటు విజయవంతంగా జరిగాయి. ఈ సందర్భంగా దేశ విదేశాల్లోని పలువురు ప్రముఖులకు విశ్వవిఖ్యాత నట సార్వభౌమ నందమూరి తారకరామారావు కళావేదికపై సన్మాన, సత్కార కార్యక్రమాలను నిర్వహించారు. అందులో భాగంగా ఉమ్మడి చిత్తూరు జిల్లా, పెనుమూరుకు చెందిన ప్రముఖ తంత్ర జ్యోతిష్యులు చింతా రుక్మాంగద రావు కూడా ప్రపంచ తెలుగు మహాసభల వేదికపై త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి, ఏపీ సాంస్కృతిక మండలి ఛైర్పర్సన్ తేజస్వి, కర్ణాటక శాసనసభ పూర్వ సభాపతి రమేష్ కుమార్, ఏపీ శాసన సభాపతి అయ్యన్న పాత్రుడు, ద్విసహస్రావధాని మాడుగుల నాగఫణిశర్మ, నన్నపనేని రాజకుమారి చేతులమీదుగా సన్మాన సత్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత చింతా రుక్మాంగద రావు మాట్లాడుతూ గతంలోనూ తాను హైదరాబాదుకు చెందిన సుమన్ ఆర్ట్స్ థియేటర్స్ cజ్యోతిష్య రత్నc పురస్కారాన్ని, అదేవిధంగా హైదరాబాద్ కు చెందిన అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ నుంచి cజ్యోతిష్య సామ్రాట్c బిరుదులను పొందానని అన్నారు. ఈ పురస్కారాలు, ప్రపంచ తెలుగు మహాసభల వేదికపై అందుకున్న సత్కారం తన వృత్తి, కృషికి లభించిన విశేష గుర్తింపులన్న సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## వాసవి క్లబ్ మరియు వనిత క్లబ్ నూతన ప్రమాణ స్వీకారం



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు స్థానిక పాత బజారులోని ఉత్సవ మండపము నందు జరిగిన 2026 గాను ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మా ఆహ్వానాన్ని మన్నించి, విచ్చేసి, కార్యక్రమాన్ని దిగ్విజయం చేసిన మీ అందరికీ మా హృదయపూర్వక ధన్యవాదములు. మీ ఉత్సాహభరితమైన భాగస్వామ్యం మాకు ఎంతో సంతోషాన్ని, ధైర్యాన్ని మరియు నూతనోత్తేజాన్ని ఇచ్చింది. మా ప్రమాణ స్వీకార కార్యక్రమానికి విచ్చేయవలసిన ముఖ్య అతిథులు శుభాకాంక్షలు. అంతే కాకుండా, వేడుకలో మా వైపు నుండి ఏదైనా పొరపాట్లు జరిగి ఉంటే,వాటన్నింటినీ పెద్ద మనసుతో మన్నించవలసిందిగా సభ్యులందరినీ కోరుకుంటున్నాము. మీ ఆదరాభిమానాలు ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని ఆకాంక్షస్తూ.. టంగుటూరి దశరథ (అధ్యక్షులు) జొన్నలగడ్డ సత్యనారాయణ (ప్రధాన కార్యదర్శి), గర్రె వెంకట నరసయ్య (కోశాధికారి) వాసవి క్లబ్ - రైల్వే కోడూరు.